జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 23 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 227 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:10 AM , సూర్యాస్తమయం : 05:57 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## అంతుచిక్కని ప్యారిస్ మ్యూజియం చోరీ

**రూ.895 కోట్లు విలువైప పురాతన వస్తువులు మాయం**

ప్యారిస్,అక్టోబర్22(ప్రజాజ్యోతి): ఫ్రాన్స్‌లో ప్రఖ్యాత లౌవ్రే మ్యూజియంలో చోరీ ఘటన యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది.

మిగతా1 2లో..

## త్వరలోనే చోక్సీ అప్పగింత

**కీలక వ్యాఖ్యలు చేసిన బెల్జియం కోర్టు**

న్యూఢిల్లీ, అక్టోబర్22(ప్రజాజ్యోతి): పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీని భారత్‌ను తీసుకువచ్చేందుకు మార్గం సుగమమైంది. చోక్సీని భారత్‌కు

మిగతా 2లో..



# అయ్యప్ప సన్నిధిలో రాష్ట్రపతి

తిరువనంతపురం,అక్టోబర్22(ప్రజాజ్యోతి): కేరళ పర్యటనలో ఉన్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలకు చేరుకున్నారు. ఇరుముడితో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆరు కాన్వాయ్‌లతో ద్రౌపది ముర్ము శబరిమలకు చేరుకున్నారు. రాష్ట్రపతి కోసం నిబంధనలు సడలించిన అధికారులు

మిగతా 2లో..

# తెలంగాణ రవాణా చెక్‌పోస్టుల ఎత్తివేత




## సీఎం ఆదేశాలతో తక్షణ చర్యలు

### ఆగమేఘాలమీద రవాణా శాఖ నిర్ణయం

### నంబర్ ప్లేట్ రికగ్నేషన్ అమలు

హైదరాబాద్,అక్టోబర్22(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 5 గంటల్లోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ ఆదేశాలతో తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆకస్మిక, తక్షణ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో వినియోగించు కోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు.

మిగతా 12లో..

## రవాణాశాఖలో ఏఐ సాంకేతికత అమలు

- షోరూముల్లోనే వాహన రిజిస్ట్రేషన్ల పరిశీలన
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,అక్టోబర్22(ప్రజాజ్యోతి): ఢిల్లీలో కాలుష్యం ఎలా ఉందో అందరం చూస్తూనే ఉన్నామని.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ప్రణాళికలు చేపట్టినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఖైరతాబాద్ రవాణా శాఖ

మిగతా 2లో..




# రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి

- ఆధునిక పద్ధతుల్లో అవసరాల మేరకు నిర్మాణాలు
- ఆస్పత్రికి అసవరమైన వైద్య పరికారాలు సిద్ధంచేయాలి
- ప్రజలకు ఇబ్బంది లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి

**అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు**



హైదరాబాద్,అక్టోబర్22(ప్రజాజ్యోతి): గోషామహల్ వద్ద చేపట్టిన ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పనుల వేగవంతానికి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రానున్న వందేళ్ల అవసరాలకు తగిన సదుపాయాలతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి ఉండాలని.. ఆధునిక వైద్య పరికరాలతో అత్యాధునిక సదుపాయాలు కల్పించాలని వెల్లడించారు.

మిగతా 2లో..

# కాస్త నేలవైపుకు పసిడి

### బంగారం, వెండి ధరల్లో దిద్దుబాటు

### బంగారం 9వేలు, వెండి 7వేల తగ్గుదల



హైదరాబాద్,అక్టోబర్22(ప్రజాజ్యోతి): రికార్డు ధరలతో ఇటీవల ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు తాజాగా దిగొస్తున్నాయి. హైదరాబాద్‌లో బుధవారం పసిడి ధర భారీగా పడిపోయింది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.9వేలకు పైగా తగ్గడం గమనార్హం. అటు వెండి ధర కూడా దిగొచ్చింది. బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 గ్రాముల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,25,250కి పడిపోయింది. 22 క్యారెట్ల ధర

మిగతా 12లో..

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

- బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ
- కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

హైదరాబాద్,అక్టోబర్22(ప్రజాజ్యోతి): తెలంగాణ మంత్రి వర్గంసీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాయలంలో సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర

మిగతా 2లో..

## బాలిక కిడ్నాప్, అత్యాచరం కేసులో 32ఏళ్ల జైలు

**నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు**

నల్లగొండ, అక్టోబర్22(ప్రజాజ్యోతి): పోక్సో కోర్టు సంచలన తీర్పు నిచ్చింది. మైనర్‌పై అత్యాచారం కేసులో దోషికి 32యేళ్ల జైలు శిక్ష విధించింది. శిక్షతోపాటు 75వేల రూపాయల జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు ఇంఛార్జీ జడ్జి రోజారమణి తీర్పును వెలువరించింది. 2022 లో

మిగతా 12లో..

## మాగంటి సునీత నామినేషన్ సక్రమమే

**తిరస్కరించాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన ఈసీ**

హైదరాబాద్,అక్టోబర్22(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాగటి సునీత నామినేషన్ సక్రమంగానే ఉందని ఇసి ధృవీకరించింది. ఆమె నామినేషన్‌పై అభ్యంతరాలను కూడా తోసిపుచ్చింది. జూబ్లీహిల్స్‌లో విజయం సాధించేందుకు అధికార కాంగ్రెస్, సిట్టింగ్ సీట్‌లో మళ్లీ పాగా వేసేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆమె పిల్లలు సైతం ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఈ సమయంలో

మిగతా 12లో..

# దానం బహిరంగంగానే కాంగ్రెస్‌కు మద్దతు

### మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకై రాజకీయ చర్చలు

### కోదండరామ్ మద్దతు కోరిన పీసీసీ చీఫ్



హైదరాబాద్,అక్టోబర్22(ప్రజాజ్యోతి): తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దానం నాగేందర్ బహిరంగంగానే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో కొండా సురేఖ, కొండా సుస్మిత వివాదం ముగిసిపోయిందని క్లారిటీ ఇచ్చారు. టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్

మిగతా 2లో..

## రాజన్న దర్శనాలను నిలిపేసిన అధికారులు

వేములవాడ, అక్టోబర్22(ప్రజాజ్యోతి): కార్తీక మాసం కావడంతో వేములవాడ రాజన్నకు భక్తుల తాడికి విపరీతంగా పెరిగింది. అయితే ఉదయం నుంచి స్వామివారికి మొక్కులు చెల్లించుకునే క్రమంలో తలనీలాలు సమర్పించుకొని దర్శనానికి రాగా బంద్

మిగతా 12లో..



## మూసారాంబాగ్ పాత వంతెన కూల్చివేత

**వాహన రాకపోకలకు సురక్షితం కాదని నిర్ణయం**

హైదరాబాద్,అక్టోబర్22(ప్రజాజ్యోతి): మూసారాంబాగ్ పాత బ్రిడ్జి ప్రస్థానం ఇక ముగిసింది. ఇక్కడ ఇప్పటికే ఓవైపు కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతుండగా, పాత బ్రిడ్జి ఇటీవల వచ్చిన భారీ వరదలకు కోతకు గురైంది. దీంతో పటిష్టను పరిశీలించిన జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు వాహనాల రాకపోకలకు బ్రిడ్జి సురక్షితం కాదని తేల్చారు. దీంతో మూసారాంబాగ్ బ్రిడ్జిని కూల్చి వేస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. నూతన హై లెవెల్

మిగతా 2లో..


# సంపాదకీయం

## కాలుష్యకారక పరిశ్రమలను నిలువరించాల్సిందే !

పరిశ్రమలు పెట్టుబడుల వేటలో కాలుష్యం గురించి పాలకులు పట్టించుకోవడం లేదు. పెట్టుబడులు వస్తున్నాయని, ఉపాధి,ఉద్యోగాలు దక్కుతున్నాయని ఊదరగొడుతున్నారు. దీపావళి టపాసులకే వాయు కాలుష్యం తట్టుకోలేక పోతున్నాం. ఈక్రమంలో కాలుష్యకారక పరిశ్రమల స్థాపనలో ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రంలో తీరప్రాంతం, సెజ్‌లో ఏర్పాటైన ఔషధ, రసాయన పరిశ్రమలతో ఆ పరిసర ప్రాంత ప్రజలకు పీల్చే గాలి, తాగే నీరు ప్రమాదకరంగా మారాయి. ప్రాణాంతక వ్యాధులకు అవి కేంద్రంగా వున్నాయి. పర్యావరణ పరిరక్షణ బాధ్యతను అటు ప్రభుత్వమూ, ఇటు పరిశ్రమాధిపతులు పూర్తిగా వదిలేశారు. కోట్ల విలువైన రాయితీలు, సదుపాయాలు కల్పించి పరిశ్రమాధి పతులకు లాభాలు సమ కూర్చడం పైనే ప్రభుత్వాలు శ్రద్ధ చూపుతున్నాయి. ఆ పరిశ్రమలకు భూములిచ్చిన రైతులు, ఉపాధి కోల్పోయిన పేదలు, వృత్తిదారులను విస్మరించాయి. ఇప్పటికే ఉప్పాడ కార్మికులు సముద్రంలో కలుస్తున్న కాలుష్యాన్ని నిలిపివేయాలంటూ పాలకులను నిలదీసారు. చేపలవేట సాగడం లేదని అంటున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణం చొరవ తీసుకుని సమస్య పరిస్కారం కోసం ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు తాజాగా అనకాపల్లి సెజ్ ఏర్పాటుపై మత్స్యకారులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం ఉంది ప్రజల ప్రాణాలను కాపాడడానికే గానీ తీయడానికి కాదని వారు అంటున్నారు. బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన దీక్ష 39వ రోజుకి చేరుకుంది. నిజానికి ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడాలి అంతేగానీ తీయకూడదు. ఎన్నికలకు ముందు బల్క్ డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని మంత్రి అనిత చెప్పారు. ఇప్పుడేమో ఇలా చేస్తున్నారు. అనితకు ఇది న్యాయమా?. చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోండి..అంటూ మత్స్యకారులు డిమాండ్ చేస్తున్న తీరును ఆలోచించాలి. మా జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రాణాలు పోయినా ఫర్వాలేదు. కానీ, బల్క్ డ్రగ్ పార్క్‌ను కట్టనివ్వం అన్న మాటకు కట్టుబడి దీక్షలు చేస్తున్నారు. రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులతో వచ్చే పరిశ్రమల్లో వేలాది మందికి ఉపాధి కలగనుందని ప్రభుత్వం చెబుతున్న మాటలను ప్రజలు విశ్వసించడం లేదనడానికి ఇదో నిదర్శనం మాత్రమే. పైగా ఆ పరిశ్రమల ఏర్పాటు కోసం జరిగే ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలన్న డిమాండ్‌పై ఏకమవడం నూతన పరిణామం. ఉపాధి పేరుతో మోసగించి కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు లబ్ది చేకూర్చాలన్న ప్రభుత్వ పెద్దల ఆరాటానికి ప్రజా పోరాటాలు బ్రేకులు వేస్తున్నాయి. పోలీసు బలగాలతో ప్రజలను భయపెట్టేందుకు యత్నించినా చాలా ప్రాంతాల్ఓ తిరగబడుతున్నారు.ప్రజల ఆగ్రహం ముందు అణచివేత, నిర్బంధ చర్యలు సాగవని జన సమూహాలు పాలకులను హెచ్చరిస్తున్నాయి. బల్క్ డ్రగ్ ఒక్కటే కాదు ఎక్కడ భూ సేకరణ జరిగినా రైతులు తిరగబడుతున్నారు. పరిశ్రమలకు ఒకనాడు భూములిచ్చిన రైతులు ఇపుడు అడుక్కు తింటున్నారు. భూములిచ్చి, ఉపాధి లేక బతుకు తెరువుకు ఊరూవాడా తిరుగుతున్న రైతులు, పేదలు, మత్స్యకారులు, చేతివృత్తిదారులకు అనేక చేదు అనుభవాలున్నాయి. తెలంగాణ, ఆంధ్రా అన్న తేడా లేకుండా పరిశ్రముల, రోడ్లు, ప్రాజెక్టులకు భూములు లాక్కోవడం వారిని వదిలివేయడం ప్రభుత్వాలకు అలవాటుగా మారింది. పోలవం బాధితులు, మల్లన్నసాగర్ బాధితులు ఇదే కోవలోకి వస్తారు. ఈ క్రమంలోనే ప్రైవేటు పరిశ్రమల ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసన రూపంలో ప్రజాభిప్రాయ సేకరణలో తెలియ జేస్తున్నారు. అనకాపల్లి జిల్లాలోని సక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్కు వద్దంటే వద్దని ప్రజలు భీష్మించుకున్నారు. అయినా ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది. ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో తమ అభ్యంతరం తెలిపారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు కానున్న ఈ పరిశ్రమలను ప్రజలు వ్యతిరేకిస్తుంటే, పెట్టి తీరాలని ప్రభుత్వం మొండిగా వుంది. ఆ ఆలోచన విరమించుకొనేలా ఒత్తిడి పెంచాలని నిర్వాసితులు, బాధిత మత్స్యకారులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఆ ప్రాంత పర్యటనకు వెళ్లిన మంత్రి వాహనం ముందు తాటిచెట్టు అడ్డంపెట్టి మరీ పోరాడారు. ప్రజాపోరాటంతో తాత్కాలికంగా పనులు నిలిపివేస్తున్నట్టు మంత్రి ప్రకటించాల్సి వచ్చింది. ఇదే క్రమంలో ఆదానీకి చెందిన గంగవరం పోర్టు ధూళి, దుమ్ముతో భరించలేని కాలుష్యంతో బాధపడుతున్న ప్రజల్లో అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై ఆగ్రహం వెల్లువెత్తింది. గాలిని, నీటిని కలుషితం చేస్తున్నా పట్టించుకోవడం మానేశాయి. చివరకు కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీల అధికారుల తనిఖీలపై ఆంక్షలు విధించి విచ్చలవిడితనానికి అవకాశం కల్పించాయి. విశాఖ నగర వాసుల ఆరోగ్యాలను కాలుష్యంతో దెబ్బ తీస్తున్న విశాఖపట్నం పోర్టు ట్రస్ట్, గంగవరం పోర్టును పర్యావరణ ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్టీపిసి కాలుష్యంతో మూల స్వయంవరం, సోమినాయుడుపాలెం ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. పరవాడ ఫార్మా సిటీకి అనుకొనివున్న గ్రామాలు వాయు కాలుష్యంతో తల్లడిల్లుతున్నాయి. పరిశ్రమలు వ్యర్థ రసాయన జలాలను శుద్ధి చేయకుండా చెరువుల్లోకి విడిచిపెడుతున్నాయి. ర్యాంకీ యాజమాన్యానికి కాలుష్య నియంత్రణ అధికారులు నోటీసులు జారీ చేసినా? చర్యలేమీ తీసుకోలేదు. ముత్యాలమ్మపాలెం ఉప్పుటేరు కాలుష్యమయమైంది. అచ్యుతాపురం సెజ్ లోని వ్యర్థాలను శుద్ధి చేయకుండా పూడిమడక వాగులోకి వదిలేయడంతో చేపలు చనిపోయి మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. విచారణలో వ్యర్థాలను శుద్ధి చేయడంలేదని తేలడంతో నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. ప్రజలకు హానికరంగా నిబంధనలు సవరించి కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చడానికి సిద్ధపడింది. ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తినకుండా వుండాలంటే పర్యావరణ ప్రమాణాలను పరిశ్రమలు పాటించేలా నిబంధనలు కఠినతరం చేయాలి. అలాగే కాలుష్యకారక పరిశ్రమలతో పర్యావరణాన్ని దెబ్బతీసే పరిశ్రమలను దూరం పెట్టడమే మంచిది.

## మూసారాంబాగ్ పాత వంతెన కూల్చివేత

మొదటిపేజీ తరువాయి..



బ్రిడ్జి నిర్మాణంలో ఉ ఒడగానే పాత బ్రిడ్జిని కూల్చి వేస్తున్నారు అధికారులు . అంబర్ పేట నుంచి దిల్ సుఖ్ నగర్ వెళ్లేందుకు వా ప ా న దా ా ం ల ు ప్రత్యామ్నాయంగా గోల్నాక బ్రిడ్జిపై నుంచి వెళ్లవలెను. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కొత్త బ్రిడ్జి పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఇప్పటికే కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చిలోపు కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని, అప్పటివరకు రాకపోకలు పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించారు. మొన్నటి వరదలతో ఈ పనులను వెంటనే పూర్తి చేయాలని టా÷-గ్గ్ం÷ట్ పెట్టుకున్నారు. ఇప్పుడు ఈ పనులు పూర్తయితే వరదలు వచ్చిన సమయంలో వాహనదారులకు ఇబ్బందులు ఉండవని అధికారులు చెప్తున్నారు.

# రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి



మొదటిపేజీ తరువాయి..

ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్మాణ సమీక్ష చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు చేశారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ ఆసుపత్రుల పనుల పర్యవేక్షణకు అధికారుల నియామకం జరిగిందన్నారు. వచ్చే జూన్ నాటికి అన్ని మెడికల్ కళాశాలలు, ఆసుపత్రుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్, భద్రతా ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని పోలీసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశానికి సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాసరాజు, శేషాద్రి, సెక్రటరీ మాణిక్ రాజ్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఎంఏ అండ్ యూడీ సెక్రటరీ ఇలంబర్తి, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# దానం బహిరంగంగానే కాంగ్రెస్‌కు మద్దతు

మొదటిపేజీ తరువాయి..

తాజాగా మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో మా స్టార్ క్యాంపెయినర్ లిస్టులో దానం నాగేందర్ పేరు ఉంటే తప్పేంటి?. ముసుగులో గుద్దులాటలు అవసరం లేదు.. దానం నాగేందర్ సపోర్ట్ డైరెక్ట్ చేస్తున్నాడు. మా పార్టీకి మద్దతు ఇస్తే తప్పేంటి?. ఫిరాయింపుల అంశాన్ని స్పీకర్ చూసుకుంటారు. జీవన్ రెడ్డి చాలా రోజుల నుంచి అసంతృప్తితో ఉన్నారు. జీవన్ రెడ్డితో త్వరలోనే మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. కొండా సుస్మిత వ్యాఖ్యలపై కొండా దంపతులు విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో మళ్ళీ ఇలాంటివి జరగవని కొండా దంపతులు ముఖ్యమంత్రితో చెప్పారు. కొండా సురేఖ వివాదం ముగిసింది. రెండు మూడు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను ఢిల్లీ వెళ్తాం. డీసీసీల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తాం' అని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక నేపథ్యంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం తెలంగాణ జన సమితి (టీజేఎస్) కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రామ్‌ను కలిశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలన్న అంశంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. కోదండరామ్‌తో జరిగిన సమావేశం అనంతరం టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావంలో కోదండరామ్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన నిస్వార్థంగా, నిజాయితీతో రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గుర్తుచేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలా నిరంకుశంగా మారిందో అందరికీ తెలుసని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఆ పాలన నుంచి విముక్తి కోసం కాంగ్రెస్, టీజేఎస్ సహా ప్రజాసంఘాలన్నీ కలిసి 2023 ఎన్నికల్లో పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో టీజేఎస్ సహకారం ఎంతో విలువైనది. దాన్ని మేము ఎప్పటికీ మరవం,' అని తెలిపారు. ఉద్యోగ నియామక రూపకల్పనలో కోదండరామ్ సలహాలు, సూచనలు ఎంతో విలువైనవని మహేష్ గౌడ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగుతుందని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో యువ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని టీజేఎస్‌ను కోరారు. సీపీఐ, సీపీఎం, ఏఐఎంఐఎం మాదిరిగా టీజేఏసీ మద్దతు కూడా కోరినట్లు తెలిపారు. ఇక బీజేపీ నేతలపై తీవ్రంగా విరుచుకుపడ్డ ఆయన? 'కేంద్రమంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ ఏమి మాట్లాడుతున్నారో తనకే అర్థమవుతున్నదా? మత విద్వేషాలు రెచ్చగొట్టి, సెంటిమెంట్లు రాజేసి లబ్ది పొందాలన్నదే బీజేపీ పన్నాగం,' అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. మిత్రపక్షాలతో ఇచ్చిన మాటను కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఉత్తర్వులు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది. దీంతో ఇటీవల భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినెన్సుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే, ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు, ఎస్ఆర్ఎస్‌పి రెండో దశకు రాంరెడ్డి దామోదర రెడ్డి పేరు, కాళేశ్వరం పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనుల పై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం జరిగే సమావేశంలో మంత్రి వర్గం తుది నిర్ణయం తీసుకోనుంది. పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాలా? లేదా 42 శాతం రిజర్వేషన్లతో వెళ్లాలా? అనేది దానిపై కేబినెట్ చర్చించనుంది. కాగా ఇప్పటికే ఈ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయనిపుణ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని న్యాయస్థానాల్లో కొట్లాడేందుకు రేవంత్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేందుకు.. ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకు ఏ పథకం అమలు చేస్తారన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే రాష్ట్ర మంత్రి వర్గం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుదనేది ఆసక్తిగా మారింది.

# రవాణాశాఖలో ఏఐ సాంకేతికత అమలు

మొదటిపేజీ తరువాయి..

కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.రవాణాశాఖ కార్యాలయాల్లో మధ్యవర్తులు లేకుండా చేస్తాం. ఈ శాఖలో ఏఐ వినియోగాన్ని మరింత పెంచాలని నిర్ణయించాం. ఎలక్ట్రిక్ వాహనాలపై రూ.577 కోట్ల పన్ను మినహాయింపు ఇచ్చాం. దీంతో ఆ వాహనాల విక్రయాలు 0.03 శాతం నుంచి 1.30 శాతానికి పెరిగాయి. వాహన సారథి పోర్టల్‌ను పూర్తిగా అందుబాటులోకి తెచ్చాం. రాష్ట్రంలో వాహనాల సంఖ్య 1.70 కోట్లకు చేరింది. షోరూమ్‌లోనే వాహనాల రిజిస్ట్రేషన్ చేసే అంశంపై ఆలోచన చేస్తున్నాం. ప్రజలు సహకరిస్తేనే.. ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందని మంత్రి పొన్నం అన్నారు. ఇకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టులను తక్షణమే మూసివేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్టీఏ చెక్ పోస్టుల రద్దు చాలా పెద్ద నిర్ణయమని పేర్కొన్నారు. చెక్ పోస్టుల విషయంలో మరింత పారదర్శకత తీసుకొస్తామని.. ఇందులో భాగంగానే ప్రస్తుతమున్న ఆర్టీఏ చెక్ పోస్టులను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతి ఆర్టీఏ కార్యాలయంలో సిమ్యులేటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రవాణా వ్యవస్థలో ఏఐ సేవలు మరింత వినియోగిస్తామని స్పష్టం చేశారు. బుధవారం రవాణా శాఖపై సంబంధిత అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ఏ విధంగా ఉందో అందరం చూస్తున్నామని.. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దని అన్నారు. ప్రజలు సహకరిస్తేనే ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు, ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని.. రూల్స్ అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించాలనే లక్ష్యంలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు రాయితీలు ఇస్తున్నామని.. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వాహనాల స్క్రాపింగ్ విషయంలో కొత్త పాలసీ తీసుకొస్తున్నామని చెప్పారు. వాహనాల స్క్రాపింగ్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు యోచిస్తున్నామన్నారు.

# అయ్యప్ప సన్నిధిలో రాష్ట్రపతి

మొదటిపేజీ తరువాయి..

వాహనాల్లో శబరిమల చేరుకునేలా ఏర్పాట్లు చేశారు అంతకుముందు శబరిమలకు వెళు _న్న క్రమంలో రాష్ట్రపతి పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు ఆమె హెలికాప్టర్‌లో ప్రయాణించారు. ప్రమదం ప్రాంతంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో హెలికాప్టర్ ల్యాండ్ అవుతున్న సమయంలో ఒక్కసారిగా హెలిప్యాడ్ కుంగిపోయింది. హెలికాప్టర్ చక్రం హెలిప్యాడ్ కాంక్రీట్‌లో కూరుకుపోయింది. అధికారులు వెంటనే స్పందించి సమస్యను సరిచేశారు.



## అంతుచిక్కని ప్యారిస్ మ్యూజియం చోరీ

మొదటిపేజీ తరువాయి..

అత్యంత భద్రత కలిగిన ఈ మ్యూజియంలోకి చొరబడిన దుండగులు కేవలం నిమిషాల వ్యవధిలో విలువైన ఆభరణాలు దొంగలించి పరారయ్యారు. చోరీ అయిన నగల విలువ దాదాపు రూ.895 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అక్టోబరు 19న పారిస్‌లోని లౌవ్రే మ్యూజియంలో చోరీ జరిగింది. మ్యూజియంలో ఓ వైపు నిర్మాణం జరుగుతుండగా.. అక్కడి నుంచి దుండగులు లోపలికి చొరబడ్డారు. అనంతరం సరుకు రవాణా ఎలివేటర్‌లో అపోలో గ్యాలరీలోకి ప్రవేశించారు. నెపోలియన్ కాలంనాటి వస్తువులు, ఆభరణాలు ఉన్న గ్యాలరీ అద్దాలను పగలగొట్టి అందులోని తొమ్మిది వస్తువులను దొంగలించారు. వీరు వెళు _ండగా.. అందులోని ఓ ఆభరణం మ్యూజియం బయట పడిపోయింది. మిగతా ఆభరణాల విలువ 88 మిలియన్ యూరోలు (భారత కరెన్సీలో దాదాపు రూ.895 కోట్లు) ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ చోరీకి పాల్పడిన దుండగులను పట్టుకునేందుకు దాదాపు 100 మందితో కూడిన దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ దొంగతనం చేసింది ఎవరనేది ఇంతవరకూ తేలలేదు. అయితే కరుడు గట్టిన దొంగల ముఠా పింక్ పాంథర్స్ పని అయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చోరీకి పాల్పడింది పింక్ పాంథర్స్ గ్యాంగ్ అని చెప్పేందుకు ఎలాంటి ఆధారాల్లేనప్పటికీ చోరీ జరిగిన తీరు ఆ ముఠాను గుర్తుకుతెస్తోంది. వీరు గప్‌చుప్‌గా వస్తారు. ఎలాంటి తొట్రుపాటు లేకుండా పని ముగించుకొని వెళ్లిపోతారు. మ్యూజియంలో చోరీకి పాల్పడిన వారు దొంగతనాల్లో ప్రొఫెషనల్స్‌గా కన్పించారు. ఇంతవరకూ వారి ఆచూకీ దొరకలేదు. పక్కా సమాచారం, ప్రణాళికతో దొంగతనానికి పాల్పడటం చూస్తుంటే పింక్ పాంథర్స్ పనే అనిపిస్తోంది అని ఫ్రాన్స్ స్క్వాడ్ బ్రూ'ది స్వీనీ' మాజీ చీఫ్ బ్యారీ ఫిలిప్స్ అభిప్రాయపడ్డారు. ఈ దొంగల ముఠా గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భారీ చోరీలకు పాల్పడింది. అందరూ చూస్తుండగానే దొంగతనాలు చేయడం వీరి నైజం. కేవలం ఆభరణాలు, వజ్రాలనే దోచుకుంటారు. ఇప్పటివరకు 35 దేశాల్లో దాదాపు 500 మిలియన్ డాలర్ల ఆభరణాలను ఈ గ్యాంగ్ దొంగిలించినట్లు ఆధారాలున్నాయి. వీరి ముఠాలో ఎక్కువ మంది తూర్పు ఐరోపా దేశస్థులే ఉంటారు. కొన్ని రంగాల్లో నైపుణ్యం కలిగిన వ్యక్తులను రిక్రూట్ చేసుకుని చోరీలకు పాల్పడుతుంటారు. 1990ల్లో జరిగిన బోస్నియా యుద్ధంలో పాల్గొన్న సెర్బియన్ స్పెషల్ ఫోర్సెస్ సభ్యులు కూడా ఈ ముఠాలో ఉన్నట్లు గతంలో ఇంటర్‌పోల్ గుర్తించింది. మాజీ సైనికులు కావడంతో మిలిటరీ తరహా క్రమశిక్షణతో ఎ÷-లానింగ్ చేయడం ఈ గ్యాంగ్ అలవాటు. టార్గెట్ చేసే ప్రాంతంపై



ముందుగానే నిఘా ఉంచుతారు. ఆ తర్వాత పథక రచన చేస్తారు. ఒకసారి చోరీ పూర్తయిన తర్వాత వెంటనే నకిలీ పాస్‌పోర్టులతో దేశం దాటేస్తారు. వీరికి అంతర్జాతీయంగా నెట్‌వర్క్ ఉంది. దొంగతనం చేసిన ఆభరణాలు, వజ్రాలను కరిగించడం లేదా వాటి ఆకృతి మార్చి మార్కెట్లో విక్రయిస్తుంటారని గత దర్యాప్తుల్లో తేలింది. ఓసారి ఈ పింక్ పాంథర్స్ గ్యాంగ్ దుబాయ్‌లోని ఓ మాల్‌లో చోరీకి పాల్పడింది. ఆ మాల్‌లోని నగల దుకాణంలోకి కార్లతో దూసుకెళ్లి చేతికందినన్ని వజ్రాలు, ఆభరణాలు తీసుకుని కేవలం 45 సెకన్లలో అక్కడి నుంచి పరారయ్యారు. జపాన్, బ్రిటన్ చరిత్రల్లోనే అతిపెద్ద నగల చోరీకి పాల్పడింది ఈ గ్యాంగే. ప్రముఖ హాలీవుడ్ చిత్రం పింక్ పాంథర్‌లో చూపించిన ఓ ట్రిక్‌లాంటిదే చేసి 2003లో లండన్‌లోని ఓ నగల దుకాణంలో వజ్రాలను చోరీ చేశారు. అప్పటి నుంచి ఈ గ్యాంగ్‌కు పింక్ పాంథర్ అని పేరొచ్చింది.

## త్వరలోనే చోక్సీ అప్పగింత

మొదటిపేజీ తరువాయి..

అప్పగించే విషయంలో బెల్జియం కోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, బెల్జియన్ చట్టాల ప్రకారం చోక్సీని భారత్‌కు అప్పగించడంలో ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లోని ఒక కోర్టు తన తీర్పులో చోక్సీ నేరాలు భారత శిక్షాస్మృతిలోని సెక్షన్లు 120-, 201, 409, 420, 477కింద చట్టం ప్రకారం శిక్షార్హమైనవని తెలిపింది. చోక్సీపై మోసం, దుర్వినియోగం, ఫోర్జరీ అభియోగాలు బెల్జియన్ చట్టం ప్రకారం కూడా శిక్షార్హమైనవని కోర్టు స్పష్టం చేసింది. ఛోక్సీ బెల్జియం పౌరుడు కాదని గుర్తుచేసింది. నేరాలు 2016 డిసెంబర్ 31.. ఒకటి జనవరి 2019 మధ్య భారత్‌లో జరిగాయని.. బెల్జియన్ చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్ కాలపరిమితికి లోబడి ఉండదని తీర్పు స్పష్టం చేసింది. అయితే, భారత్ ఆదేశాలకు తనను ఆంటిగ్వా నుంచి కిడ్నాప్ చేశారంటూ చోక్సీ చేసిన వాదలను కోర్టు తోసిపుచ్చింది. ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవంటూ కొట్టిపడేసింది. చోక్సీ అప్పగింత అనంతరం అతడిని ఉంచే జైలుకు సంబంధించి భారత ప్రభుత్వం అందించిన వివరాలను ఈ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ.13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన చోక్సీ, మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. చోక్సీ ఆంటిగ్వా బార్బుడాకు పారిపోగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఉంటున్నాడు. ఇటీవల అంట్వర్ప్‌లోని కోర్టు చోక్సీని భారత్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపింది. భారత్‌కు చోక్సీని అప్పగిస్తే ఆయనను ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నెంబర్ 12లో ఉంచుతామని అధికారులు కోర్టుకు హామీ ఇచ్చారు. బ్యారక్ దాదాపు 46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుందని.. రెండు సెల్‌లు, ప్రైవేట్ టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయని.. వైద్య సహాయం ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, తాను అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నానని.. సరైన చికిత్స అందదని చోక్సీ చేసిన వాదనలు కోర్టు తోసిపుచ్చింది.

**పాస్‌పోర్ట్ పోయినది**

నేను **కామ్లే వైభవ్ తండ్రి ప్రకాష్,** తెలంగాణ రాష్ట్రం ఆదిలాబాద్‌లోని మహాలక్ష్మివాడలో నివసిస్తున్నాను. నేను ఆదిలాబాద్ నుండి నాగ్‌పూర్ ప్రయాణం చేస్తున్న సమయంలో నా పాస్‌పోర్ట్ పోగొట్టుకోవడం జరిగింది. అనేకచోట్ల వెతికినప్పటికీ దొరకలేదు. అందువల్ల ఈ ప్రకటన ద్వారా నా పాస్‌పోర్ట్ పోయిన విషయాన్ని ప్రజలకు తెలియ జేస్తున్నాను. ఎవరికైనా ఈ పాస్‌పోర్ట్ దొరికితే దయచేసి క్రింద పేర్కొన్న ఫోన్ నెంబర్‌కు తెలియజేయ గలరు.

**పాస్‌పోర్ట్ నంబర్: C4763060**
**ఫోన్ నంబర్: 6305614723**

## సోయా కొనుగోలు కేంద్రాన్ని త్వరగా ప్రారంభించాలని ముధోల్ ఎమ్మెల్యే గారికి వినతి పత్రం



**కుంటాల, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి) :** బుధవారం రోజున కుంటాల మండల కేంద్రంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ గారికి సోయా కొనుగోలు కేంద్రం గురించి విన్నవించడం జరిగింది రైతులు పండించిన పంటకు కొనుగోలు కేంద్రంలు ఏర్పాటు చేయాలి ఈ సంవత్సరం గిట్టుబాటు ధర 5326 ప్రకటించడం జరిగింది కానీ రైతుల పండించిన పంట కళ్ళల్లో ఉంచడం వలన భారీ వర్షాల కారణంగా తడిసిపోయి మొలకలు రావడం జరుగుతుంది. దానిని ఆసరాగా ప్రైవేటు వ్యాపారులు 3500 నుండి 4100 రూపాయలు మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుంది అలాగే ఒక్క క్వింటాల్ కి రెండు నుంచి మూడు కిలోలు కట్ చేయడం జరుగుతుంది. ఇప్పటికే భారీ వర్షాల కారణంగా ఎకరాకి పది క్వింటాళ్లు వెళ్లాల్సిన సోయా మూడు నాలుగు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి రావడం జరుగుతుంది. ఈ నెల 24,25 తేదీలు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ ఇదివరకే వెల్లడించడం జరిగింది దీన్ని దృష్టిలో ఉంచు కొని త్వరగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి, రైతులను ఆదుకోగలరని పడకంటి దత్తు,రమణ రావు,అప్క గజ్జారం, సట్ల గజ్జారం,అనిల్, మాధవ రావు, గౌస్ తదితరులు వినతి పత్రాన్ని అందచేశారు.

## భీంసరి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించిన కలెక్టర్







**ఆదిలాబాద్ టౌన్, అక్టోబర్ 22,( ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ మండలం భీంసరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపా ధ్యాయుడిని, విద్యార్థులను జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అభినం దించారు. బుదవారం జిల్లా కలెక్టర్ సమావేశం మందిరంలో జరిగిన ఆరోగ్య పాఠశాల సమీ క్ష సమావేశం లో భీంసరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు నీలం వెంకట్, ఆరోగ్య పాఠశా ల కార్యక్రమం పై ఆంగ్లంలో ఒక పద్యం రాసి జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా కి అందజేశారు. విద్యా ర్థు లు ఆ పద్యాన్ని చదివి విని పించారు. దీంతో కలెక్టర్ వారి ని అభినందించారు. ఈ కార్యక్ర మంలో భీంసరి పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు టీ.సులోచ న, నీలం వెంకట్, విద్యార్థులు, వివిధ పాఠశాలలకు సంబం ధించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం




కాసిపేట అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఎస్.ఐ.గంగారాం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు మత్తు పదార్థాల జోలికి పోకుండా ఉండాలని వాటి వల్ల జరిగే నష్టం గురించి వివరించారు, విద్యార్థినీ విద్యార్థులకు పోలీసుల ఆయుధ పరికరాలు ఉపయోగించే విధానాన్ని వివరించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోమురంభీం జయంతి వేడుకలు..



**బేజ్జూర్ అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):** మండలకేంద్రంలోనిఆదివాసిభవన్‌లో బుధవారం కోమురంబీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. రజాకారులను భూస్వాములు దౌర్జన్యాన్ని తరిమికోట్టిన వీరుడు. మహగోప్పనాయకుడు అని తేలిపారు. ఈకార్యక్రమంలో మాజిజడ్పిటిసి పద్రం పుష్పాలత. ఆదివాసి నాయకులు. సకారం. కోర్తేతిరుపతి. పొందుతారు బిక్షమయ్య. అమృత .శ్రీదేవి.నిలయ్య.

## డాక్టర్ సిటు సాధించిన విద్యార్థినిని సన్మానించిన శివశక్తి సంస్థ



**జన్నారం, అక్టోబర్ 22,(ప్రజాజ్యోతి) :** డాక్టర్ సీట్ సాధించిన విద్యార్థినిని శివశక్తి సామాజిక సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జన్నారం మండలం రోటిగూడ గ్రామానికి చెందిన పులిశెట్టి ఆశ్రు తకు ఇటీవల వెలువడిన నిట్ ఫలితాలలో డాక్టర్ సీటు వచ్చిన సందర్భంగా బుధవారం రోజు న గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అదే గ్రా మానికి చెందిన శివశక్తి సామాజిక సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో ఆమెకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శివశక్తి సామాజిక సంక్షేమ సంస్థ పౌండర్ పాలజీ శ్రీనివాస్, అడ్మిన్ సేపురి గోపాల్, గ్రామకమిటీ సభ్యులు, స్థానిక యువత, ప్రజా ప్ర తినిధులు పాల్గొన్నారు.

## పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు కీలక పాత్ర వహించాలి




**లక్ష్మణ చాంద, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** పిల్లలు అభివృద్ధి చెందా లంటే తల్లిదండ్రుల పాత్ర కీలక మని వారి మంచి చెడుల బాధ్యత కూడా తల్లిదండ్రులదేనని వరల్డ్ విజన్ సంస్థ మేనేజర్ బ్రాహ్మణ అన్నారు. బుధవారం రోజున వడ్యాల్ స్థానిక రైతు వేదికలో వరల్డ్ విజన్ సంస్థ చేయూత ద్వారా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు 260 మందికి ఒక లక్ష 15 వేల రూపాయల విలువ చేసే స్కూల్ బ్యాగులను అందజేశారు. అనంతరం వారితో ఆయన మాట్లాడుతు పిల్లలకు చిన్ననాటి నుండి మంచి పౌష్టికాహారాన్ని అందించడం వలన దృఢంగా మానసికంగా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. వారి రక్షణ విషయంలో తగు జాగ్రత్తలను తల్లిదండ్రులు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు చెడు అలవాట్లు లేకుండా మంచి అలవాట్లు ఉండే విధంగా తల్లిదండ్రులు చూడాలని బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని ఆడవారికి18 సంవత్సరాలు మగవారికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వారికి పెళ్లిళ్లు చేయాలని అప్పుడే పుట్టబోయే పిల్లలు మంచి ఆరోగ్యంగా పుడతారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా బాలల పరిరక్షణ అధికారి మురళి పాల్గొని మాట్లాడుతు ప్రభుత్వం పిల్లల సంక్షేమ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మిషన్ పథకం కింద తల్లిదండ్రులు తల్లి లేదా తండ్రి మరణించిన పిల్లలకు నెలకు 4 వేల రూపాయల పెన్షన్ను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. సమాజంలో బాల కార్మికులు లేకుండా చూడా లని 14 సంవత్సరాలు నిండిన వారితో చట్టపరంగా పనులు చేయిం చరాదని అలా పనులు చేయించుకున్న వారిపై కేసు నమోదు చేసి జైల్లో పెడతారని అన్నారు. సమాజంలో బాల కార్మికులు లేకుండా చూడాలని అది ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ కోఆర్డినేటర్ అరుణ్, వాలంటీర్లు సుమలత, నిఖిల్, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైన్స్ టెండర్ల దరఖాస్తుల స్వీకరణ!అధికారులు బిజీబిజీ!

**– దరఖాస్తు రుసుము 3 లక్షలు – సిండికేట్ గా ఏర్పడి వ్యాపారులు టెండర్ల దాఖలు**




**మంచిర్యాల రూరల్ అక్టోబర్ 22(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల లైసెన్సుల కొరకు వ్యాపారులు టెండర్లు దాఖలు చేస్తున్నారు.మంచిర్యాల జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గా లను కలుపుకొని జిల్లా మొత్తం 73 మద్యం దుకాణాలకు 2 సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి టెండర్ల నిర్వహణ ద్వారా వ్యాపారులకు లైసెన్సులు జారీ చేస్తుంది. మంచిర్యాల నియోజకవర్గంలోని 26 మద్యం దుకాణాల లైసెన్స్ కొరకు 750 దరఖాస్తులు వ్యాపారులు అందజేశారని ఎక్సైజ్ అధికారి తెలిపారు.బెల్లంపల్లి నియోజకవర్గంలోని 25 మద్యం దుకాణాల లైసెన్స్ కొరకు 407 దరఖాస్తులు వ్యాపారులు అందజేశారని తెలుపుతూ, 2 సంవత్సరాల క్రితం నిర్వహించిన టెండర్ల నిర్వహణలో 567 దరఖాస్తులు దాఖలు అయినట్లు సమాచారం.చెన్నూరు నియోజకవర్గం లోని 10మద్యం దుకాణాల లైసెన్సులకై 221 దరఖాస్తులు వ్యాపారాలు అందజేశారని ఎక్సైజ్ సీఐ పేర్కొన్నారు.అత్యధికంగా పారుపల్లి మద్యం దుకాణానికి 42 దరఖాస్తులు అందాయని, అతి తక్కువగా చెన్నూరు లోకల్ మద్యం దుకాణానికి 16 దరఖాస్తులు దాఖలయ్యాయని అధికారి తెలిపారు.గత 2 సంవత్సరాల క్రితం నిర్వహించిన మద్యం దుకాణాల లైసెన్స్ టెండర్లలో 294 దరఖాస్తులు దాఖలు జరిగినట్లు సమాచారం.ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కె.జి నందగోపాల్ మాట్లాడుతూ అక్టోబర్ 23 వ తేదీ లైసెన్సు టెండర్ల దరఖాస్తుల స్వీకరణ ఆఖరి రోజు అని తెలిపారు.

## గోండు బొబ్బిలి కొమురంభీం 125వ జయంతిని ఘనంగా నిర్వహించిన తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక





**మంచిర్యాల, 22, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రం లో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో ఆదివాసీల ఆరాధ్య దైవం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముద్దు బిడ్డ గోండు బొబ్బిలి కొమురంభీం 125వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కొమురం భీం చిత్ర పటానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి వినమ్రంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లా డుతూ, అడవి తల్లి ముద్దు బిడ్డలైన ఆదివాసీలు బుక్కెడు బువ్వ కోసం, భూమి కోసం ఆరాట పడుతుంటే చలించి పోయి వారి హక్కుల కోసం, జల్ జంగల్ జమీన్ కోసం తెల్ల దొరల పైన, నల్ల దొరల పైన, నిజాం సర్కార్ పైన సమర శంఖ రావం పూరించిన గోండు పోరాట యోధుడు కొమురం భీం అని కొనియాడారు. గిరిజనేతర అస్తిత్వం దోపిడీ పైన, గిరిజనేతర సామ్రాజ్యం పైన పోరాడిన వీరుడు కొమురం భీం అని అన్నారు. ఈ సందర్భంగా కొమురం భీం ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని, సామా జిక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు కృష్ణ, భాస్కర్ రావు, సత్తెన్న, రామస్వామి, నారాయణ, మనోహర్ రావు, లక్ష్మణ్, పోషన్న తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ నెలలో సమర్పించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కార్యక్రమంలో.... సింగరేణి విశ్రాంత ఉద్యోగుల మెడికల్ కార్డును కూడా రెన్యూవల్ చేయాలి





**సింగరేణి కార్మిక విశ్రాంత సంఘాల నాయకులు**

**మంచిర్యాల, 22, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** నవంబర్ నెలలో సమర్పించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డును కూడా రెన్యూవల్ చేయాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ అలాగే మంచిర్యాల జిల్లా సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు రాళ్ల బండి రాజన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య లు బుధవారం సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులతో పాటు బొగ్గు రిటైర్డ్ ఉద్యోగులు తమ పెన్షన్ స్వీకరించడానికి ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని, ఇందుకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ గోదావరి ఖని ప్రాంతీయ కమిషనర్ హరి పచౌరీ నవంబర్ 3 నుంచి సింగరేణి బొగ్గు ప్రాంతాలైన గోలేటి, బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, గోదావరిఖని, భూపాల్ పల్లి , హైదరాబాద్‌లో కూడా" డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్" స్పెషల్ డ్రైవ్ శిబిరాలు ఏర్పాటు చేస్తూ ఇందులో కోల్ మైన్స్ పెన్షన్ దారులు ఉచితంగా, సరళంగా జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చని తెలిపారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు . చాలా మంది విశ్రాంత ఉద్యోగులు తాము నివసించే ప్రాంతాల్లో ఉన్న మీ సేవ కేంద్రాలు, ఇంటర్ నెట్ సెంటర్ ఆపరేటర్ల దగ్గర లైఫ్ సర్టిఫికెట్ సమర్పిస్తూ ఉంటారని, కొన్ని సార్లు వారు ఎన్నుకొనే సంస్థల పేర్లు తెలియక పొరబాట్ల వలన పెన్షన్ ఆగిపోయిన ఘటనలు ఉన్నాయని, ఇలాంటి తప్పులు నివారించేందుకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 కార్యక్రమాన్ని తీసుకోవడం సముచితంగా ఉందని అన్నారు .కానీ సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ప్రతి సంవత్సరం పెన్షన్ కొరకు లైఫ్ సర్టిఫికెట్‌తో పాటు సింగరేణి యాజమాన్యం జారీ చేసిన కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెడికేర్ స్కీం(సిపిఆర్ఎంఎస్) మెడికల్ కార్డ్ రెన్యూవల్ కొరకు రిటైర్డ్ ఉద్యోగితో పాటు జీవిత భాగస్వామి కూడా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే అవసరముందని, పెన్షన్ కొరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ వారికి, సీపీఆర్ఎంఎస్ కార్డు రెన్యూవల్ కొరకు సింగరేణికి సమర్పించాలని, సీఎంపిఎఫ్ వారు నిర్వహించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 కార్యక్రమంలో సీపీఆర్ఎంఎస్ కార్డ్ రెన్యూవల్ చేసుకునే అవకాశం లేదని, కావున కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ వారు నిర్వహించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 స్పెషల్ డ్రైవ్ శిబిరాల్లో కొంతమంది విద్యావంతులైన సింగరేణి ఉద్యోగులను నియమించి రిటైర్డ్ ఉద్యోగుల సిపిఆర్ఎస్ కార్డ్ రెన్యూవల్ చేయడం వలన విశ్రాంత ఉద్యోగులకు శ్రమ భారం తగ్గడానికి దోహద పడుతుందని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు యాజమాన్యాన్ని వేడుకుంటున్నారన్నారు. నవంబర్ నెలలో సమర్పించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల మెడికల్ కార్డును రెన్యూవల్ చేయాలని, ఉద్యోగు లకు శ్రమ భారం తగ్గడానికి ఇది దోహద పడుతుందని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులుగా యాజమాన్యాన్ని వేడుకుంటున్నామన్నారు.

## మహాధర్నాకు బీసీలు అధిక సంఖ్యలో తరలిరావాలి

**– బీసీకేయుపిసి జిల్లా కో కన్వీనర్ కాసెట్టి లక్ష్మన్**



**జన్నారం,అక్టోబర్22(ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహాధర్నా కార్యక్రమానికి బీసీలు అధిక సంఖ్యలో తరలిరావాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సం ఘం (బీసీకేయుపిపిసి) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కాసెట్టి లక్ష్మన్ కోరారు. బుధవారం రో జున జన్నారం మండలకేంద్రంలో విలేకరులతో ఆ యన మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల సా ధనకై బీసీ బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చాలనే డి మాండ్ తో ఈ నెల 24వ తేదీ శుక్రవారం రోజున హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద(బీసీ ఐఎఫ్) మేధావుల ఫోరమ్ చైర్మన్ మాజీ ఐఏఎస్ టి.చిరం జీవులు ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వ హించనున్నారని ఈ మహాధర్నాకు రాష్టంలోని 33 జిల్లాలకు చెందిన బీసీ కులాల వారు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అంతేకాకుండా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి; ఈశ్వరయ్య, విశారధన్ మహారాజులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోదూరి చంద్రయ్య, కో కన్వీనర్ లు కడార్ల నర్సయ్య, మూల భాస్కర్ గౌడ్, ఆంద్ర పురుషోత్తం, మండల బీసీ సంఘం అధ్యక్షు డు గూడ అశోక్, కోడిజుట్టు రాజయ్య, పిల్లి మల్ల య్య, గుడ్ల రాజన్న, కానుగంటి రాజన్న తదితరు లు పాల్గొన్నారు.

## బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యుల రక్తదానం





**బోథ్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లా కేంద్రంలో పోలీసు అమరవీ రుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు దీనిలో భాగం గా బోథ్ మండలంలోని కౌట బి గ్రామానికి చెందిన రాజు, సాబీర్, అబ్దుల్ రావుఫ్‌లు బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులుగా బుధవారం ఎస్పై శ్రీ సాయి పిలుపుమేరకు రక్తదానం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ యువకులను అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎస్పై శ్రీ సాయి మాట్లాడుతూ బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ మునుముందుగా ఇటువంటి ఎన్నో సేవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా దినదినం అభివృద్ధి చెంది ప్రకృతి పర్యావరణంతో పాటుగా సమాజ హిత కార్యక్రమాలు మరెన్నో చేయాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎస్పై సొసైటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఆదివాసీ విప్లవ పోరాట జ్వాలా కొమరాం బిమ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజాజోతి) :** మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా కొమురం భీమ్ జయంతి వేడుకలు జల్ జంగల్ జమీన్ అని నినాదించిన ఆదివాసి గిరిజనుల హక్కులకై పోరాడిన కొమురం భీమ్ మనందరికీ ఆదర్శం అని రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకే ప్రభాకర్ మాదిగ అన్నారు.ఆ రోజుల్లోనే నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా ఆదివాసి గిరిజనులందరినీ ఏకం చేసి గొరిల్లా యుద్ధం ప్రకటించి నీరు,అడవి, భూమి మాకే సొంతం అని నినాదించి సఫలీకృతమయ్యాడు.నిజాం రాజు అయినా అసిఫ్ జాహీ రాజవంశంకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప ఆదివాసి నాయకుడని కొమురం భీముని కొనియాడారు అట్లాంటి ఉద్యమకారుడు మన ఆదిలాబాద్ జిల్లాలో జన్మించడం గర్వకారణమని అదే విధంగా ఆ మహ ఉద్యమకారుని పేరును ఒక జిల్లాకు పెట్టడం జరిగిందని నేటి తరం ఉద్యమలకు మరియు భవిష్యత్ తరాలకు కూడా స్ఫూర్తిగా నిలిచారు అని రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంకే ప్రభాకర్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమం లో నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కత్తి విష్ణు, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శివ,జిల్లా ఉపాధ్యక్షులు కుందూరి రాజేందర్, మామడ మండల అధ్యక్షుడు చిట్యాల వినోద్, ఈరవత్రి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు


## అమరులను స్మరించి






**సారంగాపూర్ అక్టోబర్ 22 (ప్రజాజోతి) :** పోలీస్ అమరవీరుల సంస్మ రణ వారోత్సవాలలో భాగంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా,జానకీ షర్మిల ఐపీ ఎస్ ఆదేశాల మేరకు సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన హౌజ్ కార్య క్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ పోలీస్ స్టేషన్ పని విధానం సిబ్బంది రోజు వారి విధులపై పోలీస్ స్టేషన్ లో ఉపయోగించు సాంకేతిక పరికరాల పైన,పోక్సో, మోటర్ వాహనాలు వివిధ చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, ఆకాష్, రవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మల్ డీటీవో కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు



**సారంగాపూర్ అక్టోబర్ 22 (ప్రజాజోతి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామ సమీపంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో డీటీవో కార్యాలయంలో అవినీతి నిరోధశాఖ ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మధ్యాహ్నం 1 గంట సమయంలో ఏసీబీ డీఎస్పీ మధు నేతృత్వంలో అధికారులు కార్యాలయానికి చేరుకుని, కంప్యూటర్లో నమోదైన వివరాలు, సిబ్బంది మొబైల్ ఫోన్లు పరిశీలించారు.తనిఖీల సమయంలో డీటీవో దుర్గా ప్రసాద్, ఎంవీఐ మహేందర్ సెలవులో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఏసీబీ బృందం తనిఖీలకు సంబంధించిన వివరాలను ఇంకా వెల్లడించలేదు కానీ అవినీతి ఫిర్యాదుల ఆధారంగా ఈ తనిఖీలు జరిగాయని సమాచారం.

# పలుగు గుట్ట త్రవ్వకాల నిర్వాకం

- 20 లక్షల నిధులు మట్టి పాలు
- బృహత్ పల్లె ప్రకృతి వనం చెట్ల తొలగింపు
- పట్టించుకోని అటవీ, రెవెన్యూ అధికారులు





అడ్డాకుల. అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి) అడ్డాకుల, కాటవరం శివారులోని తెల్లరాయి పలుగు గుట్టపై జరుపుతున్న త్రవ్వకాలతో పలుగురాయి కింద ఉన్న బృహత్ పల్లె ప్రకృతి వనం చెట్లు మట్టితో పూడిపోయాయి. గత ప్రభుత్వం హయాంలోహా20 లక్షల నిధులతోహాబృహత్ పల్లె ప్రకృతి వనం పేరుతొ 250 రకాల చెట్లను గుట్టపై నాటారు. అందులో కొన్ని చెట్లు బాగా పెరిగి గుట్ట మొత్తం అడవిని తలపించేలా ఉండేది. అడ్డాకుల కాటవరం శివారులోనిహాసర్వే నెంబర్హా95, 161, లో 12,553 హెక్టార్లలోహా తెల్ల పలుగురాయి గుట్టను 25 సంవత్సరాల పాటు ఎం.ఎస్ ప్రాస్మర్క్ మినరల్స్ మేనేజింగ్ పార్ట్నర్ ఎస్ సుజని కంపెనీకి 20 సంవత్సరాలు ప్రభుత్వం లీజుకు ఇచ్చింది. దీంతో ఆ కంపెనీ పలుగు గుట్టపై బ్లాస్టింగ్ పెట్టి రాయిని తరలించడంలో వచ్చిన మట్టిని బృహత్ పల్లె ప్రకృతి వనం చెట్లపై వేయటంతోహాచెట్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. రాయికి అడ్డంగా ఉన్న కొన్ని చెట్లను జెసీబీల సాయంతోహాపూర్తిగా తొలగించారు. అలాగే తెల్ల పలుగురాయి గుట్ట కింది భాగంలో అటవీ శాఖ అధికారులు నాటిన చెట్లను పూర్తిగా తొలగించి అందులో టిప్పర్లు తిరగడానికి రోడ్డును ఏర్పాటు చేశారు. ఇంత తతంగం జరుగుతున్నా అటవీశాఖ, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గుట్టపై పెడుతున్న బ్లాస్టింగ్లతో పెద్ద పెద్ద రాళ్లు ప్రకృతి వనంలోని చెట్లను ధ్వంసం చేశాయి. ఎప్పటికైనా అధికారులు ప్లాస్మర్క్ మినరల్స్హాకంపెనీ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### అలంపూర్ నియోజకవర్గ

# మున్సిపాలిటీలకు భారీగా నిధులు

- మూడు మున్సిపాలిటీలకు 45 కోట్లు
- డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క చేతుల మీదుగా 45 కోట్ల

నిధుల ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 22: మూడుమున్సిపాలిటీలకు 45 కోట్లు మంజూరు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు నియోజకవర్గంలోని అయిజ,వడ్డేపల్లి, అలంపూరు మున్సిపాలిటీలకు గాను ఒక్కొక్క మున్సిపాలిటీకి 15 కోట్ల నిధులు అభివృద్ధి పనులకు హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతులమీదుగా బుధవారం రోజున ప్రొసీడింగ్ పత్రాలను అందుకున్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్,ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ ఇస్మాయిల్,మహేష్ గౌడ్ ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాల, కళాశాల హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ





గద్వాల అక్టోబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని వీరాపురం గ్రామంలోని తెలంగాణ వెల్ఫేర్ పాఠశాల మరియు కళాశాల మరియు ఇటిక్యాల మండలం ఎర్రవల్లి గ్రామంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాల మరియు కళాశాలలోని సమస్యలను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ మాట్లాడుతూ, వారికి అందుతున్న సౌకర్యాలు,వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు.బాల్య వివాహాల చట్టాల గురించి లైంగిక వేధింపులు,పోక్సో చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.మెనూ ప్రకారం భోజన పథకం ఆహార నాణ్యతను పరిశీలించారు.విద్యార్థుల సదుపాయాలను పరిశీలించారు.ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయధికార సంస్థ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి.రాజేందర్ బి.శ్రీనివాసులు,లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

## కళాశాల విద్య లక్ష్యాలను నిర్దేస్తుంది: డీఐఈఓ హృదయ రాజు









మల్దకల్ అక్టోబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సెకండ్ ఇయర్ విద్యార్థులు,ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు వెల్కమ్ పార్టీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా డి ఐ ఈ ఓ ఎం హృదయ రాజు రావడం జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులుగా గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరన్న, డి ఐ ఈ ఓ ఏఓ హరిలాల్, హాజరయ్యారు. ఈ సందర్భంగా డి ఐ ఈ ఓ ఎం.హృదయరాజు మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్య ప్రత్యేకమైనది కావున లక్ష్యాలను నిర్ధేశించు కొని ప్రాణిలకా తో చదవాలని సూచించారు.సెకండ్ ఇయర్ స్టూడెంట్స్,ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ కు కళాశాలలో స్నేహపూర్వకంగా ఉంటూ అన్ని విధాల సహకరిస్తూ మార్గదర్శకంగా ఉండాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ సార్ మాట్లాడుతూ,కళాశాల ఈ ఇయర్ నిర్ధేసుంచుకున్న లక్ష్యాలను తెలియచేసి విద్యార్థులు రెగ్యులర్ గా కళాశాలకు వచ్చి క్రమచిక్షణ తో ఈ కళాశాల అనుభవ అధ్యాపకుల సహకారం తో మంచి పలితాలు సాధించాలన్నారు.ఈ సందర్భంగా గతంలో ఈ కళాశాలలో పనిచేసిన అధ్యాపక బృందాన్ని ఆత్మీయ సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఆట పాటలతో ఆనందించారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు నర్సింహులు, రామాంజనేయులు గౌడ్, గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, మాధురి, రాఘవేంద్ర, శ్రీకాంత్, సుధాకర్, నీలవేణి, రంగస్వామి, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆవాజ్ ఆధ్వర్యంలో అశ్వాకుల్లా ఖాన్ 125వ జయంతి కార్యక్రమం





నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) భారత స్వాతంత్ర సమరయోధుడు, త్యాగధనుడు అశ్ఫాకుల్లా ఖాన్ 125వ జయంతి సందర్భంగా ఆవాజ్ సంస్థ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిఐటీయూ కార్యాలయంలో అశ్ఫాకుల్లా ఖాన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉదేశించి జిల్లా కార్యదర్శి మౌలాలి మాట్లాడుతూ "అశ్ఫాకుల్లా ఖాన్ గారు భారత స్వాతంత్ర్య సమరంలో అపారమైన పాత్ర పోషించారు. రామ్ ప్రసాద్ బిస్మిల్ గారితో కలిసి ఆజాదీ కోసం సాహసోపేతమైన పోరాటం చేశారు. మత భేదాలు, కుల భేదాలు అనే తేడాలు లేకుండా దేశం కోసం త్యాగం చేసిన అశ్ఫాకుల్లా ఖాన్ నిజమైన దేశభక్తుడు. కేవలం 27 ఏళ్ల వయస్సులోనే ఉరి కంభం ఎక్కి ప్రాణాలు అర్పించిన ఆయన త్యాగం యువతకు స్ఫూర్తిదాయకం. అశ్ఫాకుల్లా ఖాన్ ఆశయాలను కొనసాగిస్తూ, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం నెలకొల్పడానికి అందరం కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈరోజు సమాజంలో మత భిన్నతలను రెచ్చగొట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అలాంటి సందర్భాల్లో అశ్ఫాకుల్లా ఖాన్ వంటి వీరుల త్యాగాలను గుర్తు చేసుకోవాలి. ఆయన కలలలోని స్వాతంత్ర, సమానత్వ, సోదరభావ భారతదేశాన్ని నిర్మించడానికి యువత ముందుకు రావాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సోఫీ, ఉపాధ్యక్షుడు సద్దాం, చంద్ పాషా, మొహ్మద్ అలీ, %ఎఁబ% నాయకులు జోషి తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యతో నైపుణ్యాలకు విద్యార్థులకు అందించాలి

– జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ








అలంపూర్ డివిజన్ అక్టోబర్ 22: (ప్రజా జ్యోతి) పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యతోపాటు సృజనాత్మకత అందించవలసిన ఆవశ్యకత ఎంతో ఉన్నదని ఆ దిశగా విద్యార్థులను తయారు చేయవలసిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉన్నదని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని పెద్దదిన్నె ప్రాథమికోన్నత పాఠశాలలో పెద్దదిన్నె తిరుమలరెడ్డి కుటుంబ సహకారంతో లక్ష యాభైవేల రూపాయలు విలువ గల కంప్యూటర్లను,కమ్యూనిటీ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ వెంకటేశ్వర్లు సహకారంతో 1,50,000 రూపాయలతో కమ్యూనిటీ ప్యూరిఫై వాటర్ ప్లాంట్ ను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు వ్యక్తిత్వంతో పాటు ఉన్నత స్థానంలో ఉన్నారని ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య సృజనాత్మకత పెంపొందింప చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.విద్యను మెరుగుపరుచుకోవడానికి విద్యార్థులకు ఉపాధ్యాయులకు సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవడానికి కంప్యూటర్లు ఎంతో ఉపయోగపడతాయని దానికోసం పోటీ ప్రపంచంలో తట్టుకోవాలంటే కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని దానికి అనుగుణంగా విద్యార్థులు ఇప్పటి నుండే పోటీ ప్రపంచం వైపు పయనించాలని అదనపు కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.కంప్యూటర్ విద్య వల్ల విద్యార్థులకు సమాచారాన్ని మెరుగ్గా ప్రదర్శించడం ఆన్లైన్ వనరులను అందుకోవడంతోపాటు భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునే అవకాశం కంప్యూటర్ విద్య వల్ల లభిస్తుందని విద్య మరింత సులభంగా,ఆసక్తికరంగా అందుబాటులో ఉండే విధంగా కంప్యూటర్లు సహాయపడతాయని దానితోపాటు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని ఆయన అన్నారు. గ్రామాలలో దాతల సహకారంతోనే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి విద్యను అభ్యసించాలని క్రమశిక్షణ లేని విద్య వ్యర్థమని ఆయన అన్నారు.పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని పాఠశాలకు సహాయ సహకారాలు అందించిన దాతలను అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అభినందించారు.అంతకుముందు అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ పెద్దదిన్నె శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సాంప్రదాయపద్ధంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండల తహసిల్దార్ వీరభద్రప్ప, మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరేంద్రనాథ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మహేశ్వరి,మాజీ సర్పంచులు శ్రీనాథ్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్






నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్22: ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సమావేశంలో డిఎస్పి నల్ల పు లింగయ్య 2023 లో 31, 2024 లో 34, 2025 లో ఇప్పటిదాకా 13 ఎస్సీ ఎస్టీ కేసులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు అయ్యాయని, వాటిలో 13 కేసులకు గాను 3 కేసులు చార్జిషీట్ కు రెడీగా ఉన్నాయని, మిగతావి విచారణ దశలో ఉన్నాయనీ, మరి కొన్ని కేసులకు సంబంధించి డాక్యుమెంట్స్ రావాల్సి ఉందని తెలిపారు.ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి బాధితులకు నష్టపరిహారం అందించడంలో బడ్జెట్ కారణంగా ఆలస్యం జరుగుతుందని సి సెక్షన్ అధికారిని రాణి దేవి జిల్లా కలెక్టర్ కి తెలిపారు. బడ్జెట్ వచ్చిన వెంటనే రెండు వారాలకోసారి నష్టపరిహారం చెల్లించే విధంగా చూస్తామని ఆమె చెప్పారు. అలాగే ప్రతి నెలా జిల్లాలో పౌర హక్కుల దినం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. గత జూన్, జూలై, ఆగస్టు నెలల్లో 30 వ తేదీన పౌర హక్కుల దినం అవగాహన సదస్సులను నిర్వహించినట్లు డీఎస్పీ వివరించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ..విజిలెన్స్ మానిటరింగ్ కమిటీకి తమ పోలీసు శాఖ పరంగా పూర్తి స్థాయి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సమన్వయంతో ముందుకు వెళ్తుందని ఆయన తెలిపారు. మూడేళ్లలో మొత్తం 54 కేసులకు సంబంధించిన నష్టపరిహారం డబ్బులు మంజూరు లేక అందించ లేకపోయామని సీ సెక్షన్ అధికారిని రాణి దేవి చెప్పారు. ఈ నెల 24 న కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రంలో, 25న నారాయణ పేట లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు 30 ఏళ్లు వయస్సు దాటిన మహిళలు స్క్రీనింగ్ టెస్ట్ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. సమావేశంలో గిరిజన సంఘం నాయకులు కిష్ట్యా నాయక్ జిల్లా కేంద్రంలో సేవాలాల్ భవన నిర్మాణానికి స్థలం, నిధులు కేటాయించినా నేటికీ పనులు ప్రారంభం కాలేదని కలెక్టర్ కు దృష్టికి తీసుకువచ్చాడు. అలాగే మండలంలోని పేర పళ్ళ మీది తండా, కింది తండాలకు సరఫరా అయ్యే నీళు సరిపోవడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చాడు. సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ డీపీఓ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ , జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, గిరిజన సంక్షేమాధికారి జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) దేవరకద్ర మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ముందుగా పాఠశాలలో ఆవరణను పరిశీలించి, పాఠశాల ఆవరణం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం కు అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఈ.ఈ ని ఆదేశించారు. 10 వ తరగతి తెలుగు మీడియం తరగతి గదికి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు మెనూ, ఆహార నాణ్యత ఎలా ఉంది విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కేజీబీవీలో ఉన్న తరగతి గదులను, కంప్యూటర్ లాబ్ వంట గదులను, స్టోర్ రూమ్, తనిఖీ చేశారు. కేజీబీవీ స్టోర్ రూమ్ లో ఉన్నటువంటి వస్తువుల నాణ్యత, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం కూడా పరిశీలించారు. సాంబార్లో సొరకాయ, క్యారెట్ లేకుండా , నీళ్ల లాగా చేయడం గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ కమిటీ ప్రతి రోజు పరిశీలించాలని మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. మెనూ పాటించక నాణ్యమైన భోజనం అందించక నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

వంట గదిలో వండుతున్న వంటలను

## పరిశీలించిన మండల, అధికారి పి ఇమ్మానుయేలు

కొల్లాపూర్ అక్టోబర్ 22 ప్రజాజ్యోతి. పట్టణంలో కోర్ట్ విధి పాఠశాల ను ఆకస్మికంగా విజిట్ చేయనైనది. అక్కడి 4 వ. తరగతి విదర్థులను



పాఠ్యపుస్తకాల లోని సిలబస్ ఎంతవరకు అయినది, ఆయన పోర్షన్ నుండి విద్యార్థులను తెలుగు ఇంగ్లీష్ లెక్కలు అడిగి చదివించనైనది. విద్యార్థులనుద్దేశించి ధైర్యంగా, తడబాటులేకుండా చదవాలని సుచించానైనది. ఈనెల 24 వ. తేదీ నుండి జరగబోయే ఎస్ ఎ 1.పరీక్షలలో మంచి మార్కులు తేవాలని, మంచి విషయాలు నేర్చుకుంటూ, శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థితిలో ఉండాలని చెప్పనైనది. ఉపాధ్యాయుల ఉద్దేశించి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని, విద్యార్థుల గైర్హాజరు లేకుండా చూడాలని సూచిచారు. అక్కడ ఉన్న మిడ్డే మిల్లును పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన భోజనము వేడివేడిగా అందించాలని సూచనలు సలహాలు ఇవ్వనైనది. ఈ విసిటింగ్ లో జెడ్పిహెచ్ఎస్. బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు. సి ఆర్ పీ సుమిత్రమ్మ మరియు ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# దళితుల భూముల్లో అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపాలి : నాగరాజ్

- దళితుల భూములను కబ్జా చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలి
- దళితుల భూములకు రక్షణ కల్పించాలి: నాగరాజ్
- ఆక్రమణలపై అధికారులు కొరడా విధించాలి..!



**కమలాపూర్ అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** దళితుల భూముల్లో అక్రమ కట్టడాలు కడుతున్న వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దళితుల భూములకు రక్షణ కల్పించాలని బాధితుడు ఓస్కుల నాగరాజ్ కోరారు. బుధవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో మీడియా సమావేశంలో నాగరాజ్ మాట్లాడుతూ కమలాపూర్ సర్వేనెంబర్ 35 బి లో వారసత్వంగా సంక్రమించిన భూమిని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని తప్పుడు రిజిస్టర్ పత్రాలు చూపిస్తూ సర్వేనెంబర్ వేరొకటి వేసుకొని తమ సర్వే నెంబర్లు భూమిని ఆక్రమించుకున్నారని ఆవేదన చెందారు.

న్యాయం కోసం ప్రశ్నిస్తే తన తల్లిని తనను కులం పేరుతో దూషిస్తూ అవమానాలకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సుమారు 70 సంవత్సరాలుగా భూమిపై హక్కు కలిగిన మాకు న్యాయం చేయాలన్నారు. ఏలాంటి పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఎంపీఓ, గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. అక్రమ నిర్మాణాలు ఆపేయాలని తన తల్లి ప్రశ్నిస్తే చెప్పుతో దాడి చేసి ఓ మహిళ నీచ పదజాలంతో దూషించిందని పోలీసులకు ఫిర్యాదు చేశామని వెంటనే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన తమ భూమిని కొన్ని కుటుంబాలు ఆక్రమించుకున్నాయని వారిపై చర్యలు చేపట్టి వారిపై కూడా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ఆవేదన చెందారు.

## మహా రుద్ర యాగనికి కుడా చైర్మన్ ఇనగాలకు ఆహ్వానం



**పరకాల, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ కుంకుమశ్వర స్వామి దేవస్థానంలో వచ్చే నెల 03న నిర్వహించే కార్తీక మాస మహా రుద్రయాగ మహోత్సవానికి రావాలని కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, ఆలయ కమిటీ డైరెక్టర్ తోట రవి, మహా రుద్రయాగ సమితి అధ్యక్షులు ఎర్ర లక్ష్మణ్, మహా రుద్రయాగ సమితి కన్వీనర్ గందె రవి, సమితి సభ్యులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని కుడా కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## బాధితులను పరామర్శించిన మధుసూదన్ రెడ్డి



**పరకాల, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి) :** పరకాల మండలం కామారెడ్డి పల్లి లో ఏర్పాటు చేసిన బాలాజీ సామిల్ మరియు టింబర్ డిపోలో బుధవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగినట్లు తెలవడంతో పరకాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి సామిల్ డిపో యజమాన్యాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



**శాయంపేట, అక్టోబర్ 22 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, 2000- 2001 పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ తోటి స్నేహితుడు కరీం పాషా తండ్రి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా మిత్రులందరు కలసి 10 వేల ఆర్థిక సాయంను అందించారు. తమ మిత్రుల కుటుంబాల్లో ఎలాంటి అనివార్య సంఘటనలు జరిగిన తమ వంతు సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కొమ్ముల భాస్కర్, శ్రావణ్, రమేష్ , చందర్ , దేవేందర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

- పశు వైద్యాధికారి సునీల్



**శాయంపేట అక్టోబర్ 22 ప్రజాజ్యోతి :** పశువులకు వ్యాధులు సుఖకుండా టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ అన్నారు. బుధవారం మండలంలోని రాజుపల్లి గ్రామంలో ఉండబడిన పశువులకు గాలి కుంట వ్యాధి సోకకుండా 125 తెల్లజాతి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించి ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ సంస్థ ప్రతినిధి షేక్ గౌస్, పశువైద్య సిబ్బంది రమేష్ బాబు, వివోఏ రవి, సదానందం, రైతులు వెంకట్రావు,బుచ్చయ్య, రవి, సాంబయ్య,చింతం బుచ్చయ్య, తిరుపతి, నవయుగ సొసైటీ డైరెక్టర్ గడ్డం రమేష్ పాల్గొన్నారు.

## నేడు మండల కమిటీ ఎన్నిక

- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ రామగిరి రాజు



**మహాముత్తారం, అక్టోబర్ 22 ప్రజాజ్యోతి :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహా ముత్తారం మండల నూతన కమిటీ ఏర్పాటుకు నేడు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహా ముత్తారం మండల కన్వీనర్ రామగిరి రాజు తెలిపారు. ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలో జరుగుతుందని తెలిపారు.దీనికి జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు హాజరు కానున్నారు. కమిటీలో స్థానము కొరకు 9908670142 సంప్రదించాలని సూచించారు.

# కొమరం భీమ్ 125వ జయంతి వేడుక





**వెంకటాపురం,అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహానికి మహిళా నాయకులు జెజ్జరి నారాయణమ్మ,ఇర్ప లక్ష్మి పూజ కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పశువుల సూర్యనారాయణ,సిద్ధిబోయిన భుజంగరావు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆదివాసి నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు,తెలంగాణ భూమి పుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు,గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పూనెం సాయి,చింత సమ్మయ్య,ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్సిక సతీష్ మాట్లాడుతూ..లంబడాలు మహారాష్ట్రంలో బీసీలుగా చతిస్గడ్ రాష్ట్రంలో ఎస్సీలుగా రాజస్థాన్ లో ఓసిలుగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా ఎస్టీలుగా కొనసాగుతారని ప్రశ్నించారు.1976 సంవత్సరం నుండి లంబడాలు అక్రమంగా ఎస్టీలుగా కొనసాగడం వల్ల ఆదివాసుల రిజర్వేషన్,విద్యా,ఉద్యోగ,రాజకీయ,సంక్షేమ పథకాలలో మొత్తం లంబాడీలు అక్రమంగా దోచుకుంటున్నారని మండిపడ్డారు.ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 3న ఏటూరు నాగారం ఐ.టి.డి.ఏ నందు తెలంగాణ రాష్ట్రంలో చట్టబద్ధతలేని లంబాడీలను తొలగించాలని కోరుతూ ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసి ప్రజలకు యువతి,యువకులకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లంబాడాలను తొలగింపు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా నాయకులు కుచ్చంటి చిరంజీవి,గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్,ఆదివాసి నవనిర్మాణ సేన జిల్లా నాయకులు కుంజ మహేష్ ,శంకర్ ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు క్రిష్ణ బాబు,ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు ఉండం రాంప్రసాద్,శంకర్,మట్టి రమేష్,ఆదివాసి ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బీజేపీ పార్టీ నిలుస్తుంది

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి



**దామెర, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** కార్యకర్తలకు అండగా బీజేపీ పార్టీ నిలుస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి తెలిపారు. దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు వీసం రమణారెడ్డి తండ్రి వీసం రామచంద్రారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు అండగా బిజెపి పార్టీ నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పావుడాల మధుకర్, మాజీ మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శులు సూర చందర్, గండు ముఖేష్, గండు పరుశురాం, గోగుల సమీ రెడ్డి, కార్తీక్, మహేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ ఆర్థిక సహాయం - శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 22 ప్రజాజ్యోతి :** సేవే లక్ష్యంగా పనిచేస్తు ఆర్తులకు అనాధలకు నిరుపేదలకు బాధితులకు సేవలందిస్తున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్రెడ్డి సేవలు అభినందనీయమని ప్రజలు కొనియాడుతున్నారు. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలలో సేవలందిస్తున్నరూ. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారంగ్రామంలో కోలా రాజు కుమారునికి ఇటీవల గుండె ఆపరేషన్ కాగా బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మరియు అనారోగ్యంతో బాధ పడుతున్న గాడిపెల్లి మైబా, చిర్ర ఎల్లయ్య భార్య ఎల్లమ్మ లను పరామర్శించి, కొత్తూరు గ్రామంలో భీమని బుట్టయ్య కందుకూరి కిష్టయ్య కుటుంబాలను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డ. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్ మండల పార్టీ నాయకులు గారే నర్సయ్య, పెరటి యాదవ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి స్థానిక నాయకులు అయిన గబ్బేట కొమురయ్య, గాడిపెల్లి రాములు, చిర్ర దర్గయ్య, గాడిపెల్లి మల్లేష్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొ న్నారు.

## టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**రాయపర్తి అక్టోబర్ 22 ప్రజాజ్యోతి :** ఇటీవల కాలంలో విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి విచ్చేసిన ప్రియతమ నాయకురాలు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని,బుధ వారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రభుత్వ పథకాలు, ప్రజల్లో వస్తున్న స్పందన, రాయపర్తి మండల సమస్యలపై నాయకులతో సుధీర్ఘంగా చర్చించి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి సహకారం తో సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని తెలిపారు. టీపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, ఎండి నయీమ్, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, రాగన్న గూడెం మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, రంగారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చిర్ర మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్, అఫ్రోచ్, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు




**వెంకటాపురం,అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో వరి రకము ఎంటియు 1001లో సమస్యలు ఉన్నాయని కొంతమంది రైతులు స్థానిక మండల వ్యవసాయ అధికారికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం మండల వ్యవసాయ అధికారి నవీన్,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,వరంగల్ శాస్త్రవేత్తలు కలిసి వెంకటాపురం మండలం బెస్త గూడెం,నూగురు గ్రామాలలో వరి పంట పొలాలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులు దగ్గర నుండి వారు వాడిన ఎరువులు,పురుగు మందులు మొదలైన పూర్తి వివరాలను తెలుసుకోవడం జరిగింది.దీనిపై అధ్యయనం చేసి సమగ్రమైన నివేదికను త్వరలోనే అందిస్తామని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ విజయ్, భాస్కర్, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ అండ్ హెడ్ డాక్టర్ రాజకుమార్, డాక్టర్ సౌందర్య, కుమారస్వామి, టీజి సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్, ఏఈఓ శ్యాంకుమార్ ,రైతులు చుంచు శ్రీనివాస్,మాటూరు ప్రశాంత్ పాల్గొనడం జరిగింది.

## పంట తెగుళ్ల నివారణకు శాస్త్రవేత్తలు సూచనలు



**వెంకటాపురం,అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా, వెంకటాపురం మండలం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.విజయభాస్కర్ శాస్త్రవేత్తలు డాక్టర్ బి.వి.రాజ్ కుమార్, బి సౌందర్య ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు అందించిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తంలో భాగంగా బుధవారం మండలంలో పర్యటించి వరిలో డబ్ల్యూజిఎల్-962 రకాన్ని వ్యవసాయ క్షేత్రాలలో పరిశీలించారు.ముఖ్యంగా వరి కంకి పాలు పోసుకోవడం అలాగే గింజ నిండే దశలో ఉంది.వరిలో కంకి నల్లి,గింజ మచ్చ తెగులు గమనించడం జరిగింది.దీని నివారణ గురించి డాక్టర్ ఏ.విజయ భాస్కర్ మాట్లాడుతూ.. స్పైరోమెసిఫిన్ 1మిల్లీలీటర్ నీటికి ప్రొపికోనజోల్ 1 మిల్లీలీటర్ నీటిని కలుపుకొని పిచికారి చేసుకోవాలని సూచించారు.అలాగే మిరప శాఖీయ దశలో ఉంది.మిరపలో వేరు కుళ్ళు తెగులు,ఆకు ముడత ప్రధానమైన సమస్యలుగా గమనించడం జరిగింది.వేరు కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ అనే మందును 3 గ్రాములు లీటర్ నీటిని కలుపుకొని మొదలు బాగా తడిచేలా పిచికారి చేసుకోవాలి.ఆకు ముడత నివారణకు తెల్ల దోమలను అరికట్టడానికి ఎకరాకు 15 నుండి 20 పసుపు రంగు జిగురు అట్టలను,అలాగే తామర పురుగుల నుంచి కాపాడుకోవడానికి 20 నుండి 30 నీలం రంగు జిగురు అట్టలను పొలమంతటా అమర్చుకోవాలి. అదేవిధంగా రసం పిలిచే పురుగులు నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ.ఒక లీటర్ నీటిని కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.

## ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎ స్టీ యునియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్



**రాయపర్తి, అక్టోబర్ 22 ప్రజాజ్యోతి :** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ గెలుపు తథ్యం అని ఎస్ టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండలంలోని వేంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర ఎస్టి యూనియన్ ఉపాధ్యక్షుడు,బిఆర్ఎస్ నాయకులు భూక్యా సురేందర్ రాథోడ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలుపే ధ్యేయంగా బుధవారం మదురానగర్ లో ఇంటి ఇంటికి తిరుగుతూ కారు గుర్తు కు ఓటు వేసి గెలుపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతోందనీ కానీ రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ పథకాలను అమలు చేయలేదని అన్నారు.జూబ్లి హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి ఐత రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో యువతకే బంగారు భవిష్యత్తు

- టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్



**ఆత్మకూరు, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ యువతకే పెద్దపీట వేస్తుందని పార్టీ కోసం పనిచేసే యువతకే బంగారు భవిష్యత్తు ఉంటుందని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం నాగయ్య పల్లి గ్రామానికి చెందిన పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు గడ్డం విష్ణువర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తున్న పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పనిచేసే యువతకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక స్థానం కల్పిస్తామని భరోసానిచ్చారు. కాంగ్రెస్ పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందని అది గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటిని ప్రజలకు తెలియజేస్తూ పార్టీని మరింత బలోపేతం చెయ్యాలని సూచించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుంబి మోగిస్తుందని యువత అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. అలాగే యూత్ కాంగ్రెస్ నేతలకు కూడా పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తామన్నారు. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భరోసానిచ్చారు.

## పాలకుర్తి సమస్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శికి వివరించిన సిపిఎం మండల కార్యదర్శి సారయ్య

**పాలకుర్తి, అక్టోబర్ 22/ప్రజాజ్యోతి/** మండలంలోని అభివృద్ధి సమస్యలను హైదరాబాదులో సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కి తెలిపి పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని బుధవారం సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య తెలిపారు. వారికి తెలిపిన వివరాలు మండలం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలు లేవని,



రిజర్వా యర్ పనులు పనులు పూర్తి కాలేదని తక్షణమే అభివృద్ధి పనులను చేపట్టేలా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రితో పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలని, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా అన్ని మండలా లను కలుపుతూ బస్సు సౌకర్యం కల్పించాలని తెలిపారు.

# జాబ్ మేళా ను కోదాడ పట్టణ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ టౌన్,అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):



ఈ నెల 25న హుజూర్ నగర్ జరగనున్న జాబ్ మేళాను కోదాడ పట్టణ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి బుధవారం ఒక ప్రకటనలో టౌన్ సీఐ శివశంకర్ తెలిపారు. ఈ మేళాలో సుమారు 150 కంపెనీలు పాల్గొని, సుమారు 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని కోదాడ టౌన్ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్‌వాడీల్లోనే నిర్వహించాలి

### మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేసిన అంగన్వాడీ టీచర్లు

తుంగతుర్తి, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):

పీఎం శ్రీ విద్యా పేరుతో ఐదు సంవత్సరాలలోపు పిల్లల్ని విద్యాశాఖకు అప్పగిస్తూ నిర్ణయం చేయడాన్ని తక్షణమే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని అంగన్వాడి టీచర్లు డిమాండ్ చేశారు. బుధవారం తుంగతుర్తి మండల



కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట అంగన్వాడి టీచర్లు నిరసన వ్యక్తం చేసి మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్ తోపాటు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం కోసం నూతన విద్యా విధానాన్ని తెచ్చిందన్నారు. పీఎం శ్రీ విద్యా పేరుతో ఐదు సంవత్సరాలలోపు పిల్లల్ని విద్యాశాఖను అప్పగిస్తూ నిర్ణయం చేయడాన్ని తక్షణమే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్‌వాడీ కేంద్రాలలోనే నిర్వహించాలన్నారు. విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు అప్పజెప్పాలని వారన్నారు. విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని మాకు అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ల స్వరూప, లక్ష్మీబాయి, మంగమ్మ,మాధవి శారద సరిత నిర్మల ఉమా, వసంత, రామతార, శోభ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ను ఢీకొట్టిన స్కూటీ..

### మృతి చెందిన కొత్త చంద్రశేఖర్
### మరో వ్యక్తి దుర్గం రిషికేష్ కామినేని హాస్పిటల్ చికిత్స పొందుతున్న వ్యక్తి : దాతల కోసం ఎదురుచూపు

నార్కట్ పల్లి, అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి)





చేతికి అందాల్సిన కొడుకు భవిష్యత్తుపై ఆ తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెంచుకున్నారు. రానున్న కాలంలో తమకు ఆసరాగా ఉంటున్నారనుకున్నారు . విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, దూర ప్రాంతమైన కాదనకుండా ఇంటర్ కోసం ఢిల్లీలోని ఓ ప్రైవేట్ కళాశాలలో చేర్పించారు. వారు ఒకటి తెలిస్తేమరొకటి జరిగినది. అపురూపంగా చూసుకుంటున్నా ఆ తల్లిదండ్రుల ఆశయాలను రోడ్డు ప్రమాదం రూపంలో చితిమి వేసింది. నార్కట్పల్లి పట్టణానికి చెందిన కొత్త యాదయ్య కుమారుడు శేఖర్ ( 21): ఢిల్లీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. దీపావళి కి స్వగృహానికి వచ్చి సోమవారం రాత్రి నార్కట్పల్లి శివారులోని అమ్మనబోలు రోడ్డు చౌరస్తా ప్రమాదంలో మృతి చెందారు . కన్నవారికి కడుపుకోత మిగిల్చాడు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మరో వ్యక్తి దుర్గం రిషికేష్ ప్రస్తుతం ఎల్బీనగర్ లోని కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఆయనకు డాక్టర్లు బ్రెయిన్ ఆపరేషన్ చేయాలని చెప్పారు. ఆపరేషన్ మరియు చికిత్స నిమిత్తం సుమారుగా 7 లక్షల రూపాయలు అవసరం ఉండడంతో , వారి కుటుంబ సభ్యుల వద్ద డబ్బులు లేకపోవడంతో మనసున్న మారాజులు ముందుకు వచ్చి తమ కుమారుని ఆదుకోవాలని, వివరాల కోసం ఫోన్ పే నెంబర్,6302481510 నగదు రూపంలో గాని, డబ్బుల రూపంలోనే సహాయం అందజేయాలని వారు కోరారు.

# జాతీయస్థాయి పిస్టల్ పోటీలకు పెద్దరావులపల్లి కుర్రాడు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):




మండలంలోని పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన కుర్రాడు తప్పెట పవన్ కుమార్ జాతీయస్థాయి పిస్టల్ పోటీలకు ఎంపికయ్యారు. కేరళ రాష్ట్రం త్రివేండ్రం రాజధానిలో అక్టోబర్ 11 నుండి 14 వరకు జరిగే 16వ సౌత్ జోన్ 10 మీటర్ ఎయిర్ పిస్టల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున పవన్ పాల్గొని యూత్ సబ్ యూత్ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ సందీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్ ఎంపిక పట్ల స్కూల్ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు, గ్రామస్తులు అభినందనలు తెలిపి మంచి పేరు ప్రఖ్యాతులు గడించాలని ఆకాంక్షించారు.

# రికార్డు స్థాయిలో కృష్ణమ్మ పరుగులు

**నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ 26 గేట్ల ద్వారా అధికంగా నీటి విడుదల**

**ప్రాజెక్ట్ నుంచి 1,465,టీఎంసీలు విడుదల**

**18 ఏళ్ల తర్వాత జులై నెలలో నీటి విడుదల**

**వచ్చేనెల వరకూ వర్షాలు కురిసే అవకాశం**

నాగార్జునసాగర్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):

నాగార్జునసాగర్ జలాశయానికి రికార్డు స్థాయికి ఈ ఏడాది కృష్ణమ్మ పరుగులు తీసింది.రెండు తెలుగు రాష్ట్రాలలో వర్షాకాలం సీజన్ ముందుగానే ప్రారంభం అయింది,జులై నెలలో ప్రారంభమైన అక్టోబర్ వరకు కొనసాగుతూనే ఉంది, ప్రతి ఏటా గోదావరి బీభత్సం సృష్టిస్తే.ఈ సారి అందుకు భిన్నంగా కృష్ణానది రికార్డు సాయికి చేరింది.గోదావరి వరద ప్రారంభం కాకముందే కృష్ణానది పరుగులు పెట్టింది కృష్ణా నది పరివాహక ప్రాంతాలలో ఎగువన కురిసిన వర్షాలు రాష్ట్రంలో నమోదైన వర్షపాతం తో కృష్ణ జలాశయాల్లో జలకల సంభవించింది,ఈ నేపథ్యంలో ఊహించని విధంగా ఈసారి కృష్ణా



పరివాహక ప్రాంతంలోని ప్రాజెక్టులు ముందు గానే కృష్ణమ్మ జలాశయాలకు పరుగులు తీసింది,గోదావరి పరిధిలోని ప్రాజెక్టుల కంటే ముందే గేట్లు తెరుచుకోవడం విశేషం.1984 తరువాత ఇదే రికార్డు ఫ్లడ్ కాగా కృష్ణమ్మకు ఇంత వరద రావడం రికార్డు అని అధికారులు చెబుతున్నారు.గతంలో 1984 లో 2వేల టీఎంసీలకు పైచిలుకు వరద వచ్చింది.అయితే ఈసారి జూలై నుంచి ఆగస్టు 16 వరకు 1,465,టీఎంసీల వరద నీరు జలాశయానికి చేరుకుంది అంతే కాకుండా మరో నెలరోజుల పాటు వర్షాలున్నాయని వాతావరణ శాఖ చెబు తుండడంతో వరద స్థాయి మరల పెరిగే అవకాశం ఉంది ఎప్పుడూ లేని విధంగా ఈసారి రాష్ట్రంలో మే నెలలోనే వర్షాలు ప్రారంభమయ్యాయి.అటు ఎగువన సైతంవర్షాలు పడి,కృష్ణమ్మకు వరద పోటెత్తింది,దాంతో కృష్ణా పరివాహక ప్రాంతంలోని ప్రాజెక్టులు జూలై నెల రాక ముందే నిండు కుండలా మారాయి.ఆగస్టు నెల ప్రారంభంలోనే గేట్లు తెరు చుకున్నాయి. వందలాది టీఎంసీల నీరు వృథాగా దిగువకు వెళ్లిపోయాయి.ఇంకా నెల రోజులు వర్షాలు కురిసే అవకా మున ఎపెన్నడూ లేని విధంగా ఈ సీజన్లో నీటి రాక నాగార్జున సాగర్ ప్రాజెక్టు శాలు ఉండడంతో ఇన్ ఫ్లో కొనసాగే అవకాశం ఉంది ప్రాజెక్టులు సేఫ్ ఈ సీజన్లో కృష్ణా పరివాహక ప్రాంతంలోని ప్రాజెక్టు లకు వరద భారీ స్థాయిలో రాగా ఎలాంటి ప్రమాదం సంభవించలేదు.శ్రీశైలం ప్రాజెక్టుకు అత్యధికంగా 6 లక్షల క్యూసెక్కులకు



పైగా ఇన్ ఫ్లో వచ్చింది ఈసారి కృష్ణా,గోదావరికి అనుకున్న స్థాయికంటే ఎక్కువ వరద కొనసాగుతుండడంతో విద్యుత్ ఉత్పత్తి సైతం అదే స్థాయిలో జరుగుతున్నది. కృష్ణానదిపై గల జూరాల,శ్రీశైలం,నాగార్జున సాగర్,పులిచింతల ప్రా జెక్టుల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతూనే ఉన్నది.అయితే ఏడాది వరద సీజన్‌లో దాదాపు 18 ఏళ్ల తర్వాత జూలైలోనే గేట్లను ఎత్తారు. అత్యధికంగా మొత్తం 26 గేట్లను ఈ ఏడాది అధికంగా నీటిని దిగువకు విడుదల చేశారు, అందులో భాగంగా ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల ద్వారా 11,13 టీఎంసీలు,తాగు సాగునీటి అవసరాల కోసం ఎడమ కాలువ ద్వారా 46 టీఎంసీలు,కుడి కాలువ ద్వారా 61 టీఎంసీలు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 245, టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు అధికారులు వెల్లడించారు ఈ ఏడాది పూర్తిస్థాయిలో,1,465 టీఎంసీల నీటిని దిగువకు విడుదలైనట్లు వెల్లడించారు.

# పశువుల సంచారంతో పట్టణ ప్రజల పరేషాన్

కోదాడ టౌన్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలో స్వేచ్ఛగా రహదారులపై సంచరిస్తున్న గోవులతో పట్టణ ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పశువులు పట్టణంలోని ప్రధాన రహదారి తో పాటు వీధుల్లో సైతం సంచరించడంతో పలువురు గాయాల పాలైన సంఘటనలు చోటు చేసుకున్న సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రోడ్డుపై స్వేచ్ఛగా విహరిస్తున్న పశువులు తమ ఆహార అన్వేషణలో భాగంగా రోడ్డు వెంట ఉన్న తోపుడుబండ్లపై పండ్లు కూరగాయలను తినేందుకు చేసిన ప్రయత్నంలో ఆయా బండ్ల యజమానుల చేతులలో దెబ్బలు తినవలసిన పరిస్థితి చోటుచేసుకుంది. వీటికి తోడు రోడ్ల వెంట వివిధ ఆహార పదార్థాల విక్రయితలు పండ్ల బండ్ల విక్రయితలు తమ వ్యర్థాలను రోడ్ల వెంట పోయడంతో వాటిని తినే క్రమంలో వచ్చే వారికి అడ్డుపడుతూ ఇబ్బందులు కలిగిస్తున్నాయి. కొన్నిసార్లు ప్రధాన రహదారిపైనే పశువులు విశ్వమించడంతో ద్విచక్ర వాహనదారులు



ప్రమాదాల బారిన పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ పశువులకు యజమానులు ఎవరన్నది కొందరికి మాత్రమే తెలవడంతో తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలి అర్థం కావటం లేదు. పట్టణంలోనే నివసిస్తూ తమ ఇళ్ల వద్ద సౌకర్యాలు లేకపోవడంతో పశువులను రోడ్లపైకి స్వేచ్ఛగా వదిలేసినారు. దీని తోడు ఆయా పశువులు తమ ఆహారాన్ని అవే సమకూర్చుకోవడంతో ఆర్థిక భారం తప్పిందని భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ పశువులు సంచారంతో పలువురుపాదచారులతో పాటు ద్విచక్ర వాహనదారులు కూడా ప్రమాదాలకు గురైనప్పటికీ అధికారులు ఈ పశువుల సంచారాన్ని నివారించడంలో నిర్లక్ష్యం వేయిస్తున్నారని పలువులు విమర్శిస్తున్నారు .రోడ్లపై స్వేచ్ఛగా సంచరించేఈ పశువులను పట్టణంలోని పశువుల సంతలోనిలిపి సంబంధిత యజమాలను విచారించి వారికి అందించి మరో మారు స్వేచ్ఛగా వాటిని తిరగకుండా చూడాలని పలువులు మున్సిపల్ అధికారులను పట్టణ పోలీసులను కోరుతున్నారు. సదరు పశువులను తీసుకునేందుకు ఎవరు ముందుకు రానీ పక్షాన పశువులను సమీపంలోని గోశాలకు తరలించాలని గో ప్రియులు కోరుతున్నారు.

# కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మి గిట్టుబాటు ధరను పొందాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన చైర్మన్ దామోదర్ రెడ్డి

చౌటుప్పల్, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి ):

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యమును ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్మి గిట్టుబాటు ధరను పొందాలని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి తెలిపారు. మండలంలోని నక్కలగూడెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను బుధవారం సంఘం చైర్మన్ దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని శుభ్రపరచుకొని రాళ్లు, మట్టి పెడ్డలు లేకుండా చూసుకోవాలని, తేమశాతం 17 లోపు వచ్చేటట్టు తమ ధాన్యాన్ని ఎండ బెట్టుకోవాలన్నారు. అనుకోకుండా వర్షాలు కురుస్తున్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మార్కెట్ కు తీసుకువచ్చిన ధాన్యంపై కవర్లు కప్పుకోవాలని, ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389 లు, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 లు మద్దతు ధర ప్రభుత్వము చెల్లిస్తున్నట్లుగా తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మాట్లాడుతూ రైతులు తాము వేసుకున్న పంటలకు సంబంధించిన వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి నమోదు చేయించుకోవాలని, తమ ఆధార్





కార్డులకు ఫోన్ నెంబర్లను లింక్ చేయించుకోవాలని ఏవో నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సౌమ్య, సంఘం డైరెక్టర్ దుర్గ కృష్ణ, సంఘం కార్యదర్శి వై రమేష్, రైతులు యాస అశోక్ రెడ్డి, యాస బుచ్చిరెడ్డి, జి జంగయ్య, శ్రీశైలం, సిబ్బంది డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ

అనంతగిరి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలో తెలంగాణా శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు బుధవారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పదహారవ (16) రోజు సుమారుగా 550 మందికి పైగా స్వాములు భిక్ష స్వీకరించినారు. బుధవారం అన్న ప్రసాద వితరణకు దాతలుగా వెంకట్రాంపురం అయ్యప్ప మాలదారుల బృందం వ్యవహరించినారు.ఈ కార్యక్రమం లో కొండపల్లి వాసు గురుస్వామి, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, నరసింహారావు, కత్రం బాపూజీరెడ్డి, గొళ్ల పున్నయ్య, యరసాని రవి,ఈదుల యాదగిరి, గాదం శ్రీను తోకల మహేష్ , స్వాములు తదితరులు పాల్గొన్నారు



# ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

అనంతగిరి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):

మండల పరిధిలోని పలుగ్రామాల్లో ఐకేపీ ద్వారా ఎర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ హిమబిందు,ఎంపీడీఓ హరిసింగ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ, సొసైటీ ల ద్వారా సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ధాన్యంలో తేమశాతం 17 కి మించకుండా ఉండాలని,బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలని, తూకం వేసి ఆన్లైన్ లో అప్లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు. ఎ గ్రేడ్ మద్దతు ధర 2389 రూపాయలు, సాధారణ రకం 2369 రూపాయలు, సన్నరకం ధాన్యంకు అదనంగా బోనస్ 500 రూపాయలు ఇస్తారని తహసీల్దార్,ఎంపీడీఓలు తెలిపారు. అనంతరం ముసుకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల అభ్యున్నతికి పాటు పడుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో అందె సతీష్, ఏటఎం సౌజన్య,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,నాయకులు బుర్ర పుల్లారెడ్డి,గునుకుల గోపాల్ రెడ్డి,భానోత్ బాబునాయక్,డేగ కొండయ్య,రాఘవ రెడ్డి,అనిల్ రెడ్డి, వేనేపల్లి చిన్న వెంకటయ్య, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం అంటే ఇదేకదా.!

### గుంతలో పడ్డ కుక్క పిల్లల్ని కాపాడిన రెవిన్యూ అధికారి ప్రసాద్

అనంతగిరి ,అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి)బీ

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో సాటి మనుషులే కష్టాల్లో ఉన్నారంటే పట్టించుకోని ఈ రోజుల్లో ఆ అధికారి చేసిన పని చూస్తే



మానవత్వం ఇంకా బతికే ఉంది అనిపిస్తోంది.తమ కళ్ల ముందు ప్రమాదంలో చిక్కుక్కున్న జీవుల ప్రాణాలు కాపాడారు ఆ అధికారి.ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కుక్క కాటుకు ప్రాణాలు కోల్పోతున్నారని,గాయాలపాలవుతున్నారని తరచుగా వార్తలు వింటున్నాం.కానీ ఆ కుక్కల పట్లనే ఈ అధికారి తమ మానవత్వం చాటాడు.తనకు ఎమైనా హాని చేస్తుందేమోనని భయపడకుండా ఆ మూగజంతువులను రక్షించాడు.వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రంలో తహసిల్దార్,ఎంపీడీవో కార్యాలయాలు నూతనంగా నిర్మిస్తున్న క్రమంలో పిల్లర్ల కోసం గుంతలు తీశారు.అటువైపుగా వెళ్ళిన రెండు కుక్క పిల్లలు గుంతలో పడిపోయాయి.అది గమనించిన రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్ మానవత్వం చాటి గుంతలోకి దిగి కుక్క పిల్లల్ని కాపాడి బయటకు తీసుకు వచ్చారు.అధికారి చేసిన సాహసాన్ని స్థానికులు మెచ్చుకుంటున్నారు.మూగజీవాల పట్ల ఆయనకు ఉన్న ప్రేమను అందరూ అభినందించారు.

# నందివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

– మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి – కష్టపడి చదివి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి





**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 22. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం,నందివాడ గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం సందర్శించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులు వంద శాతం ఉ త్తీర్ణత అయ్యేలా సన్నద్ధం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు . అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేలా చూడాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి చదువులో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు 10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని సిలబస్ ఎంత వరకు పూర్తయిందని, తదితర ప్రధానో పాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతి విద్యార్థుల చేత బోర్డు పై ఉన్న పదాలను చదివించారు. విద్యార్థులు అందరూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు అనంతరం ఎండిఎం (మధ్యాహ్న భోజనం) ను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనీ, నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి ఆహారం అందించాలని, వంట చేసేటప్పుడు,వడ్డించేటప్పుడు శుభ్రత పాటించాలని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అదే విధంగా స్లాబ్ పై పేరుకుపోయిన చెత్త ను ఎప్పటికప్పుడు సానిటేషన్ వర్కర్ చే శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిఇఓ రాజు, ఎంఈఓ రామస్వా, తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీ ఓ సవిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసే వారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తక్కువ

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 22. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న మంజుల కు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అన్నెబోయిన ప్రశాంత్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం పట్ల అవగాహనను పెంపొందించుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేల ప్రకారం రక్తదానం చేసే వారికి గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలియజేయడం జరిగిందని రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడమే కాకుండా మన ప్రాణాలను కూడా కాపాడుకోవచ్చునని అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు,రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతకు అభినందనలు తెలియజేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ కిట్ల వితరణ!



**బీర్కూర్ అక్టోబర్ 22( ప్రజాజ్యోతి)** బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీర్కూర్ నుండి శబరిమలకు సుమారుగా 1400 కిలోమీటర్ల దూరంలో గల అయ్యప్పస్వామి దర్శనం కోసం కేరళలో గల శబరిమల కి మహాపాదయాత్రగా వెళుతున్నా అయ్యప్ప మాలధారణ స్వాముల కు ఇమ్యూనిటి కొరకు మరియు నొప్పుల కొరకు మరియు ఆరోగ్యం జాగ్రత్తగా ఉండాలని మెడికల్ కిట్లు వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాల్లో అయ్యప్ప స్వాముల గురుస్వామి సుధాకర్ యాదవ్ గురుస్వామి తో పాటు లయన్స్ అధ్యక్షులు సితలె రమేష్ , ట్రిజరర్ మేకల గాలయ్య, జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్ సెట్ , సీనియర్ లయన్స్ సేవాకులు మేకల విఠల్ ,వీరయ్య సెట్ అయ్యప్ప స్వాములు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి ఉంటుంది

– జపాన్ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి





**ఎల్లారెడ్డి, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలో నిర్మించిన శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా, భక్తునిగా తన వంతు కృషి చేస్తానని జపాన్ శాస్త్రవేత్త, బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ పైడి ఎల్లారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన అయ్యప్ప ఆలయానికి మరుగుదొడ్లు, బాత్ రూమ్ ల నిర్మాణానికి భూమి పూజ చేసి, మొదటి విడతగా రూ.50 వేలు ఆలయ కమిటీ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కు అందజేశారు. అన్నదానం కార్యక్రమానికి కూడా తన తోడ్పాటు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆనంతరం అయన అయ్యప్ప ఆలయంలో ప్రతీ బుధవారం జరిగే అన్నప్రసదా వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామికి అన్నప్రసాదం ఆలయ పూజారి శ్రీనివాస్ రావుతో పెట్టించి పూజలు చేసి, స్వయంగా భక్తులకు ఆయనే వడించారు. అనంతరం అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాథ్, ప్రతినిధులు గురుస్వామి చంద్రం, ఆకుల కిష్టయ్య, పప్పు వెంకటేశం, ప్యాలల రాములు, నవీన్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు, బీజేపీ సీనియర్ నేతలు దేవేందర్, బాలకిషన్, రాజేశ్వర్, కాశినాథ్, ప్రసాద్, అల్లం పండరి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# యూత్ ఫోర్స్ అధ్యక్షుడుగా కమ్మరి విజయ్ ఎన్నిక



**రాజంపేట అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు రాజంపేట మండల కాంగ్రెస్ కార్యాలయం ఆర్గొండ గ్రామంలో మదన్ మోహన్ యూత్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ మదన్ మోహన్ యూత్ ఫోర్స్ అధ్యక్షుడు సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో రాజంపేట మండల మదన్ మోహన్ యూత్ ఫోర్స్ అధ్యక్షుడిగా కమ్మరి విజయ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ నాయక్ మాట్లాడుతూ %–% నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మదన్ మోహన్ యూత్ ఫోర్స్ కమిటీలను బలోపేతం చేయాలని, ఇంకా కమిటీలు లేని గ్రామాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆశయాలు, ప్రజా సేవ సిద్ధాంతాలను యువతలో విస్తరించాలన్నారు. యువతను సమీకరించి సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మండల మరియు నియోజకవర్గ సమన్వయ కమిటీలు ఏర్పడి క్రమబద్ధంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ అధ్యక్షుడు ఎర్ర ప్రణీత్ రెడ్డి, యువ కాంగ్రెస్ అధ్యక్షుడు సల్మాన్, మండల ఉపాధ్యక్షుడు సరిలాల్, ప్రధాన కార్యదర్శి బాలరాజ్, సీనియర్ నాయకులు శ్యామయ్య, వినోద్, మదన్, శివయ్య, సహాదేవ్, యాదగిరి, షేర్ సింగ్, చౌదరి రాజు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుణాలపై అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ అధికారులు



**సదాశివనగర్ అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంక్ మేనేజర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆటోలపై బ్యాంక్ కల్పిస్తున్న సదుపాయాలపై ఆటోలకు స్టిక్కర్లు వేసి అవగాహన కల్పించారు. గృహ నిర్మాణలపై బ్యాంక్ అందజేస్తున్న తక్కువ వడ్డీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలకు అత్యధిక తక్కువ వడ్డీ రేటు అందిస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అన్నారు. బంగారు అభరణాలపై సైతం తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అడ్లూరు ఎల్లారెడ్డి బ్రాంచ్ నందు సంప్రదించాలన్నారు.

# కొనుగోలు కేంద్రంను పరిశీలించిన రాష్ట్రం మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ!





**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)** బాన్స్వాడ మార్కెట్ కమిటీ లో దాన్యం కొనుగోలు కేంద్రం ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మి సందర్శించా రు. అమేతో పాటు కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ , సబ్ కలెక్టర్ మేడం , జిల్లా డిఆర్డిఓ సురేందర్ , జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి , జిల్లా కో–ఆపరేటివ్ అధికారి రామ్మోహన్ , జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు , డిఎం సివిల్ సప్లై శ్రీకాంత్ ,బాన్సువాడ పిఎసిఎస్ చైర్మన్ ,ఏఎంసీ చైర్మన్ , రైతులు, వివిధ సొసైటీల సెక్రటరీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ ధాన్యం కొలువుల కేంద్రంలో గల సమస్యల గురించి రైతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు, ఈ కేంద్రంలో కావలసిన తేమయంత్రాలను ప్యాడి క్లీనర్ లను సరఫరా చేస్తామని తెలియజేశారు, రైతులకు ఎక్కడ కూడా ఇబ్బందులు జరగకూడదని లక్ష్మి సూచనలు చేశారు . రైతులకు ప్రస్తుతం సరఫరా చేసిన ధాన్యం ఆరబెట్టడానికి డ్రైయర్లు చాలా చిన్నగా ఉన్నాయని ఎక్కువ ధాన్యం ఆరబెట్టడానికి పెద్ద డ్రైయర్లను సరఫరా చేయవలసిందిగా కోరారు ఈ విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని లక్ష్మి తెలియజేసారు.

# పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం









**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 22 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం చిన్న వాల్గోట్ గ్రామంలో పిఎసిఎస్, ఐకెపి, పెద్ద వాల్గోట్ గ్రామంలో ఐకెపి, సర్పల్లి తండాలో పిఎసిఎస్, మైలారం గ్రామంలో ఐకెపి, పోత్నూర్ గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ చెల్లెం గంగాధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాకారం రవి, ఐకెపి ఎపిఎం సువర్ణ, మండల తాసిల్దార్ రవీందర్ రావు ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్, రూరల్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బుదవారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. రైతులు దళారుల నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.సన్నరకం గ్రేడ్%–ూ%కు క్వింటాల్‌కు 2389, కామన్ ధాన్యానికి 2369 మద్దతు ధరను ప్రభుత్వం నిర్దేశించిందని చెప్పారు. ఐకెపి కి సిరికొండ మండలంలో 23 సెంటర్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తహసిల్దార్ తెలిపారు. ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని, ప్రైవేటు వ్యాపారులకు ధాన్యాన్ని అమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రవీందర్ రావు, ఐకెపి ఎపిఎం సువర్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాకారం రవి, ఐకెపి సిసి సత్యానంద్, డిసిసి నాయకుడు గొల్ల ఎర్రన్న, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు జాగిరపు నర్సారెడ్డి, రొండ్ల గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సారెడ్డి, బడాల మైపాల్, దుబాయ్ గంగారెడ్డి, సురేందర్ రెడ్డి, నర్సింగ్, సంతోష్, సాగర్ రెడ్డి, లియాకత్ అలీ, దేగం సాయన్న, రాజేశ్వర్, ప్రవీణ్, సాయారెడ్డి , తిరుపతి, శ్యామ్,మహిళలు కాంత, సుమలత,వనజ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు తొందరగా పూర్తి చేయాలి



**కమ్మర్‌పల్లి అక్టోబర్ 22,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూర్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులతో మోటివేషన్ సమావేశం ఎంపీడీఓ శ్రీనివాస్ ఏర్పాటు చేశారు. ఇందులో మార్కౌట్ ఇవ్వని వాళ్లు తొందరగా మార్కోవుటు చేయించుకోగలర నీ, మార్కౌట్ పూర్తి అయిన వాళ్లు వెంటనే పనులు వేగంగా పూర్తి చేసి కంప్లీట్ చేయగలరని అయన కోరారు. ఇట్టి మోటివేషన్ సమావేశంలో ఎఈ,రాకేష్ పంచాయతీ కార్యదర్శి, సౌందర్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.

# కోనాపూర్ పాఠశాలకు స్వచ్ఛ హరిత విద్యాలయ 5 స్టార్ రేటింగ్






**కమ్మర్‌పల్లి అక్టోబర్ 22,ప్రజా జ్యోతి** కమ్మర్ పల్లి మండలం మండలం కోనాపూర్ పాఠశాల స్వచ్ఛ హరిత విద్యాలయ 5 స్టార్ రేటింగ్ కు ఎంపిక అయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చౌడారపు రాంప్రసాద్ తెలిపారు. సురక్షితమైన తాగునీరు, వాన నీటి సంరక్షణ పథకం, మరుగుదొడ్లు, పరిశుభ్రత వినియోగం, భోజన పథకం నిర్వహణలో పరిశుభ్రత పాటించడం, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు , పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు, పాఠశాల ఎకో క్లబ్ ఏర్పాటు, కంపోస్ట్ ఎరువు తయారీ మొదలైన అంశాలను పరిగణన లోకి తీసుకొని ఆన్లైన్ ప్రశ్నావళి ద్వారా ఎంపిక చేశారు. 125 మార్కుల కు గాను కోనాపూర్ పాఠశాలకు 115 మార్కులు రావడంతో 5స్టార్ రేటింగ్ కు ఎంపికైంది. ఉపాధ్యాయులందరి సమిష్టి కృషి వల్ల 5 స్టార్ రావడం జరిగిందని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి





**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్ 22:** ఇందల్వాయి మండల కేంద్రంలోని వెంగల్ పాడ్, పార్టీ తండా గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి, ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తుందని, నిజామాబాద్ జిల్లాలో గత ధాన్యం కొనుగోలు ఐకెపి ఆధ్వర్యంలో 100 సెంటర్ ఇస్తే, ప్రస్తుతం 200 ధాన్యం కొనుగోలు ఐకెపి కేంద్రాలకు అప్పజెప్పిందని అన్నారు. గత ధాన్యం కొనుగోలు ఐకెపి మహిళలకు కోటి రూపాయల లాభం వచ్చిందని అన్నారు, 200 ఐకెపి సెంటర్ల వల్ల ఐకెపి మహిళలకు సుమారు రెండు కోట్ల లాభం వస్తుందని అంచనా వేశారు. సిఎం రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారని అన్నారు. రైతులు ఇచ్చిన ధాన్యానికి రసీదు కచ్చితంగా ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఎటువంటి అవకతవకలు జరగకూడదని ఐకెపి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి మా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి గౌడ్, చింతల కిషన్, ఎల్ఐసి గంగాధర్. కిషన్ లింగాపూర్ సంతోష్ రెడ్డి, రాయసింగ్, పరశురాం నాయక్, ఐకెపి ఏటీఎం సునీత. సీసీ ఉదయ్. సీసీ రుణంద్ర లౌ డియా రేనా లౌడియా అరుణ. లౌడియా శ్రీనివాస్. తాండ నాయక్ రెడ్యా. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాంధారి కిషన్ నాయక్ మేఘా నాయక్. గ్రామ ప్రజలు ఆరెపల్లి దశరథ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మోర్తాడ్‌లో ఘనంగా కొమరం భీం 125వ జయంతి



**మోర్తాడ్ అక్టోబర్ 22( ప్రజా జ్యోతి)** డిఎస్ఎస్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబాపూల విగ్రహం వద్ద కొమరం భీమ్ 125వ జయంతి బుధవారం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఆదివాసుల మీద జరుగుతున్న అన్యాయాన్ని ఆన్లన్లో ఎదిరించి నీట్ గా వాడిన ఆదివాసి పోరాట యోధుడుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ అధ్యక్షులు పాలెం రాజారాం ఉపాధ్యక్షులు కాశీరాం బాలాజీ మరియు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అంగూలిమాల ప్రజాక్షకులు మామిడి రాజు బీసీ సంఘం నాయకులు దసరా పాల్గొన్నారు.

# పత్రిక సోదరుడికి జన్మదిన శుభాకాంక్షలు



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 22** ఇందల్వాయి మండల కేంద్రం కు చెందిన పత్రిక విలేకర్ శ్రీపతి జలంధర్ పుట్టినరోజు సందర్భంగా ఇందల్వాయి మండలం పత్రిక సోదరులు పుట్టినరోజులు పురస్కరించుకొని శ్రీపతి జితేందర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.దఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పత్రిక సోదరులు పూజం రవికుమార్,పాశం చిన్న నర్సింలు ,జెగ్గ రాములు, మెండే అశోక్, దేగం పోచయ్య , తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ డ్రగ్స్ తయారు చేస్తే కఠిన చర్యలు

– నార్కోటిక్ డక్స్ తయారు వివరాలు అందించండి

**సంగారెడ్డి, అక్టోబర్ 21, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:-** జిల్లాలో ఏదైనా ప్రాంతాల్లో కానీ, ఇళ్లలో కానీ , ఫ్యాక్టరీలలో కానీ నార్కోటిక్ డ్రగ్స్ , సైకోట్రాఫిక్ సబ్ స్టెన్సిస్ వంటి డ్రగ్స్ తయారీ కార్యకలాపాలు ఉంటే జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టరుకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఔషధ నియంత్రణ శాఖ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ పి రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం ఇవ్వడానికి టోల్ ఫ్రీ నెంబర్ 18005996969 తో పాటు, డ్రగ్ ఇన్స్పెక్టర్ కు సమాచారం అందించాలని ఆయన సూచించారు. మీ ఏరియాలో ఎవరైనా వ్యక్తులు డ్రగ్స్ విక్రయాలు చేస్తూ అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే సమాచారం అందించాలని వివరించారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఇలాంటి చెట్ట విరుద్ధమైన కార్య కలాపాలను గుర్తిస్తే నకిలీ, నాణ్యత లేని మందులను మార్కెట్లోకి రాకుండా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన
# మెదక్ మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి





**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 22 :** మెదక్ మండల పరిధిలోని పేరూర్ గ్రామానికి చెందిన చింతకింది. అంజమ్మ మృతి చెందగా ఆమె అంత్రక్రియలు మంగళవారం గ్రామ శివారులో మంజీరా నది ఒడ్డున వైకుంఠ దామంలో నిర్వహించారు. అనంతరం కులస్తులు అందరూ కలిసి మంజీరా నదిలో స్నానానికి వెళ్లగా చింతకింది శ్రీకృష్ణ కాలుజారి నీటిలో మునిగిపోయాడు,అతడిని కాపాడడానికి చింతకింది.బీరయ్య మంజీరా నదిలోకి దిగాడు. అతను కూడా నీటిలో మునిగి ఇద్దరు గల్లంతయ్యి మృతి చెందారు.ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి బుధవారం మెదక్ జిల్లా ఆసుపత్రికి చేరుకొని మార్చురీలో ఉన్న మృతదేహాలను పరిశీలించారు.అనంతరం ఇరు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చి మనో ధైర్యాన్నిహొతెలిపారు.రెండు కుటుంబాలకు రూ 5000/- చొప్పున రూ.10000/- ఆర్థిక సహాయం అందజేశారు. అంత్రక్రియలకు హాజరై స్నానాలు చేస్తుండగా ఈ సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు.వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు ఏం అంజ గౌడ్, నాయకులు జయరాం రెడ్డి, కిష్టయ్య, రాము, యాద గౌడ్, యాదగిరి, శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం
# ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి




**కల్హే ర్. 22. అక్టోబర్ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం లోని మహదేవ్ పల్లి గ్రామంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు గౌరవనీయులైన మ్మెల్యే నార్యాయంఖేడ్ పి. డాక్టర్ సంజీవ రెడ్డి తో పాల్గొనండి. డాక్టర్ పి సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతుల పండించిన అమూల్యమైన రతనాలసీమకు అనుసందమైన తమ పంటలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యవంతమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్మాలని దళారులకు ఇవ్వకూడదని. ఎవరైనా లారీ డ్రైవర్లు గాని ఇతరులు గాని డబ్బులు అడిగినచో వెనువెంటనే పై అధికారులకు స్థానిక ఎంపీడీవోకు లేక తమరికి ఫిర్యాదు చేయగలరని.. రైతులు సమన్వయంతో సద్భావంతో ఒక క్యూ పద్ధతిలో రోజుకి కొంతమందికి టోకెన్లు ఇచ్చుకుంటూ దశలవారీగా తమ పంటలను వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో దూకం వేయడానికి పూర్తి సహాయ సహకారాలు అందించగలరని రైతులకు మరియు సహకరిస్తున్న వైకెపీ సిబ్బంది సహకరించాలని తెలిపారు. ఎంపీడీఓ. రమేష్ బాబు. కల్హేర్, ఏవో. శాంత ఏపీఎం, సీసీ ఐకేపీ అధికారుల వరి ధాన్యం కొనుగోలను ప్రారంభించడం జరిగింది సమక్షంలో వరి ధాన్యం కొనుగోలను ప్రారంభించడం జరిగింది స్థానిక నాయకులు. యువ నాయకుడు మల్డొడ్డి తుకారాం. నాగధర్ యువ నాయకుడు కొమ్ముల పోచయ్య. సున్నంనాగయ్య. స్థానిక నాయకులు ప్రజలు రైతులు కల్హేర్ మండలం చెందిన నాయకులు ప్రజలు అందరూ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా
# రాగి జావా, నోట్ పుస్తకాల పంపిణీ




**అల్లాదుర్గం అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా అల్పాహారంలో భాగంగా రాగి జావా అందించే కార్యక్రమాన్ని కళాశాలలో బుధవారం ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య తన సొంత ఖర్చులతో విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో భాగంగా రాగి జావా ఓట్స్ ,బార్లి జావా, మక్కా గట్క, జొన్న గట్కా, వంటి ఉప ఆహార పదార్థాలను తన స్వంత కర్చులతో అందిస్తానని తెలిపారు, విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు హాజరై బాగా చదువుకోవాలని వారి ఆకలి కొంత తీర్చాలని ఉద్దేశంతో తన వంతు సహకారం అందిస్తున్నానని ప్రిన్సిపాల్ తెలియజేశారు.ముఖ్యఅతిథులు గా లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అల్లాదుర్గం శాఖ చైర్మన్ బ్రహ్మం, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు పవిత్ర లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహారెడ్డి, శ్యామ్ రావు శివకుమార్, రవీందర్, ప్రవీణ్ కుమార్, సిబ్బంది జ్ఞానేశ్వర్, అహ్మద్, తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్‌ను కలిసిన బి స్మాట్ ప్రతినిధులు

**సిద్దిపేట, అక్టోబర్22,(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ గా ఇటీవల నియమితులైన విజయ్ కుమార్ ను బిస్మాట్ (బడ్జెట్ స్కూల్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ)స్టేట్ జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా, విద్యాసంస్థల యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారన్నారు. సిద్దిపేటలోని ట్రాఫిక్ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, విద్యార్థులకు సమాజం పట్ల బాధ్యతలను తెలియజేసే విధంగా బోధించాలని కోరారన్నారు. ఈ కార్యక్రమంలో బి స్మాట్ ప్రతినిధులు మొహమ్మద్ సికిందర్, వెంకటేష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఇందిరామిల్లు ఎక్కడ..?

- మనోహరాబాద్ మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇల్లు ఎన్ని ఏ గ్రామానికి ఏర్పాటు చేశారు
- కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇల్లు సభ్యుల అనుచరులకే ఇల్లు వచ్చాయని ప్రజల ఆరోపణలు
- ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఎవరు ఎన్నుకున్నారు ప్రజలకు తెలియకుండా ఎన్నుకోవడం ఏందీ ప్రభుత్వ నిర్లక్ష్యమా లేక కమిటీ సభ్యుల జబ్బర్దస్త్
- కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులదే పై చేయి కమిటీ సభ్యులు అనుకున్నా వారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు



**మనోహరాబాద్, అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో అసలైన నిరుపేదలకు ఇల్లు దక్కలేవని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తన అనుచరులకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని నిరుపేద ప్రజలు ఇటు ప్రభుత్వంపై ఆటో కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులపై మండిపడుతున్నారు. కాంగ్రెస్ తరపున ఎవరు పోటీ చేసిన కొండాపూర్ గ్రామ నిరుపేద ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెబుతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సంస్థలో సర్పంచ్ కి పోటీ చేసే వ్యక్తికి తగిన బుద్ధి తప్పదని నిరుపేద ప్రజలు మీడియాతో వాక్యానించారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏక వచనంతో తన అనుచరులకు ఇందిరమ్మ ఇల్లు అమలు చేయడం వెనక గ్రామములో కాంగ్రెస్పై మెల్ల మెల్లగా పట్టువీడుతుందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండలంలోనే కాక కొండాపూర్ గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయో గ్రామస్తుల సభ ఏర్పాటు చేసి నిరుపేదలైన పేర్లు తో ఇందిరమ్మ లిస్టు బయట పెట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇందిరమ్మ కమిటీ పేరుతో కొండాపూర్ గ్రామంలో రాజకీయం చేస్తానంటే వారికి తగిన బుద్ధి చెబుతామని పలువురు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా గజ్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అయిన కెసిఆర్, కోటాలో గ్రామానికి ఐదు ఇల్లు చొప్పున ఇస్తామని చెప్పి ఎమ్మెల్యే కోట ఇల్లు కూడా మర్చిపోయారని ఇటు బిఆర్ఎస్ పై అటు కాంగ్రెస్పై గ్రామస్తులు మండిపడుతున్నారు. మారుమూల గ్రామాన్ని తీర్చిదిద్ది అభివృద్ధి చేసే ఆలోచన లేని వాళ్ళు పరిశ్రమలపై దృష్టి సాధించి సర్పంచ్ ఎన్నికల గెలవాలని కృషితో పనిచేస్తున్నారే తప్ప ఇల్లు గడుస్తున్న ఎందుకు గ్రామం అభివృద్ధి కావడం లేదని ఎన్నికల వస్తే పోటీ చేసే నాయకుల ముఖం చాటేసి గ్రామానికి రాకపోవడం మరొక విశేషం అని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా ఓటు వేయాలనుకుంటే సర్పంచిని ఎన్నుకోవాలని మీ దృష్టిలో ఉంటే నిరుపేద ప్రజలారా ఆలోచించి ఓటు వేయండి నిరుపేదలైన మీకు ఇందిరమ్మ ఇల్లు ఎందుకు రాలేవు మరొక్కసారి ఆలోచించి ఓటు వేసే ముందు గుర్తు చేసుకోండి అని పలువురు సూచిస్తున్నారు. స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు నిరుపేదలైన మీరు గ్రామంలో ఉన్నవారు మాకు ఇందిరమ్మ ఇల్లు ఎందుకు రాలేవని ఆలోచించి ఓటు వేయండి అని గ్రామస్తులు కోరుతున్నారు.

# వైభవంగా రేణుకా మాతా అభిషేకం




**కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 22 :** ఆది శక్తి పరాశక్తి అయినా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని ఆలయ అర్చకులు శ్రీ నాగరాజు శర్మ తెలిపారు. అమ్మను నమ్ము కుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ పంచమ వార్షికోత్సవము అనంతరం 23 వ మంగళవారం పురస్కరించుకొని బుధవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం సభ్యులచే శ్రీ రేణుక ఎల్లమ్మ కు అర్చన అభిషేక, అలంకరణ, కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించగా నాగరాజు శర్మ వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సం ఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, శివ కుమార్ గౌడ్,రామాగౌడ్, వడ్ల ప్రభాకర్,కిరణ్ గౌడ్, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల విధులపై విద్యార్థులకు అవగాహన




**వెల్దుర్తి ప్రజాజ్యోతి అక్టోబర్ 22** వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులు పాల్గొని విద్యార్థులకు పోలీస్ శాఖ విధులు, పని విధానాలు, పోలీస్ రికార్డుల నిర్వహణ గురించి వివరంగా తెలియజేశారు. ఇందులో భాగంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ.. ఓపెన్ హౌస్" లాంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుందని, "ఓపెన్ హౌస్" పోలీస్ శాఖ వినియోగించే పరికరాల ప్రద ర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తమ విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, వివిధ పరికరాలు వాటి పనితీరు, సాంకేతిక సాధనలను గు రించి, వేలిముద్రలు సేకరించు పరికరాలు వాటి ఉపయో గాల గురించి సంబంధిత అధికారులు విద్యార్థులకు వివరించారు. పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, పరికరాలు, బాధ్యతలు, శాంతిభద్ర నిర్వహణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఈ కార్యక్రమం దోహద పడుతుందన్నారు.అలాగే పోలీస్ శాఖలో సబ్‌ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోం గార్డ్‌ల బాధ్యతలు, కర్తవ్యాలు ఎలా ఉంటాయో విద్యార్థులకు వివరించారు. నేరాల రకాలు, వాటి దర్యాప్తు విధానం, పోలీస్ స్టేషన్‌లో జరిగే పనితీరును విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు తో పాటు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిన ఓపెన్ హౌస్





**సిద్దిపేట, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి):** పోలీసులు ఎలా పనిచేస్తారో, చట్టం ఎలా అమలవుతుందో తెలుసుకోవాలనుకునే ఆసక్తి కలిగిన విద్యార్థులకు సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ బుధవారం ఓపెన్ హౌస్ రూపంలో ప్రత్యక్ష అనుభవాన్ని అందించింది.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఫ్లాగ్ డే కార్యక్రమంలో భాగంగా ఈ ఓపెన్ హౌస్ నిర్వహించగా, సుమారు 200మంది ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు నేతృత్వంలో విద్యార్థులు స్టేషన్‌లోని ప్రతి విభాగాన్ని సందర్శించారు. కేసులు ఎలా నమోదవుతాయి, నేరస్తులను ఎలా గుర్తిస్తారు, ప్రజల రక్షణ కోసం పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న విషయాలను ప్రత్యక్షంగా చూపించారు.విద్యార్థులకు మహిళల, పిల్లల రక్షణ చట్టాలు, ట్రాఫిక్ భద్రతా నిబంధనలు, సైబర్ నేరాల నివారణ, గంజాయి, డ్రగ్స్ దుష్ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.స్టేషన్‌లోని సీసీ కెమెరా సిస్టమ్, డయల్ 100, బ్లూ కోర్ట్స్ పహారా, పెట్రో కార్ సర్వీస్ వంటి ఆధునిక సదుపాయాలను కూడా చూపించారు.పోలీసులు వినియోగిస్తున్న టెక్నాలజీ, ముఖ్యంగా సీఈఆర్ ద్వారా ఫోన్ డేటా రికవరీ, విహెచ్ఎఫ్ కమ్యూనికేషన్ సిస్టమ్ లాంటి పరికరాల పనితీరును విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు.ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ పోలీసులు కేవలం నేరస్థులను పట్టుకోవడమే కాదు, సమాజంలో శాంతి, భద్రత కోసం నిరంతరం కృషి చేస్తారన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని దగ్గరగా తెలుసుకోవడం సంతోషకరమన్నారు.

## అమర పోలీసు వీరుల
# త్యాగాలు స్ఫూర్తిదాయకం

– పోలీస్ కమిషనర్

కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం

– అడిషనల్ డీసీపీ కుషాల్కర్




**సిద్ధిపేట , అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి) :** అమరులైన పోలీసు వీరుల త్యాగాలు మనందరికీ స్ఫూర్తిదాయకమని , వారి ధైర్యసాహసాల ఫలితంగానే ఈరోజు మనం స్వేచ్ఛగా, భద్రంగా జీవిస్తున్నామని అడిషనల్ డీసీపీ కుషాల్కర్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా, పోలీస్ కమిషనర్ ఎస్.యం. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ చట్టాల ప్రాముఖ్యత, సీసీ కెమెరాల వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా చర్యలు, సైబర్ నేరాల నివారణ వంటి అంశాలపై వివరించారు. డాగ్ స్క్వాడ్, ఫింగర్‌ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, షీ టీమ్, భరోసా సెంటర్, క్లూస్ టీమ్, కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరా నెట్‌వర్క్ వంటి విభాగాలను విద్యార్థులు ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ చట్టాల ప్రాముఖ్యత, సీసీ కెమెరాల వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా చర్యలు, సైబర్ నేరాల నివారణ వంటి అంశాలపై వివరించారు. డాగ్ స్క్వాడ్, ఫింగర్‌ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, షీ టీమ్, భరోసా సెంటర్, క్లూస్ టీమ్, కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరా నెట్‌వర్క్ వంటి విభాగాలను విద్యార్థులు ప్రత్యక్షంగా సందర్శించారు. పోలీసులు ఏర్పాటు చేసిన స్టాల్స్లో బీడీ టీమ్, ఫింగర్‌ప్రింట్, షీ టీమ్, భరోసా, ట్రాఫిక్, సైబర్ క్రైమ్, డాగ్ స్క్వాడ్ తదితర విభాగాలు పాల్గొని విద్యార్థులకు ప్రదర్శనలు ఇచ్చాయి. విద్యార్థులు ఆయుధాలు, పరికరాల గురించి ఆసక్తిగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాలపై అవగాహన వీడియోలు ప్రదర్శించారు. రోడ్డు నమూనా డయాగ్రామ్ ద్వారా హెల్మెట్ లేకుండా, తప్పు దారిలో ప్రయాణించడం వల్ల కలిగే ప్రమాదాలను చూపించారు.భరోసా సెంటర్ ద్వారా మహిళల, బాలికల రక్షణ సేవలు, గంజాయి,డ్రగ్స్ మత్తు పదార్థాల హానికర ప్రభావం, డయల్ 100 మరియు సైబర్ మోసాలకు 1930 టోల్‌ఫ్రీ నంబర్ ఉపయోగాలపై కూడా విద్యార్థులకు సమాచారం అందించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు సుమారు 450 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విష్ణు ప్రసాద్, రాజేష్, ఇన్స్పెక్టర్లు మల్లేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మొగిలి, రామకృష్ణ, సైదా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్ఐలు మహేష్, బాలకృష్ణ, రంజిత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండిగ్రేటర్స్ నూతన సీఈఓగా విశాల్ మణి

– గ్లోబల్ గ్రోత్, జీసీసీ కన్సల్టింగ్, డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ సేవల విభాగంలో నియామకం



**హైదరాబాద్, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ టెక్నాలజీ, బిజినెస్ ట్రాన్స్ ఫర్మేషన్ సంస్థ అయిన ఇండిగ్రేటర్స్ కొత్త సీఈఓగా విశాల్ మణిని నియమించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ సంస్థ ప్రధానంగా ఐటీ సేవలు, జీసీసీ ఎడ్వైజరీ, డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ సేవల విభాగాల్లో పనిచేస్తోందని తెలిపారు. నూతన సీఈఓ విశాల్ మణి మాట్లాడుతూ ఇండిగ్రేటర్స్ సరిగ్గా వృద్ధి పయనం మొదలుపెడుతున్న కీలక తరుణంలో అందులో చేరడం ఎంతో ఉద్వేగంగా ఉందన్నారు. ఆటోమేషన్, డిజిటల్ ఆపరేషన్స్, ఇంటెలిజెంట్ సొల్యూషన్స్, జీసీసీ ఎనేబుల్‌మెంట్ లాంటి రంగాల్లో కంపెనీ చేస్తున్న కృషి చూస్తే అంతర్జాతీయ సంస్థలు ఎలా ఎదుగుతాయో అర్థమవుతుందని తెలిపారు. తామంతా కలిసి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలుచేయడం, సామర్థ్యాలను విస్తరించడం, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్లయింట్లకు మెరుగైన ఫలితాలు అందించడం లాంటివి చేస్తామని తెలిపారు.

## నేటి నుండి మిడినోవా ఆసుపత్రిలో ఉచిత స్ట్రోక్ క్లినిక్




**మేడ్చల్, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** మొట్టమొదటిసారిగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి మెడినోవ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆ యాజమాన్యం ఉచితంగా స్ట్రోక్ క్లినిక్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. బుధవారం మెడినోవా మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వారు మీడియాతో మాట్లాడుతూ.. నేటి నుంచి 29 అక్టోబర్ వరకు ఉచిత స్ట్రోక్ క్లినిక్ ను నిర్వహిస్తామని చెప్పారు. అక్టోబర్ 29 ప్రపంచ స్ట్రోక్ డే కావడంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మిడినోవా ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ ఆదర్శ్ స్పష్టం చేశారు. స్ట్రోక్ కారణంగా ఎదురయ్యే సమస్యలు, స్ట్రోక్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. స్థానిక మెడినోవా ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని దూరంలో ఉన్నటువంటి ఆస్పత్రులకు వెళ్లకుండా స్థానిక ప్రజలు మెడినోవా ఆసుపత్రికి సకాలంలో చేరుకొని సేవలను పొందవచ్చని ఆస్పత్రి యాజమాన్యం స్థానికులకు సూచించారు. స్ట్రోక్ క్లినిక్ నేటి నుండి ఈనెల 29వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి ఐదు గంటల వరకు నిర్వహిస్తామని అన్నారు. స్థానిక మేడ్చల్ పట్టణ ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని మిడినోవా ఆసుపత్రి నిర్వాహకులు కోరారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్‌లో బీజేపీ జోష్ ...

– లంకాల దీపక్ రెడ్డికి మద్దతుగా రాంచందర్ రావు నేతృత్వంలో విస్తృత ప్రచారం..





**బోయిన్ పల్లి,అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ ప్రచా రంలో భాగంగా బుధవారం యూసుఫ్ గూడ భవానీ నగర్ ప్రాంతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డితో కలిసి 119 డివిజన్ బోయిన్ పల్లి బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, సత్యమూర్తి, డాక్టర్ భీంరావు, వరుణ్, రమేష్, రాజు తదితరులు ప్రజలను కలిసి ఓటు వేయాలని కోరారు. ప్రచారం సందర్భంగా బీజేపీ నాయకులు ప్రజలతో మమేకమై పార్టీ అభి వృద్ధి కార్యక్రమాలు, ప్రజాసేవా లక్ష్యాలను వివరించారు. స్థానిక కార్యకర్తలు, మహిళా మోర్చా, యువమోర్చా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రక్తదానం.. మహాదానం..!




**మేడ్చల్, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో బుధవారం రక్తదాన శిబిరాన్ని అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ, కండ్లకోయలోని సిఎంఆర్‌ఐటి కళాశాల విద్యార్థిని, విద్యార్థులు వారి విలువైన రక్తాన్ని దానం చేశారు. తల సేమియా వ్యాధితో బాధపడుతూ నిరంతరం రక్తమార్పిడిపై ఆధారపడి జీవించే చిన్నారులకు వారి విలువైన రక్తాన్ని దానం చేయడం ఆనందంగా ఉందని విద్యార్థులు చెప్పారు. అనంతరం పోలీసు అధికారులు రక్తదానం చేసినటువంటి విద్యార్థులకు అభినందన పత్రాలను అందజేశారు. అపోహలు వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సిఎంఆర్ ఐటి కళాశాల విద్యార్థులు పిలుపునిచ్చారు.

## పోలిస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా రక్తదాన శిబిరం






పాల్గొన్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి

**పరిగి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పరిగి పట్టణంలోని ఎస్ గార్డెన్‌లో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్‌పి కె. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో, డిఎస్‌పి శ్రీనివాస్, సిఐ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిని ఈ రక్తదాన శిబిరంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో డివిజన్‌లోని పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, పట్టణ యువకులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు భారీగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ ఫ్లాగ్ డే అనేది మనందరికీ గర్వకారణమైన దినమని అన్నారు. సమాజానికి రక్షణగా నిలిచి, విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన వీర పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న నిస్వార్థ సేవ వెలకట్టలేనిదని, ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం పోలీసుల సామాజిక బాధ్యతకు నిదర్శనం అని అన్నారు. రక్తదానం చేయడంలో పోలీసులు ముందుండడం ఎందరికో ఆదర్శమని, ఈ రక్తదానం ద్వారా అనేక మంది నిరుపేదలకు, అత్యవసర వైద్యం అవసరమైన వారికి కొత్త జీవితం లభిస్తుంది. పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువ కావడానికి, వారిపై ప్రజలకు మరింత విశ్వాసం పెరగడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. పరిగి నియోజకవర్గ ప్రజల తరఫున పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పోలీస్ అధికారులను, స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎస్ఐ1 మోహన కృష్ణ ఎస్ఐ2 నాగేందర్ తోపాటు పట్టణ యువకులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా కొమరం భీం జయంతి





**పరిగి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** పట్టణము లోని శ్రీ సాయి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బుధవారం కొమరం భీమ్ జయంతిని ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా పరిగి నగర కార్యదర్శి ఎన్. గణేష్ నాయక్ మాట్లాడుతూ కొమరం భీం 1901 లో అక్టోబర్ 22 రోజున ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుత కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా) లోని సంకెపల్లి గ్రామం లో గోండు తెగకు చెందిన తండ్రి కొమరం చిన్నూ, తల్లి సొంబాయి దంపతులకి కొమరం భీమ్ జన్మించాడని, అతని బాల్యం పేదరికం, సామాజిక అన్యాయంతో నిండిందని తెలిపారు. తన కుటుంబం, ఇతర గిరిజనులు నిరంతర అణచివేతకు గురి చేస్తూ, నిజాం పాలనలో అడవి అధికారులు, జమీందార్లు గిరిజనులపై తీవ్ర పీడన కొనసాగించారని అన్నారు. జమీందారులు వలన తండ్రి మరణం భీమ్ మనసులో తిరుగుబాటు ఆవేశాన్ని రగిలించిందని, అక్కడి నుంచే ఆయన ప్రజా పోరాటం ప్రారంభమైందని అన్నారు. భీమ్ యొక్క మొదటి తిరుగుబాటు, తన కుటుంబ భూమి కోల్పోయి కెరమెరి ప్రాంతానికి వలస వెళ్ళిన తర్వాత జరిగిందని, అక్కడ కూడా జమీందారీ వ్యవస్థ కొనసాగించింది అని అన్నారు. భీమ్ అప్పటి న్యాయవిరుద్ధ పరిస్థితులపై తిరుగుబాటు చేసి, తాను నమ్మిన విలువల కోసం పోరాటం మొదలు పెట్టాడని అన్నారు. ఉద్యమం ఎటువంటి విరోధం, భయాన్ని తలపెట్టకుండా, ఒక నమ్మకం, ఆశతో సాగిందని, ఆదివాసీ స్వాభిమాన పోరాట వీరుడు కొమరం భీమ్ జీవితం, ఆయన సిద్ధాంతాలు, నేటి తరానికి జల్, జంగ్, జమీన్ అందించే స్ఫూర్తి గురించి, ఈయన 1940 అక్టోబర్ 28న విర మరణం పొందారని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీశైలం, అధ్యాపకులు శ్రీకాంత్, రవి తోపాటు ఏబీవీపీ కార్యకర్తలు నగర ఉపాధ్యక్షులు అఖిల్, సంయుక్త కార్యదర్శి మహేష్, శ్రీధర్,విజయ్, హాస్టల్ కన్వీనర్ కార్తీక్ ఏబివిపి కార్యకర్తల పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

– మహిళల భద్రత కు అండగా షీ టీమ్ – పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు







**దోమ అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** మహిళల భద్రత కోసమే షీ టీమ్ నిరంతరం పనిచేస్తుందని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు తెలిపారు.బుధవారం దోమ పోలీస్ స్టేషన్ పరిధి ఐనాపూర్ గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి,పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ మాట్లాడుతూ.. మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పరిచిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు.అదేవిదంగా మొబైల్ వాడకం దారులు అనుకోని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు.అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలన్నారు.ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్,యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ,ట్రాఫిక్ సేఫ్టీ తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు చందు, ఉపాధ్యాయులతో పాటు షీ టీం సభ్యులు సావిత్రి,శోభ తదితరులు పాల్గొన్నారు.


## అభివృద్ధి పథంలో వనస్థలిపురం

– కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి



**ఎల్బీనగర్, అక్టోబర్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి :** వనస్థలిపురం డివిజన్‌లో కాలనీల సమస్యలు పరిష్కరించటమే తన లక్ష్యమని ఆకాంక్షిస్తూ ముందుకు సాగుతున్నానని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు 14, లక్షల 50 వేల తో క్రిస్టియన్ కాలనీ సంక్షేమ సంఘం పై అంతస్తు పనులకు శంకుస్థాపన ఇదేవిధంగా 39 లక్షల 50 వేల రూపాయలతో రోడ్డు పనులుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ క్రిస్టియన్స్ కాలనీలో గతంలో నాలుగు కరెంటు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశానని రోడ్ నెంబర్ 5లో సమస్యలు ఉన్నాయని ఆ పనులను త్వరిత దశలో పూర్తిచేశాన్ని హామీ ఇచ్చారు వనస్థలిపురం డివిజన్ పరిధిలో నెలకొన్న కాలనీ మరికొన్ని సమస్యలు నెలకొన్నాయని వాటిని దశలవారీగా పూర్తి చేస్తానని తెలియజేశారు కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీ సంక్షేమ సంఘం నాయకుల రాజకీయానికి అతీతంగా సమస్యలు తన ముందుకు తీసుకొస్తే వాటిని పరిష్కార దిశగా ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు తన దగ్గర వస్తే కాలనీ సమస్యలు పరిష్కరిస్తా అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలలో ఏఈ విగ్నేశ్వరి వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ .వాటర్ వర్క్స్ భవ్య హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ కవిత డివిజన్ మహిళా అధ్యక్షురాలు భాను. ప్రకాష్ మల్లికార్జున నగర్ కాలనీ ప్రెసిడెంట్.. నర్సిరెడ్డి సతీష్. విష్ణు. భూపతి రెడ్డి. శ్రీనివాసపురం కాలనీ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి హరిందర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి కృష్ణయ్య. రాజు మల్లారెడ్డి రవీందర్ రెడ్డి లక్ష్మారెడ్డి చంద్రా రెడ్డి, అనంత రాములు సత్యనారాయణ రెడ్డి వాసుదేవ్. సుధాకర్ రెడ్డి, సాయి కిరణ్ గౌడ్ మురళీధర్ గుప్తా. చంద్రశేఖర్ గౌడ్. అచ్చ లక్ష్మయ్య. కొండల్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బోయినపల్లి ఘనంగా సదర్ సంబురాలు



**బోయినపల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయినపల్లి స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో బోయినపల్లి పోలీస్ స్టేషన్ వద్ద సదర్ ఉత్తవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు ఆరవ వార్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్, బోయినపల్లి మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మెన్ టీ.ఎన్.శ్రీనివాస్ హాజరై శ్రీ కృషుడికి దున్నపోతులకు ప్రత్యక పూజలు చేసి వేడుకలను ప్రారంభించారు ,ఈ నేపథ్యంలో సదర్ ఉత్సవాలతో ఈ ప్రాంతం కోలాహలం నెలకొంది. దీపావళి తర్వాత ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలను జరుపుకోవడం అనవాయితీగా వస్తుంది. సదర్ వేడుకల సందర్భంగా అందంగా అలంకరించిన దున్నపోతులను డీ.జే పాటలకు అనుగుణంగా ఆడించిన విన్యాసాలు ప్రేక్షకులను ఆకర్షించాయి అనంతరం వివిధ పార్టీల నాయకులు యాదవ సంఘం నాయకులూ చేసిన తీన్మార్ నృత్యాలు అందరిని విశేషంగా ఆకర్షించారు.



## ఈ నెల 24న తాండూర్‌కు మంత్రి రాక

– స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు అక్టోబర్ 22 ప్రజాజ్యోతి :** ఈ నెల 24న తాండూరుకు రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ రానున్నట్లు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వెల్లడించారు. బుధవారం రోజు తాండూరు బైపాస్ రోడ్డు మార్గంలో గల ముదిరాజ్ భవన నిర్మాణ స్థలాన్ని తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తాండూరు ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు, పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి రానున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 12:30 గంటలకు కోట్ పల్లి ప్రాజెక్ట్ లో చేప పిల్లల పంపిణి కార్యక్రమం అనంతరం తాండూరు బైపాస్ రోడ్డు మార్గంలోని ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.

## జిహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్యం..

ప్రజాజ్యోతి స్పెషల్ ఫోకస్..



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** దీపావళి పండుగల సందర్భంగా సోమవారం మార్కెట్ ప్రాంతంలో పెద్ద ఎత్తున బంతిపూల వ్యాపారం జరిగింది. పండుగల ముగిసిన తరువాత అమ్ముడు కాకపోయిన పూలను వ్యాపారులు రోడ్డు పక్కనే వదిలేసి వెళ్లిపోయారు. బోయిన్ పల్లి మార్కెట్ పరిసరాలు చెత్తతో బుధవారం నిండిపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోంది.ప్రజలు, స్థానిక దుకాణదారులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ జిహెచ్ఎంసీ అధికారులు మాత్రం ఈ దృశ్యాన్ని చూసి కూడా పట్టించుకోవడంలేదు. స్థానికులు వెంటనే ఆ ప్రాంతంలో శుభ్రతా చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసీ అధికారులను కోరారు.

## హన్మత్‌పేట్‌లో కోలాహలంగా సదర్ సమ్మేళనం..





**బోయినపల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** దీపావళి సదర్ సమ్మేళనం సందర్భంగా ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్ హన్మత్‌పేట్ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి ఆలయం వద్ద సదర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యాదవ సోదరుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంటెస్టెడ్ కార్పొరేటర్ బిజెపి సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి పాల్గొన్నారు. దున్నపోతుల ఆటలు, బాజా-భజంత్రీలు, బ్యాండు మేళాలతో జరిగిన సదర్ ఉత్సవాన్ని ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో రమేష్, హర్జిత్ సింగ్, వరుణ్ నిర్వాహకులు, యాదవ సంఘం పెద్దలు స్థానిక నాయకులు పాల్గొని సదర్ ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

## స్వయం ఉపాధికి ప్రభుత్వ పథకాలపై అవగాహన

**మేడ్చల్, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** స్వయం ఉపాధి కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న పథకాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నేడు మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11:00గంటలకు నిర్వహించనున్నట్లు మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ బుధవారం పత్రిక ప్రకటలో పేర్కొన్నారు. ఎన్.ఐ.ఎస్.ఎం.ఇ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా మేడ్చల్ మున్సిపల్ కౌన్సిల్ నందు పరిశ్రమలు, వస్తువుల తయారీ యూనిట్ల స్థాపన కొరకై ప్రోత్సాహ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయం ఉపాధిపై ఆసక్తి గల వ్యక్తులు పాల్గొనవలసిందిగా సూచించారు.

## వైద్యం కోసం పేదోడెవ్వరూ బాధపడొద్దు

– షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్.



**కేశంపేట అక్టోబర్ 22 ప్రజాజ్యోతి :** వైద్యం కోసం పేదోడెవ్వరూ గోస పడకుండా ముఖ్యమంత్రి సహాయనిధి చాలా ఉపయోగపడుతుందని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని నిర్దవెల్లి

గ్రామానికి చెందిన శేరి నర్సమ్మ ఇటీవల ప్రమాదంలో గాయపడింది. ఆమె వైద్యం కోసం మంజూరైన 75 వేల రూపాయల ఎల్ఓసి ని ఆయన గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న సీఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో దిద్దెల ముత్యాలు,మాజీ డిప్యూటీ సర్పంచ్ ఖాజా బాషా,బడ్క మల్లయ్య, దిద్దెల జంగయ్య, ఆకుల రామకృష్ణ,అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ బోడ మల్లేష్,కటిక మహేష్, సిల్వేర్ చంద్రయ్య,కొండారెడ్డిపల్లి నరసింహ, దిద్దెల సురేష్,బార్కాస్ రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ పట్టణ బాట

--విద్యుత్ ప్రమాదలపై అవగాహన కార్యక్రమం

జగిత్యాల టౌన్,అక్టోబర్ 22,ప్రజాజ్యోతి
జగిత్యాల విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ వారోత్సవాల భాగంగా విద్యుత్ ప్రమాదాలపై అవగాహన విద్యుత్ పట్టణ బాట కార్యక్రమం నిర్వహించారు.జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ వారోత్సవాల సందర్భంగా విద్యుత్ పట్టణ బాట కార్యక్రమంలో భాగంగా



స్థానిక తైసిల్ చౌరస్తా వద్ద విద్యుత్ వినియోదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఇనుప వైర్లు పై బట్టలు గాని ఇతరత్రా ఆరబెట్టుకోకూడదని అలా చేయడంవల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అందుకాను ప్లాస్టిక్ తో కూడిన వైర్లను ఏర్పాటు చేసుకొని బట్టలు గాని ఆరబెట్టుకోవాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలు గానీ ఇతరత్రా ప్రమాదంలో జరిగిన వెంటనే విద్యుత్ అధికారులకు, లైన్మెన్ లకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యుత్ అధికారులు ఇరవై నాలుగు గంటలు మూడువందల అరవై రోజులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ డి ఈ జవహర్ లాల్, నాయక్ రాంజీ, ఏఈ సతీష్,
అనూష, ప్రకాష్. ఉదయ్, శ్రీనివాస్, ప్రసాద్. మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్. రాజు, మాజీ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ యండి. సెమియోద్దీన్, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, అక్టోబర్ 22,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణ 35 వ వార్డులో 45 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ





పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. అంతక ముందు శంకర్ మఠం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన నాయకులు అడువాల లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ జయశ్రీ బొలుసాని శ్రీనివాస్ టివి సత్యం సిరిసిల్ల శ్రీనివాస్ టివి సూర్యం,డిఈ లు వరుణ్ ఎఈ అనిల్ టీపీఎస్ శ్రీకర్ మున్సిపల్ అధికారులు మాజీ కౌన్సిలర్ లు పట్టణ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్..

జగిత్యాల ప్రతినిధి ,అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)
జగిత్యాల జిల్లా చలిగల్ మార్కెట్ యార్డ్ లో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , అడిషనల్ కలెక్టర్ బి.యస్ లత తో కలిసి ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక సామర్థ్యం గల గోదాం జగిత్యాల లో నిర్మించామన్నారు, వడ్ల కొనుగోలు విషయంలో ఎఫ్సీఐ ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని కేంద్రం, రాష్ట్రానికి మద్దతు ఇవ్వాలని అన్నారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంద ని, రైతుల కు మద్దతు ధర కల్పించే విధంగా ప్రభుత్వంచర్యలు చేపట్టింది అని,రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకు రావాలని



అన్నారు.మార్కెట్ యార్డ్ లో ధాన్యం తడవకుండా సెంటర్ నిర్వాహకులు,రైతులు జాగ్రత్తలు చేపట్టాలని, ఏ గ్రేడ్ వడ్లకు 2389/- మద్దతు ధర ఉందని, సన్నాలకు 500 బోనస్ అదనంగాచెల్లిస్తుందన్నారు ఈకార్యక్రమంలోజగిత్యాల, కల్లెడ ప్యాక్స్ అధ్యక్షులు పత్తి రెడ్డి మైపాల్ రెడ్డి, ఎ.సందీప్ రావు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు కోలుగురి దామోదర్ రావు ,నక్కల రాధ రవీందర్ రెడ్డి ఎడిఎం ప్రకాష్, డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లయస్ జితేంద్ర ప్రసాద్ , జితేందర్ రెడ్డి ,మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రావు , ఎడిఏ తిరుపతి నాయక్ , ఎమ్మార్వో వరందన్ సంఘ కార్యదర్శి గాజెంగి వేణు మాజీ సర్పంచ్ లు , MPTC లు సంఘం పాలకవర్గ సభ్యులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు , నాయకులు రైతు సోదరులు తదితరులు

## ఎంపీ నిధులతో బోర్ కి నూతన పంపు సెట్ ప్రారంభించిన బిజెపి నాయకులు

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో ఎంపీ నిధులతో వేసినటువంటి బోర్ కి బుధవారం నూతనంగా పంప్ సెట్ ఫిట్టింగ్ చేసారు బోర్ పంపు కి బిజెపి నాయకులు గొల్లపెల్లి గ్రామ వాసులు కొబ్బరికాయలు కొట్టి బోర్ ని ప్రారంభించారు ఈ కార్యక్రమం లో బిజెపి మండల



కార్యదర్శులు దాసరి గణేష్, నంది నరేష్ బీజేపీ సీనియర్ నాయకులు శ్రీశైలం bjp మండల ఉపాధ్యక్షులు శ్యాగ లక్ష్మన్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉడుగుల యాదగిరి,జిల్లా ఐటీ ఇన్చార్జి ప్రకాష్,మండల బీజేవైఎం అధ్యక్షులు జితేందర్ రెడ్డి,మారావేణి రంజిత్ కుమార్ మాలోత్ సాయి కిరణ్ నాయక్ దండు నవీన్ అజ్మీరా గణేష్, రమేష్ నాయక్ గొల్లపల్లి గ్రామస్తులు బూత్ అధ్యక్షులు పందిరిల్ల మధు, దాసరి పవన్, యోగేందర్, కుడుకల అరవింద్ అనిల్, పెన్జర్ల వెంకటేష్,మరియు రైతులు పాల్గొన్నారు.

## నూతన జీపీవోలకు శిక్షణ, అవగాహన కార్యక్రమం..

భూభారతి చట్టంపై నూతన జిపిఓలకు పూర్తి అవగాహన ఉండాలి...

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్..

జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి)..

జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలోనూతన జీపివోలకు భూ భారతి చట్టంపై శిక్షణ అవగాహన, విధి నిర్వహణ బాధ్యతల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రెవిన్యూ క్లస్టర్ కు ఒక గ్రామ పాలనాధికారి ( జీపివో ) ఉంటారని తెలిపారు.గ్రామ పాలనాధికారులు రికార్డుల నిర్వహణ, భూమి హక్కుల రికార్డు (ఆర్.ఓ.ఆర్), వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యూటేషన్, సాదా బైనామాల క్రమబద్దీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, వివిధ రకాల రెవెన్యూ సర్వీసుల ,
భూ భారతి చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ల గురించి జీపివోలకువివరించారు.అదేవిధంగా జీపివోలు గ్రామ పటం, ప్రాథమిక సమాచారం, నీరు, ఇసుక, ఇతర మైనింగ్ కార్యకలాపాలపై నియంత్రణతో పాటు, కులం, నివాసం,ఆదాయం, లోకల్ ఏరియా మరియు ఇతర ధృవీకరణ పత్రాల మంజూరు కొరకు విచారణ నివేదిక లో క్రియాశీలంగా వ్యవహరించాలని



పేర్కొన్నారు.విలేజ్ మ్యాప్ ఖచ్చితంగా ఉండాలని,సెత్వార్, ఖాస్రా వంటి రికార్డులపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు శిఖం భూములు, ప్రభుత్వ భూముల ఆక్రమణ జరగకుండా నెలలో కనీసం రెండుసార్లుసందర్శించాలని తెలిపారు.గ్రామాల్లోని ఇసుక, మట్టి అక్రమ రవాణా అరికట్టాల్సిన బాధ్యత జీపివోలదేనని తెలిపారు.జిల్లాలో టిప్పర్ లతో మట్టి, ఇసుక రవాణాకు అనుమతులు లేవని,స్థానిక తహసీల్దార్ అనుమతులతోఉదయం 8 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ట్రాక్టర్ లలో ఇసుక కానీ మట్టి కానీ రవాణా చేయవచ్చని తెలిపారు.
అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మాట్లాడుతూ రేవన్యూ వ్యవస్థ ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషిస్తుందని
పేర్కొన్నారు.రెవిన్యూ చట్టాలపై సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలని నూతన జీపివోలకు సూచించారు.గ్రామాల్లోని ప్రభుత్వభూములనుపరిరక్షించడంలో ముఖ్య భూమిక వహించాలని కోరారు.
అలసత్వం చూపకుండా నిబద్ధత, క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని తెలిపారు.
అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ మాట్లాడుతు గ్రామంలోని భూ సమస్యలపై క్షేత్ర స్థాయిలోపర్యవేక్షించాలి.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేయాల్సిన బాధ్యత జీపివోలదే అని పేర్కొన్నారు.
భూ భారతి చట్టం, సర్టిఫికేట్ వెరిఫికేషన్ లాంటి



ముఖ్య పనులను జీపివోలు నిర్వర్తించాలని అందుకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు,ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.వో హకీమ్, సంబంధిత అధికారులు, జీపివోలు, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం అదనపు ఎస్పీ చంద్రయ్య

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి )
పోలీస్ అమరవీరుల సంస్మరణలో(పోలీస్ ఫ్లాగ్ డే) భాగంగా బుధవారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు ఎస్పీ స్టాల్స్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులకు కొన్ని కీలక సూచనలు చేశారు ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానం ద్వారా ప్రజలకు దగ్గర అవుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం డే/నైట్ బీట్స్, పెట్రోలింగ్ వ్యవస్థలు ఏవిధంగా పనిచేస్తాయో సవివరంగా వివరించాడు పోలీసు శాఖ పని తీరు పై అవగాహన కల్పించారు విద్యార్థులకు ట్రాఫిక్ నియమలపై ఆవగాహన కల్పించడం జరిగిందని హెల్మెట్ ధరించాలని, మైనర్ డ్రైవింగ్,ర్యాష్ చేయవద్దని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచనలు చేశారు సైబర్ నేరాలగురించి ఏవిధంగా అప్రమత్తంగా





చంద్రయ్య మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటు పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై,పోలీస్ శాఖ పనితీరు,వివిధ అంశాలపై విధ్యార్ధిని,విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు.విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకో వాల్సిన అవసరం ఉందని అందు కోసం శాఖ నేరస్తులను సులువుగా గుర్తించడం కోసం అభివృద్ధి చేసిన ఫేస్ రికగ్నిషన్ సిస్టం, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి నూతన సాంకేతికతల గురించి వివరించారు.నేరాలు జరగకుండా నివారించడంలో మరియు జరిగిన నేరాన్ని త్వరగా చేదించడం లో సి.సి కెమెరాలు ఏవిధంగా ఉపయోగపడతాయి అని విపులంగా తెలిపారుమహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ఏర్పాటైన షీ టీమ్ లు, భరోసా సెంటర్ ఏవిధంగా పని చేస్తాయని తెలిపారుపోలీస్ శాఖ ఉపయోగించే ఆయుధాలు,వాటి పనితీరు, ఏ సందర్భాలలో ఉపయోగపడతాయి అని విద్యార్థులకు చేతికిచ్చి వివరించారు బాంబ్ స్క్వాడ్స్ ఏవిదంగా బాంబులను నివృత్తి వుండాలి, అని ఆన్లైన్ లో అపరిచితులతో పరిచే యాలకు దూరంగా ఉండాలని, ఏదైనా సైబర్ క్రైమ్ కు గురి అయినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి మీ యొక్క ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు అర్మోరర్లు, బాంబ్ స్క్వాడ్ టీం, ఐటీ భరోసా సిబ్బంది,షిటీమ్,ఫింగర్ ప్రింట కమ్యూనికేషన్ సిబ్బంది విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరును వివరించడం జరిగిందన్నారు ఈకార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ,ఆర్.ఐ యాదగిరి,ఆర్.ఎస్.ఐ లు శ్రవణ్ యాదవ్, దిలీప్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జి ఎస్ టి తగ్గింపు తో అన్ని వర్గాలకు మేలు

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి

చొప్పదండి, అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):
మోడీ సర్కార్ తీసుకున్న జీఎస్టీ పన్నుల తగ్గింపుతో సబ్బులు, పేస్టుల నుండి సిమెంట్ దాక టీవీల నుండి మోటార్ సైకిళ్ళు , కార్లు, ట్రాక్టర్ లు , వరి కోత మిషన్ల ధరలు తగ్గి అన్ని



వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం బిజెపి నాయకులు పలు వ్యాపార వాణిజ్యసంస్థలను సందర్శించి జీఎస్టీ అమలు తీరు తెన్నులను పరిశీలించారు.ఈ సందర్భంగా దుకాణాలని ర్వాహకులు జీఎస్టీ తగ్గింపుతో ప్రజలు దుకాణాలను సందర్శించడం పెరిగిందని , అమ్మకాలు మునుపటితో పోలిస్తే పెరిగాయని ధరలు తగ్గడంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు.ఒక్కో సిమెంట్ బస్తా పై 20 నుంచి 30 రూపాయలు తగ్గినట్టు చాకుంటకు చెందిన సిమెంట్ వినియోగదారుడు ఏముండ్ల మల్లేశం చెప్పారు.150 సీసీ స్కూటర్ కొనుగోలు పై జి ఏస్ టి తగ్గింపు తో పదివేల రూపాయలు తగ్గిందని నూతన స్కూటర్ కొనుగోలు చేస్తున్న అనుమాండ్ల చంద్రమౌళి తెలిపారు.నిత్యావసర సరకులపై నెలకు ఐదు వందల నుండి నుండి వేయి రూపాయలు ఆదా అవుతున్నాయని కిరాణా వినియోగదారుడు హరి ప్రసాద్ లు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిఎస్టి తగ్గింపు తో లబ్ధి పొందుతున్న వినియోగదారులకు బిజెపి నాయకులు మిఠాయి తినిపించి శాలువా కప్పి సన్మానించారు. జీఎస్ టి లాభాలు ప్రజలకు అందిస్తున్నందుకు దుకాణాల నిర్వాహకులను సింగిరెడ్డి కృష్ణారెడ్డి అభినందించారు. జి ఏస్ టి చట్టాలు కఠినంగా ఉన్నందున జి ఏస్ టి లాభాలు ప్రజలకు ఖచ్చితంగా అందించ వలసిన బాధ్యత వ్యాపారులు తీసుకోవాలని ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి వాణిజ్య సంస్థలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బిజెపి చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్, గుండేటి శివ,జిట్ట కుమార్,తాడూరి రామకృష్ణ,గుండె వెంకటేష్ ,అర్థవెల్లి శ్రీను,స్వర్గం కళ్యాణ్, గుజ్జేటి శ్రీకాంత్, పెద్ది సాగర్, బొడిగె శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత బాలునికి ఆర్థిక సహాయం

చొప్పదండి, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):
అమ్మ,నాన్న ,నానమ్మ ,తాతయ్య లను కోల్పోయి ఒంటరిగా మిగిలిన చొప్పదండి మండలం రాగంపేటకు చెందిన దీకొండ స్వాద్విన్ కుమార్ కు తన తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు అండగా నిలిచారు. స్వాద్విన్ కుమార్ తో రాగంపేట ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రు.10,000 బుధవారం అందజేశారు. ఈ మేరకు విద్యార్థి బ్యాంకు ఖాతాకు జమ చేసి ఖాతా బుక్కు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రవీందర్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, కే. సాయన్న, కనకయ్య ,శశికళ, మాజీ వార్డు సభ్యులు గసగంటి సోనియా కుమార్, దీకొండ మారుతి తదితరులు పాల్గొన్నారు.



## గాలికుంటు వ్యాధుల నివారణకు టీకాలు

మానకొండూర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)

మానకొండూర్ మండలంలోని గంగిపల్లి గ్రామంలో బుధ వార o రోజున ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. మండల పశు వైద్య అధికారులు డాక్టర్ అరవింద్ రెడ్డి, సుస్మిత రెడ్డి లు సుమారు 552 పశువులకు గాలికుంటు నివారణ కోసం టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు. పాడి పశువులను ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పాడి రైతులకు సూచించారు.
పశు వైద్య సిబ్బందికి గ్రామస్తుల సన్మానం మండలంలో విశేష సేవలు అందిస్తున్న పశు వైద్యాధికారులు ,సిబ్బందికి గంగిపల్లి గ్రామస్తులు వాల అంజుత్ రావు, తాళ్లపెల్లి సంపత్ గౌడ్, చలిగంటి సంపత్, రవీందర్ రెడ్డి లు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది



రఫుల్ల విజయలక్ష్మి, సంధ్యారాణి,మమత, వెంకటయ్య ,పోచయ్య కనుకయ్య ,కిరణ్ ,అనిత, మల్లయ్య , కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య విజ్ఞాన చిత్ర ప్రదర్శన

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి )

దీపావళి సందర్భంగా సృజన్ చిల్డ్రన్ ఆసుపత్రిలో బుధవారం ఆరోగ్య బొమ్మల కొలువు జరిపారు డాక్టర్ కందేపి రాణీప్రసాద్ సృజించిన ఆరోగ్య విజ్ఞాన చిత్రాలను రాజన్న సిరిసిల్ల జిల్లా ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ పి.శోభారాణీ ప్రారంభించారు. వైద్య పరీక్షల పొడుపు కథలు,



జబ్బుల కవితలు, దేహ అంగాల కథలను చూసి "వాక్ ఇన్ గూగుల్" లాగా ఉన్నాయని, పేషంట్లకు బాగా ఉపయోగపడతాయని డాక్టర్ పి.శోభారాణీ అన్నారు. డా.కందేపి రాణీప్రసాద్ బాల సాహిత్యంలో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని సెంచరీ వైపు మళ్ళారు. పిల్లల కోసం టీచింగ్ ఎయిడ్స్ వంటి అనేక బొమ్మలు, సైన్స్ ఛార్టులు తయారుచేసి వరల్డ్ రికార్డులు అందుకున్నారు. వైద్య ఆరోగ్య రచనలపై దృష్టి పెట్టి, పరిశోధన సాగిస్తూ, కొత్త తరహా రచనలకు శ్రీకారం చుడుతున్నారు. ప్రజలకు అవసరమైన వైద్య ఆరోగ్య విజ్ఞాన రచనలు ఎన్నో చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శిశు వైద్య నిపుణులు డా. కె.స్వాప్నిక్ సింధూర్, మాజీ ఐఎంఏ, ఐఏపి అధ్యక్షులు డా.కందేపి ప్రసాదరావు.హాస్పిటల్ మేనేజర్ కె.సృజన్ సింధూర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చలో రాజ్ భవన్ ముట్టడి కి తరలిరండి

జిల్లా బిసి సంఘం అధ్యక్షులు బత్తుల మహేందర్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి )
రాజన్న సిరిసిల్ల బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ పిలుపు తేదీ:23/10/2025 గురువారం



రోజున తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుని పిలుపుమేరకు రాజభవన్ ముట్టడి కార్యక్రమానికి బీసీలంతా తరలివచ్చి విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రిజర్వేషన్లు అమలయే దిశగా పోరాటం చేయాల్సిన అవసరం ఉంది కనుక కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతూ జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్,మొగలి కరుణాకర్,పార్వతి మహేష్,నూనె మల్లేశం నక్క కొమురయ్య,వాసం మల్లేశం,శీలం శ్రీనివాస్,బండారి గవాస్కర్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు....

## తుర్కపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ముస్తాబాద్: అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ మండల కేంద్రంలో తుర్కపల్లి నామాపూర్ గోపాల్ పల్లి రామ్ రెడ్డి పల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రం బుధవారం రోజున ప్రారంభించారు ప్రాథమిక వ్యవసాయ పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి,నర్సింలు,ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,వేణు, ఆధ్వర్యంలో వడ్ల కోనుగోలు



కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు వరి కోతలు పూర్తిస్థాయిలో మొదలుకాకముందే ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. రైతులారా దళారుల , ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి వడ్లను మిల్లర్లకు గాని ఇతర దళారులకు అమ్ముకోవద్దు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుంది మద్దతు ధర చెల్లిస్తుంది ఎవరు అధైర్య పడవద్దు అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు రైతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాలి కుంటు వ్యాధి నివారణ పశు వైద్య శిబిరాలు విజయవంతం

**ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు**

ముదిగొండ అక్టోబర్ 22( ప్రజా జ్యోతి )

ముదిగొండ మండలంలో బుధవారం పమ్మి, సువర్నాపురం,న్యూ లక్ష్మీపురం గ్రామాలలో జాతీయ పశు వ్యాధుల నివారణలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధినివారణ శిబిరాలు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి శ్రీనివాస్ రావు, మండల వైద్యాధికారి డాక్టర్ అశోక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో వైద్య బృందాలతో పశుపోషకులు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా చేయించాలని గాలికుంటు అంటువ్యాధి సోకిన పశువులు అధిక జ్వర తీవ్రతతో నోట్లో పొక్కులు పుండ్లుగా మారి నొప్పి వలన మేత మరియు నీరు తీసుకోకుండా నీరసించి పోతాయి ఎడ్లు వ్యవసాయ పనులకు సహకరించలేవని కావున ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరూ తమ పశువులకు టీకాలు వేయించాలని తెలిపారు వ్యాధి సోకకుండా పశువుల పాకలను ప్రతిరోజు శుభ్రపరిచి అపరిశుభ్రంగా లేకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలో భాగంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పశు వులకు టీకాలు పూర్తి చేయాలని సూచించారు అనంతరం ఇందిరా మహిళా డైరీ గేదెలను పమ్మి మరియు సువర్ణపురం,న్యూ లక్ష్మీపురం గ్రామాలలో పరిశీలించి పాల ఉత్పత్తికి నుంచి లబ్ధిదారులకు తగు జాగ్రత్తలు సూచించడం జరిగింది. ఇందిరా మహిళ డైరీ ఏపీఎం లక్ష్మణ రావు మరియు ముదిగొండ మండల ఏపీఎం సత్య నారాయణ, వీఓఏ ఉమా, పశు వైద్య సిబ్బంది,గోపాల మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# 15వ బెటాలియన్ లొ రక్తధాన శిబిరం

సత్తుపల్లి అక్టోబర్22(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ అధ్వర్యంలో పోలీసు ఫ్లాగ్ డే దినోత్సవాలలో భాగంగా బెటాలియన్ లొ రక్తధాన



కార్యక్రమలను బుధవారం ఘనంగా నిర్వహించినారు. బెటాలియన్ సిబ్బంది మరియు అధికారులు ఈకార్యక్రమలలో పాల్గొని రక్తధానం చేసినారు. అనంతరం ముఖ్య అతిధిగా విచ్చేసిన బెటాలియన్ కమాండెంట్ యన్ పెద్దబాబు మాట్లాడుతూ అన్నీ దానాలలోకన్న రక్తధానం చాలా గొప్పదని, రక్తధానం చేయటంవలన ఎందరివో ప్రాణాలు కాపాడినట్లని పేర్కొన్నారు. రక్తధానం చేయటం వలన ఆరోగ్యం బాగుంటుందని మరియు సమాజంలోని ఎందరో పేదవారికి సహాయం చేసినవారవుతారని వివరించారు.ఈ కార్యక్రమానికి బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఏ. అంజయ్య , డాక్టర్ అవినాష్ 15 బెటాలియన్ యూనిట్ డాక్టర్ పిఎస్సి గంగారం వారు డాక్టర్ ఆకాష్ సి.హెచ్.సి సత్తుపల్లి వారు వారి సిబ్బంది మరియు బెటాలియన్ ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్ ఈ రక్తధాన కార్యక్రమములో పాల్గొన్నారు.

# పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు..

## మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్య ధోరణి..

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :



ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ గుదిమల్ల గ్రామంలో వీధి దీపాలు పట్టపగలు కూడా వెలుగుతున్నాయి.అధికారుల నిర్లక్ష్యం కారణంగా పట్టపగలు దీపాలు వెలుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. 24 గంటలు దీపాలు వెలగడం ద్వారా ప్రభుత్వానికి కరెంట్ బిల్లుల రూపంలో నష్టం జరుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్ ఆఫ్ ఆటోమేటిక్ సిస్టం ఫైల్ కావడం ద్వారా 24 గంటల విద్యుత్ లైట్లు వెలుగుతున్నాయని, కొన్నిచోట్ల విద్యుత్ లైట్లు పూర్తిగా వెలగని సందర్భాలు లేకపోలేదు. ఏది ఏమైనా ఇది మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యమని చెప్పవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయం నందు అన్న ప్రసాద వితరణ

సత్తుపల్లి, అక్టోబర్22(ప్రజా జ్యోతి):

కార్తీక మాసం మొదటి రోజున సత్తుపల్లి లోని శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు చింతంపల్లి వాస్తవ్యులు అనిల్ గురుస్వామి 360 మంది దీక్షాదారులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు, పోలిశెట్టి శ్రీ శివకుమార్ దురిశేటి శ్రీనివాస్, బీమిశెట్టి శ్రీనివాసరావు, గోదా సురేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ముత్తారం-మున్నేరు బీటీ రోడ్డుతో రైతుల ఇబ్బందులకు మోక్షం

## అజయ్ కృషి, బట్టి చొరవతో రోడ్డు పునాది.. హర్షం వ్యక్తం చేసిన రైతులు

ముదిగొండ, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):

ముదిగొండ మండల పరిధిలోని ముత్తారం గ్రామపంచాయతీ పరిధిలో రైతుల పొలాలకు వెళ్లే రోడ్డు మల్లెల అజయ్ కృషి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చొరవతో మోక్షం కలిగి దశాబ్దాల కల నెరవేరింది. ముత్తారం ఎస్సీ కాలనీ నుండి మున్నేరు వరకు 2 కిలోమీటర్ల వ్యవది 2 కోట్ల 30 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. రైతుల ఇబ్బంది పడుతున్న సమయంలో రైతులు పడుతున్న బాధను చూసి రోడ్డు నిర్మాణానికి తన సొంత స్థలాన్ని ఇచ్చిన రైతు బత్తిని



వెంకటేశ్వరరావు చేతుల మీదుగా రోడ్డు నిర్మాణ పనులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.ఈ రోడ్డు నిర్మాణంతో,రైతులతో పాటు, ముత్తారం రామాలయ ఆనవాలు కలిగిన జిలుగుల రాములవారు, ప్రతి సంవత్సరం మహాశివరాత్రి జరిగే శివుడు దేవాలయం, శ్రావణమాసంలో గ్రామ ప్రజలు భక్తితో మొక్కే గురజాలమ్మ దేవాలయం,ఉండటంతో ప్రజలకు ఈ రోడ్డు అత్యంత కీలకం కానుంది. రోడ్డు ప్రారంభం పనుల్లో భాగంగా చొరవ చూపిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు, గ్రామ నాయకులకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ బాబురామ్ రెడ్డి,మల్లెల అజయ్,నేలవెల్లి మదనయ్యా, మాజీ సర్పంచ్ తాళ్ల నాగయ్య,తుళ్లూరు జీవన్, ఊటుకూరి వెంకటేశ్వరరావు, పొదిల తిరపయ్య, కాకి వీరభద్రం,లంజపల్లి బుచ్చయ్య, కొప్పుల రామయ్య,లంజపల్లి బాబు,లంజపల్లి బాబు,కాలపొంగు శ్రీను, కొప్పుల ఉపేందర్,లంజపల్లి శ్రీను, గొల్లమూడి జయరాజు, గొల్లమూడి బద్రి, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# శతాబ్ది ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి

చర్ల, అక్టోబర్ 22:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో బుధవారం స్థానిక






సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి నూప పోతయ్య అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు .ఈ సమావేశ ముఖ్య ఉద్దేశాన్ని ఆయన తెలియపరుస్తూ డిసెంబర్ 26న ఖమ్మం లో జరగనున్న పార్టీ వందేళ్ళ ఉ త్సవాలకు సభ్యులు ప్రజలు వేల సంఖ్యలో ప్రతి మండలం పట్టణం గ్రామం నుంచి తరలి వెళ్లేందుకు జన సమీకరణ వాహనాల సమీకరణ పైన నాయకత్వం దృష్టిసారించాలని. 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు మన భారతదేశ నలుమూలల నుండే కాకుండా. 40 దేశాల నుండి కూడా ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు . ఈ బహిరంగ సభకు చర్ల మండలం నుంచి భారీగా ఖమ్మం తరలించాలని భారత కమ్యూనిస్టు పార్టీకి భారతదేశ రాజకీయాలలో ఒక ప్రత్యేక స్థానం ఉ ందని అధికారం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం హక్కులు సంక్షేమం కై పనిచేసిన ఏకైక పార్టీ ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్రను ఇంటికి తెలియజేయాలని నేటి తరానికి ఉద్యమ చరిత్రను అందించడం ఈ శతాబ్ది ఉత్సవాల ముగింపు లక్ష్యమన్నారు.

అఖిల భారత స్థాయి సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాలు మన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖమ్మం లో డిసెంబర్ 26న జరగటం మన అదృష్టం అన్నారు ఇప్పటినుంచే గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని ఈ సభకు వచ్చే విధంగా ఉ త్తేజపరచాలన్నారు పార్టీ వందేళ్ళ పండుగను ప్రతి ఇంటి పండుగగా భావించి గ్రామాల్లో వాల్ రైటింగ్ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ. మండల సహాయ కార్యదర్శులు. కోటి ముత్యాలరావు. చల్లా. లక్ష్మీనారాయణ. మాజి ఏం పీ టి సి లు పాలవంచ .రామారావు పోడియం. ఆదిలక్ష్మి. జిల్లా సమితి సభ్యురాలు. కనితి .మంగమ్మ. కాకర్ల ఆసూర్య. కోడి రెక్కల. రాజారావు. ఎస్కే జాకీర్ హుస్సేన్. కట్ట .నాగేశ్వరరావు. కోట శంకర్. కారం వెంకటేశ్వరరావు. కల్లూరి. సీతారాములు. రవ్వ ఉంగయ్య .సోడి కన్నయ్య. సభక ఎర్రయ్య. గణపతి. తదితరులు పాల్గొన్నారు.

# కమిలి మృతదేహానికి ఘన నివాళ్లర్పించిన మాజీ ఎమ్మెల్యే

కారేపల్లి, అక్టోబర్ 22, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి మాజీ ఎంపీటీసీ మూడ్ జ్యోతి అత్త మూడ్ కమిలి(60) బుదవారం





గుండెపోటుతో మృతి చెందారు.ఈ సమాచారం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియ రాములు నాయక్ కమిలి మృత దేహాన్నికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు మోహన్,శోభన్ లకు మనో ధైర్యాన్ని కల్పించారు. ముందుగా మండల కేంద్రంలో నాయకులతో మాట్లాడారు.సామాజిక వేత్త,సీనియర్ జర్నలిస్టు సురేందర్ రెడ్డి ను కలిశారు.మాజీ ఎమ్మెల్యే వెంట మాజి వైస్ ఎంపీపీ రావురి శ్రీనివాసరావు,మాజీ ఎంపిటిసి గడ్డం వేంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ బన్సిలాల్ నాయకులు హన్మకొండ రమేష్, అజ్మీరా వీరన్న, జలా సాంబ ,జరుపల ప్రసాద్,బోడ హిరలాల్,ఉండం శ్రీను,భూక్యా పృధ్వీ,,రాజసింగ్,గుంపిడి వేంకటేశ్వర్లు,మేస్త్రి రవి తదితరులు ఉన్నారు.

# ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుక

చర్ల, అక్టోబర్ 22:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో బుధవారం తుడుం దెబ్బ ఆఫీస్ ప్రాంగణంలో ఘనంగా కొమురం భీం 125 వ జయంతి ఉ త్సవాలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ తాటి రామకృష్ణ మాట్లాడుతూ గోండు బెబ్బులి ఆదివాసుల ఆరాధ్య దైవం కొమరం భీమ్ చేసిన నినాదంతోనే మన జాతి ఉద్యమాల కొనసాగాలని కొమరం భీం స్ఫూర్తితో రాబోయే కాలంలో జరిగే ప్రతి ఒక ఉద్యమాన్ని యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధి గా హాజరైన నూగురు తాలూకా(చర్ల ) వ్యవసాయ కమిటీ చైర్మన్ ఇర్ప. శ్రీను జెండా ఎగురవేసి కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క సమస్య ఉద్యమంతోనే సాధ్యం అవుతుందని ఆదివాసి సంఘాలకు ఎప్పుడూ మా తోడ్పాటు ఉంటుందని అన్నారు. ఆదివాసి నాయక్ పోడ్ సంఘం రాష్ట్ర నాయకులు పున్నం రామకృష్ణ మాట్లాడుతూ ఆదివాసి 9 తెగలు ఒక తాటి పై కొచ్చి ఉద్యమం చేస్తుందంటే దానికి మూలం గోండు బెబ్బులి కొమరం భీమ్ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ మడకం పద్మ గ కొమరం భీమ్



జయంతికి హాజరై ఏజెన్సీలో ఆదివాసులకి పదవులు రావడానికి కొమరం భీమ్ అని గుర్తు చేశారు. ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు ఇర్ప రాజు హాజరై మాట్లాడుతూ ఈ రోజున ఐదవ షెడ్యూల్, ఆదివాసి రిజర్వేషన్లు ఆదివాసి హక్కులు అటవీ హక్కు చట్టాలు ఉ న్నాయంటే దానికి మూలం స్వర్గస్తులైన కొమరం భీం దాదా అని అన్నారు. అదేవిధంగా ఏజెన్సీలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లు అమలు చేయకూడదని అన్నారు. ఏజెన్సీలో ఆదివాసి హక్కులకై యువత ఉ ద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు గొంది లీల ప్రసాద్ మాజీ ఎంపీటీసీ గొంది ముయ్యన్న గోండ్ వాన సంక్షేమ పరిషత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ తుడుం దెబ్బ మండల నాయకులు సోడి అనిల్. తాటి శ్రీను. కనితి శ్రీను. తిప్పాపురం మాజీ సర్పంచ్ కారం కన్నారావు. రాజ్ కుమార్. అనిల్ కుమార్. యాలం నరసింహారావు వేల్పుల శివ ఆదివాసి అడ్వకేట్ ఫోరం పర్షిక సోమరాజు. సున్నం రమేష్ సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణ దరఖాస్తుల ఆహ్వానం

## మండల వ్యవసాయ అధికారి లావణ్య

చర్ల, అక్టోబర్ 22:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో రైతుల కోసం వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో బాగంగా 2025 26 సంవత్సరానికి గాను సబ్సిడీ పై రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల పనిముట్లు అందచేస్తున్నాయి



అని ఎస్సి ,ఎస్ టి సన్నకారు చిన్నకారు రైతులకు ఈ అవకాశం ఉంది అని 5 ఎకరాల లోపు రైతులకు 50శాతం సబ్సిడీ,5 ఎకరాల పై ఉన్న రైతులకు 40శాతం సబ్సిడీ అందుబాటులో ఉ న్నాయి అని ఈ పథకం ద్వారా బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రొటావేటర్, పవర్ వీడర్లు,బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్స్,మైజ్ షెల్లర్స్, స్ట్రా బ్లర్స్ , సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ల్ , డిస్క్ హారోస్,ఎం బి పాలొగ్ , బండ్ ఫార్మర్స్ అందుబాటులో ఉన్నాయి అని కావలసిన వారు దరఖాస్తు ఫారం తో పాటు పట్ట పాస్ బుక్ జిరాక్స్ , ఆధార్ కార్డు ,కుల ధృవీకరణ పత్రం,ట్రాక్టర్ కి సంబంధించిన పరికరాలు అయితే ఆర్ సి నీ చర్ల రైతు వేదిక నందు సంబంధిత ఏఈఓ కి అందచేయాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు.

# మన్యం వీరుడు కొమరం భీం: ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి వేడుక

చర్ల, అక్టోబర్ 22:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో బుధవారం అంబేద్కర్ సెంటర్లో కొమరం భీం 124వ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగినది.ఈ కార్యక్రమం ఆదివాసి జె ఏ సి చైర్మన్ కోరం సూర్యనారాయణ అధ్యక్షతన జరుగగా కొమరం భీమ్ నిజామ్ నవాబుల మీద దండయాత్ర చేసి భూమి నాది, అడవి నాదే, భూమి శిస్తు పన్ను ఎందుకు కట్టాలి.?అన్ని ఎదురు తిరిగిన బొబ్బిలి కొమరం భీమ్ అని జల్, జంగిల్, జమీన్ అనే నినాదంతో ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ జోడేఘాట్ లో జన్మించాడు అని ఆదివాసి హక్కుల కోసం నిరంతరం నిజామ్ నవాబుల మీద పోరాడే యోధుడు మన్యం వీరుడు అని అన్నారు .ఆసిఫాబాద్ జోడేఘాట్ గుట్టలలో పోరాడి కుర్దు పటేల్ సమాచారంతో నిజం నవాబులు తో పోరాడి అసువులు బాసినా వీరుడు అని అక్టోబర్ 22 కొమరం భీమ్ జయంతిని చర్ల



మండలంలో ఘనంగా జరుపుకుంటున్నాము అని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె . అభి , వైస్ చైర్మన్ కె నరేష్ , సిపిఐ డివిజన్ నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు , మాజీ జెడ్పిటిసి సోయం రాజారావు ,మాజీ సర్పంచ్ కాపుల కృష్ణ , సిపిఐ నూప పోతయ్య , బిజెపి నూప రమేష్ , శ్యామల రామారావు, కాక రాంబాబు , తోకల లక్ష్మీపతి ,సోయం శేషు , పర్శిక రాజు , మొడి%శీ% విజయ్ రావు,తుర్రం వీరభద్ర రావు , కారం కృష్ణ



మోహన్ , సరియమ్ సమ్మయ్య , పద్దం బాబు , వజ్ర కృష్ణ , శ్యామల వీర్రాజు , అలవాల ఈశ్వర్ ఇరప అంజిబాబు సోడి ప్రదీప్ గ , తుర్రం రవి , కట్టం కన్నారావు , నీలం వెంకటరమణ, వనవాసి శోభన్ , మాజీ ఎంపీపీ సోయం కృష్ణవేణి , దేశ ధనలక్ష్మి పరిష్క అరుణ , స్వరూప రాణి , సరిత , మంగమ్మ , సుజాత , తుర్రం రాజు ,సోయం నరసింహారావు , శ్యామల గోవిందు, కోరం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలిక కిడ్నాప్, అత్యాచరం కేసులో 32ఏళ్ల జైలు

**మొదటిపేజీ తరువాయి..**

నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జరిగిన బాలిక కిడ్నాప్, అత్యాచారం కేసులో ఈతీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళితే.. 2022 సెప్టెంబర్ 20న నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం కు చెందిన బాలిక నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కిడ్నాప్‌నకు గురైంది. పోలీసుల విచారణలో పానగల్ కు చెందిన గురిజాలా చందు ఎత్తుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో చందుపై అదే రోజు నల్లగొండ టూ టౌన్ పీఎస్ లో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. దఫాలుగా కేసు విచారణ చేపట్టిన నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు.. తుది తీర్పును బుధవారం వెలువరించింది. సాక్ష్యాలు విన్న తర్వాత తుది తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి రోజారమణి.. నిందితుడు చందూను దోషిగా తేల్చింది.. అతనికి 32ఏళ్ల కారాగార శిక్ష విధించింది. 75వేల రూపాయల జరిమానా తోపాటు బాధితురాలికి రూ. 10 లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పునిచ్చింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ వాదనలు వినిపించారు. ఐవోలుగా ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి,డి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రస్తుత ఎస్.హెచ్.ఓ సైదులు, సి.ఐ రాఘవరావు వ్యవహరించారు. లైసెన్ ఆఫీసర్ మల్లికార్జున్, నరేంధర్,సి.డి.ఓ సుమన్, భరోసా లీగల్ ఆఫీసర్ కల్పన ఉన్నారు.

## రాజన్న దర్శనాలను నిలిపేసిన అధికారులు

**మొదటిపేజీ తరువాయి..**

చేసినట్లుగా భద్రతా సిబ్బంది వెల్లడించడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చాలా ప్రాంతాల నుంచి వచ్చామని భక్తులు వెల్లడించారు. ఉదయం స్వామివారికి అభిషేకం చేసుకునే భక్తులకు మాత్రం అనుమతినివ్వగా భక్తుల సంఖ్య పెరిగిపోతుండడంతో ఆలయంలో రేకుల షెడ్డు తొలగించే పనుల్లో భాగంగా బంద్ చేసినట్లుగా ఆలయ అధికారులు వెల్లడించారు.

# తెలంగాణ రవాణా చెక్‌పోస్టుల ఎత్తివేత



**మొదటిపేజీ తరువాయి..**

అలాగే చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని హుకుం జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలుసంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులను ఎత్తివేసిన ప్రభుత్వం వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానుంది. ఈ అడ్వాన్స్?డ్ కెమెరా సిస్టమ్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో ఉన్న ప్రధాన రవాణా శాఖ ఆఫీస్‌కు అనుసంధానమై ఉంటుంది. దీంతో రవాణా శాఖలో పారదర్శకత స్పష్టంగా కనిపించనున్నది. అయితే, ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న సిబ్బందికి కొత్త బాధ్యతలు అప్పగించనున్నారు. ఏ వెహికల్ అయినా కెమెరా కండ్లుగప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తే.. వాటిని జాతీయ రహదారులపై అడ్డుకొని చర్యలు తీసుకునేందుకు వీలుగా మొబైల్ స్క్వాడ్ లను కూడా రంగంలోకి దింపనున్నారు. ఈ వ్యవస్థపై ముందుగా గూడ్స్ ట్రాన్స్?పోర్ట్ చేసే వాహన యజమానుల అసోషియేషన్ కు ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పించ నున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్యాసింజర్ వెహికల్స్‌తో పాటు సరకు రవాణా వాహనాల పర్మిట్లు, మిగిలిన అనుమతులన్నీ ముందే ఆన్ లైన్ లో పొందేలా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతుల్లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘించి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

ఇప్పటి వరకు 15 చెక్ పోస్టుల అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర విధుల్లో ఉన్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర సిబ్బందిని ప్రస్తుతం రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించనున్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారులపై రవాణా సమస్యలు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేందుకు వీలుగా చెక్ పోస్టులను ఎత్తేయాలని గతంలోనే కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది.

## కాస్త నేలవైపుకు పసిడి

**మొదటిపేజీ తరువాయి..**

రూ.1,14,843గా ఉంది. ఇక వెండి ధర దాదాపు రూ.7వేలు తగ్గింది. నేడు కేజీ వెండి ధర రూ.1,58,000 పలుకుతోంది. వెండి ధర వారం రోజుల్లో దాదాపు రూ.28వేలు తగ్గింది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,022 డాలర్లకు పడిపోయింది. వెండి ధర 47.84 డాలర్లకు చేరింది. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## మాగంటి సునీత నామినేషన్ సక్రమమే

**మొదటిపేజీ తరువాయి..**

దివంగత నాయకుడు మాగంటి గోపీనాథ్ మొదటి భార్య తనయుడు ప్రద్యుమ్న బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. సునీత, మాగంటి గోపీనాథ్ అసలు భార్యాభర్తలే కాదని ఆరోపించారు. వీరిద్దరూ పెళ్లి చేసుకోలేదని, లివ్ ఇన్ రిలేషన్‌లో ఉన్నారంటూ బాంబ్ పేల్చారు. ఎన్నికల కమిషన్‌కు సునీత ఇచ్చిన అఫిడవిట్‌ను రద్దు చేయాలన్నారు. ఈ మేరకు ఈసీకి ప్రద్యుమ్న వినతి పత్రం అందజేశారు. బుధవారం నాడు ఇదే అంశంపై మీడియాతో మాట్లాడిన ప్రద్యుమ్న.. సునీత మాగంటి గోపీనాథ్ భార్య కాదన్నారు. తన తల్లి మాలినితో గోపీనాథ్‌కు విడాకులు కాలేదని ప్రద్యుమ్న చెప్పుకొచ్చారు. అంతేకాదు.. విడాకులు అవకుండానే గత ఎన్నికల సమయంలోనూ గోపీనాథ్ తన అఫిడవిట్‌లో భార్య స్థానంలో సునీత పేరును పేర్కొన్నట్లు ఆరోపించారు. ఈ అంశంపై ఈసీ చర్యలు తీసుకోవాలని ప్రద్యుమ్న కోరారు. కాగా, ఈ వ్యవహారంపై స్పందించిన ఎలక్షన్ కమిషన్.. మాగంటి గోపీనాథ్‌కు సునీత రెండో భార్య అవునా కాదా అనే విషయాన్ని తేల్చాల్సిన బాధ్యత తమది కాదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారం కోర్టులో తేల్చుకోవాల్సి ఉంటుందని ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్నారు. దీంతో మాగంటి సునీత నామినేషన్‌కు లైన్ క్లియర్ అయ్యింది. అంతేకాదు.. ఆమె వేసిన నామినేషన్లను ఈసీ ఆమోదించింది.















Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967

# చైతన్యం డ్రగ్స్‌పై యుద్ధం

### కెఎల్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో అవగాహన కార్యక్రమం

పాల్వంచ(రూరల్)అక్టోబర్ 22(ప్రజా జ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు 'చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం' కార్యక్రమం కింద బుధవారం పాల్వంచలోని కె.ఎల్.ఆర్





ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు డ్రగ్స్ నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,డ్రగ్స్ అలవాటు వల్ల కలిగే శారీరక–మానసిక నష్టాలు,డ్రగ్స్ కేసుల్లో చిక్కుకుంటే ఎదురయ్యే న్యాయపరమైన సమస్యలు, చదువులో రాణించే మార్గాలపై విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. సతీష్,పాల్వంచ రూరల్ ఎస్ఐ బి. సురేష్,కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

ఇల్లందు, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్





యార్డులో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ్ మా ప్రోగ్రాంలో ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. నియోజకవర్గంలో సొంత భవనాలు లేని అంగన్వాడి కేంద్రాలకు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్న ప్రసన్న, అక్షరాభ్యాసనను ఎమ్మెల్యే చేతుల మీదుగా నిర్వహించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల ప్రదర్శనను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ డాక్టర్ కె అరుణ కుమారి, యంఈఓ ఉమా శంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ యదళ్లపల్లి అనసూయ, మాజీ సర్పంచులు పాయం లలిత, పాయం స్వాతి, కల్తీ పద్మ, మెప్మా కోఆర్డినేటర్ నాగయ్య, డిడబ్ల్యుఓ స్వర్ణలత, ఏసీడీపీవోలు విజయ కుమారి, అర్చన, పోషణ అభియాన్ బిసి హిందూ, సూపర్వైజర్స్, ఏడబ్ల్యుటిఎస్, ఏడబ్ల్యుహెచ్ఎస్, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్

ఇల్లందు, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి: ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్ అని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. బుధవారం ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీమ్ జయంతిని పురస్కరించుకొని కొత్త బస్టాండ్ వద్ద గల కొమురం భీమ్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చరిత్ర మరువని యోధుడు కొమురం భీమ్ అని కొనియాడారు. ఆదివాసీలపై నైజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి కొమురం భీమ్ అని పేర్కొన్నారు. 'జల్– జంగిల్–జమీన్' అనే నినాదానికి ప్రతీకగా నిలిచిన యోధుడు కొమరం భీమ్ అన్నారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు కొమురం భీం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సాంబశివరావు కుటుంబానికి చేయూత

### కాంపెల్లి కనకేష్ పటేల్ నాయకత్వంలో పేద కుటుంబానికి 42,716 రూ. సహాయం

పాల్వంచ(రూరల్) అక్టోబర్ 22(ప్రజా జ్యోతి): పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన మల్లం సాంబశివరావు (ప్రైవేట్ ఎలక్ట్రీషియన్) అక్టోబర్ 20 సోమవారం ఉదయం కరెంటు పని చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మరణించాడు. ఆయన కుటుంబం అత్యంత నిరుపేద కావడంతో,ఈ విషయాన్ని గ్రామస్తులు పూసల విశ్వనాథం,గుండాల వెంకటనారాయణ తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కనకేష్ పటేల్,సంఘ సభ్యులైన చింతా నాగరాజు,ఆకుల ఆనంద్,మద్దుల వీరమోహన్



రావు,వీసంశెట్టి విశ్వేశ్వరరావు,ఎడవల్లి నవీన్,బాలినేని నాగేశ్వరరావు,మేడిశెట్టి సాంబశివరావు,బాదర్ల జోషి,ముళ్లపాటి శ్రీకాంత్ తదితరుల సహకారంతో 42,716 రూపాయల విరాళాలు సేకరించి బుధవారం పాండురంగాపురం గ్రామానికి చేరుకుని మల్లం సాంబశివరావు కుటుంబ సభ్యులకు ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ,"పాల్వంచ పట్టణ,మండల ప్రాంతాల్లోని పేద మున్నూరు కాపు కులస్తులకు ఏ ఆపద వచ్చినా మా సంఘం ముందుంటుంది. గతంలో జగన్నాధపురం శ్రావణపు పెద్దయ్య కుటుంబానికి 46,203 రూ.,సోములగూడెం పెద్దనీటి అనసూర్య కుటుంబానికి 69,000 రూ.,పాల్వంచ కోలా అంజన్ రావు కుటుంబానికి 72,816 రూ.,మొండికట్ట కుడకా వెంకన్న కుటుంబానికి 27,816 రూ. ఆర్థిక సహాయం అందించాం. ఈరోజు మల్లం సాంబశివరావు కుటుంబానికి 42,716 రూ. అందజేశాం" అని తెలిపారు. మున్నూరు కాపు కుల ధృవీకరణ పత్రాలు జాప్యం లేకుండా జారీ అవుతున్నాయని,కుల సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పూసల విశ్వనాథం,చింతా నాగరాజు,ఆకుల ఆనంద్,పూసల కొండలరావు,పూజాల ప్రసాద్,తోట లోహిత్ సాయి,గుండాల వెంకటనారాయణ,గల్లా శోభన్ బాబు,మల్లం వెంకన్న,సోమా వెంకటరెడ్డి,ఆడెపు దయాకర్,కూరెల్లి మురళీమోహన్,తాటి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్ట్ మూసివేత

### రవాణా శాఖ ఆదేశాలు

పాల్వంచ(రూరల్ )అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రభుత్వం తాజాగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ట్రాన్స్‌పోర్ట్ చెక్ పోస్టులను తక్షణమే మూసివేయాలని రవాణా శాఖ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం





జిల్లా పాల్వంచ చెక్ పోస్టు కార్యకలాపాలు కూడా నిలిపివేయబడ్డాయి. రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పాల్వంచ చెక్‌పోస్ట్ వద్ద ఉన్న సిబ్బందిని తక్షణమే ఇతర విభాగాలకు బదిలీ చేయాలని జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి (డి టీ ఓ) ఆదేశాలు జారీ చేశారు. చెక్‌పోస్ట్ వద్ద ఉన్న బోర్డులు,బారికేడ్లు, సైనేజ్‌లు తొలగించే పనులు బుధవారం ఉదయం నుంచే ప్రారంభమయ్యాయి. జీఎస్టీ అమలు తర్వాత చెక్‌పోస్టుల అవసరం తగ్గిన నేపథ్యంలో,రవాణా శాఖ ఈ చర్య తీసుకుంది. ఇకపై వాహనాల తనిఖీలు మొబైల్ స్క్వాడ్‌లు, డిజిటల్ వ్యవస్థల ద్వారా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, "చెక్ పోస్టుల మూసివేతతో వ్యాపారులు,డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఆలస్యం, ఇబ్బందులు తగ్గుతాయి. రవాణా వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా మార్చడమే లక్ష్యం" అని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో పాల్వంచ చెక్‌పోస్ట్, గుండాల,బూర్గంపాడు, దుమ్ముగూడెం ప్రాంతాల్లో ఉన్న చెక్‌పోస్టులను కూడా మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

ఈ చర్యతో రవాణా వ్యవస్థ మరింత సజీవం అవుతుందని,వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు ఉండవని అధికారులు తెలిపారు. అదే సమయంలో,చెక్‌పోస్టుల్లో ఉన్న రికార్డులు,పరికరాలు,ఫర్నీచర్‌ను జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయానికి తరలించే ప్రక్రియ కొనసాగుతోంది. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ప్రకటనలు చేయాలని అధికారులు సూచించారు. స్థానిక వ్యాపారులు ఈ నిర్ణయాన్ని స్వాగతించారు. "చెక్‌పోస్ట్ వద్ద తరచూ ఆలస్యం,వాహనాల నిలిపివేత వల్ల ఇబ్బందులు ఎదురయ్యేవి. ఇప్పుడు ఆ సమస్య తొలగుతుంది," అని పలువురు డ్రైవర్లు తెలిపారు.

## కొమరం భీమ్ జయంతి వేడుకలు

ఇల్లందు, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి: అడవితల్లి ముద్దుబిడ్డ కొమురం భీమ్ జయంతిని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల కొమురం భీమ్ విగ్రహానికి టిబిజికెఎస్



సెంట్రల్ నాయకుడు ఎస్. రంగనాథ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భూమి కోసం, నీళ్ళకోసం, అడవికోసం ఆదివాసి హక్కులకోసం నైజాంకు వ్యతిరేకంగా పోరాడిన గోండుల బెబ్బిలి అడవి తల్లి ముద్దుబిడ్డ కొమురం భీమ్ అన్నారు. కొమురం భీమ్ స్పూర్తితోనే తెలంగాణ ఉద్యమం నీళ్ళు, నిధులు, నియామకాలకోసంతెలంగాణ దాస్య శృంఖలాలు తెంచి విమోచన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాటం చేశారని, మళ్ళీ ఒకసారి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల కోసం తెలంగాణ ప్రజలను చైతన్యవంతం చేయడానికి పోరాటం చేయాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజా సమస్యలు అజెండాగా కొమురం భీమ్ స్పూర్తితో పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చీమల సత్యనారాయణ, మౌనిక, జబ్బార్, వసంతరావు, లలిత్ కుమార్ పాసి, రామ్ లాల్ పాసి, ఉపేందర్, భాగ్య, కడకంచి వీరస్వామి, సర్దార్, గౌస్ మియా, గడ్డి శ్రీను, రాచపల్లి శ్రీను, మహేష్, పరికపల్లి రవి, జార కృష్ణ, రాజశేఖర్, ఇమ్రాన్, దామెర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాస శిక్షణా సదస్సు

జూలూరుపాడు అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) జూలూరుపాడు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ జూలూరుపాడు పాఠశాలలో విద్యార్థులకు బంగారు తల్లి ఫౌండేషన్ వారి సహకారం తో, పాఠశాల హెచ్ఎం లక్ష్మీనరసయ్య ఆధ్వర్యం లో వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తగా రాష్ట్ర



స్థాయి అవార్డు గ్రహీత వై సురేందర్ ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు జీవితము లక్ష్యము ఆకర్షణ కోరికలు వంటి విషయాలపైన అవగాహన కల్పించడం జరిగింది. ఇప్పుడున్న ఏఐ జనరేషన్ కి తగ్గట్టుగా ఉండాలి అంటే ప్రతి విద్యార్థి స్కిల్స్ తో కూడినటువంటి విద్యాభ్యాసం చేయాలి అని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఆకలని సైతం మరిపించేలా వారి మాటలు విద్యార్థులు ఆకట్టుకున్నాయని విద్యార్థులు స్టేజి మీదకు వచ్చి మాట్లాడుతూ వారి జీవితంలో ఏం చేయాలనుకున్నారో చెప్పటం వారికి ఆనందాన్ని ఇచ్చింది అని తెలియజేశారు. అదేవిధంగా చదువుతోపాటు విలువలను బోధించడంలో అందించడంలో వారి పాఠశాల ఎప్పుడు ముందుంటుంది అని ప్రతి విద్యార్థి అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు బంగారు తల్లి ఫౌండేషన్ ద్వారా సర్టిఫికెట్ కూడా అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు చాలా చురుగ్గా పాల్గొన్నారు అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

## ఆదివాసీలకు కొమురం భీమ్ ఆదర్శప్రాయుడు

ఇల్లెందు, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి: ఆదివాసీల ఉద్యమ నాయకుడు కొమురం భీమ్ ఆదర్శప్రాయుడు అని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం కొమరం భీమ్ జయంతి సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద గల కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొమురం భీమ్ ఆదర్శంగా తీసుకుని ఆదివాసీలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కొమురం భీం ఆశయాలకు అనుగుణంగా ఆదివాసి బిడ్డలు అన్ని



రంగాల్లో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదళ్లపల్లి అనసూయ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లి రాజు, నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, సువర్ణపాక సత్యనారాయణ, మాజీ సర్పంచులు పాయం లలిత, పాయం స్వాతి, కల్తి పద్మ, మాజీ యంపిటిసీ పూనెం సురేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పూనెం మధు, ఈసం లక్ష్మణ్, ముక్తి కృష్ణ, తాటి రాంబాబు, కుంజా వసంతరావు, ఎట్టి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ కు నివాళులర్పించిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు

టేకులపల్లి,అక్టోబర్22,ప్రజాజ్యోతి: కొమరం భీమ్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం కొమరం భీమ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బోడ.బాలు నాయక్, మాజీ ఎంపీటీసీ అప్పారావు,బర్మావత్ శివకృష్ణ, లచ్చు నాయక్, చీమల రామకృష్ణ, కరుణాకర్, మాజీ సర్పంచి లక్ష్మీ నారాయణ,బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు ఆమెడ రేణుక,బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.



## తెగుళ్లు పై రైతులకు అవగాహన సదస్సు

### పంటలను పరిశీలించిన కేవీకే శాస్త్రవేత్తలు
### చీర పీడల నివారణ పై సూచనలు

జూలూరుపాడు అక్టోబర్ 22 ప్రజా జ్యోతి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని





గుండెపుడి రెవెన్యూ పరిధిలో రామచంద్రపురం గ్రామంలో కె.వి.కే శాస్త్రవేత్తలు కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం వారు పంటలకు సోకే తెగుళ్లు చీడపీడలపై రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ముందుగా రైతులు వేసిన పంటలను ప్రత్తి మిర్చి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు అనంతరం గ్రామంలో రైతులతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు పాలు సూచనలు చేశారు. అధిక వర్షాల కారణంగా మిర్చి పంటలకు ఎండు తెగులు తో పాటు బ్యాక్టీరియా ఉధృతంగా ఉందని గుర్తించారు అయితే ఎండు తెగులు నివారణకు ఒక ఎకరానికి 400 గ్రాములు చొప్పున కాపర్ హైడ్రాక్సైడ్ మరియు స్టెప్టోమైసిన్ సల్ఫేట్ 60 గ్రాములను పిచికారి చేయాలని సూచిస్తున్నారు తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. నీటిని తడి పొడి విధానంలో అందించినట్లయితే బ్యాక్టీరియా ఎండుచేవులను నివారించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ భరత్, కెవికె కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం శాస్త్రవేత్తలు హేమచందర్, శివ మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ వ్యవసాయ విస్తరణ అధికారి గౌస్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలు కావద్దు

ఇల్లెందు, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి:
విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలుగా తయారై వారు బంగారు జీవితాన్ని అంధకారం తీసుకోవద్దని ఇల్లెందు డిఎస్పి ఎన్. చంద్రభాను సూచించారు. బుధవారం స్థానిక




సాహితి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అనే నినాదంతో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి బానిసలై విద్యార్థులు తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు డ్రగ్స్ పై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సూర్య, పోలీస్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయ భవనం కోసం ఐటీడీఏ పీవోకు వినతి

టేకులపల్లి,అక్టోబర్22,ప్రజాజ్యోతి:
టేకులపల్లి మండల కేంద్రంలో నూతన గ్రంథాలయ భవనం కోసం భద్రాచలం



ఐటీడీఏ కార్యాలయంలో పీవో కు టేకులపల్లి గ్రంథపాలకుడు ఆర్ నాగన్న బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకులపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయం శిథిలావస్థలో ఉందని, పాఠకులు చదివే పరిస్థితిలేదని, భయం, భయంగా కూలే పరిస్థితి ఉందని ఆయన తెలిపారు. ఐటీడీఏ పీవో సానుకులంగా స్పందిచారని తెలిపారు. .

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

– సిఐ బత్తుల సత్యనారాయణ

టేకులపల్లి,అక్టోబర్22,ప్రజాజ్యోతి:
విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ బత్తుల సత్యనారాయణ అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ,ఇల్లందు డిఎస్పి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోగంజాయి, డ్రగ్స్,మాదక ద్రవ్యాల నిర్మూలనపై



విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు,గంజాయి శరీరానికి హాని చేయడంతోపాటు జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. ఈ క్షణం చేసే తప్పుతో జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు.గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ–అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా చేయడంతోపాటు మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బోడు ఎస్సైపి. శ్రీనివాస్ రెడ్డి,ఆళ్లపల్లి ఎస్సై సోమేశ్వర్ పోలీస్ సిబ్బంది. పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ కళాశాలలో పిఈటి ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానం

స్పెషల్ ఆఫీసర్ శారద

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 22,ప్రజా జ్యోతి:
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో అతిథి వ్యాయామ ఉపాధ్యాయురాలు (పిఈటి) ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు



కళాశాల స్పెషల్ ఆఫీసర్ శారద బుధవారం తెలిపారు. విద్యా సంవత్సరం 2025%–%26కి తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు తమ వ్యక్తిగత మరియు విద్యార్హత వివరాలతో కూడిన దరఖాస్తులను కళాశాలలో సమర్పించవలసిందిగా కోరారు. మెరిట్ ఆధారంగా నియామక ప్రక్రియ జరగనుందని స్పష్టం చేశారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అక్టోబర్ 24 (శుక్రవారం) సాయంత్రం 4:00 గంటల వరకుగా నిర్ణయించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగినీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు మొబైల్ నంబర్: 6300828355లో సంప్రదించవచ్చని తెలిపారు.

# ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు

మణుగూరు అక్టోబర్ 22 ప్రజా జ్యోతి:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కొమరం భీమ్ 125 జయంతి వేడుకలు మండల ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు సోడే రవికుమార్ దొర ఉపాధ్యక్షుడు పూనెం రమేష్ ఆధ్వర్యంలోజ్జూ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు సోడే రవికుమార్ దొర మాట్లాడుతూ.. కొమరం భీమ్ జీవితం, అతని తత్వం, ఆయన నినాదం, ఈ గిరిజనుల పోరాటానికి శాశ్వత చిహ్నంగా నిలిచింది. ఆయన మాటల్లో "జల్, జంగిల్, జమీన్" అనే మాటలు గిరిజనుల హక్కుల, స్వాభిమానాన్ని ప్రతిబింబిస్తాయి. 1901 లో అక్టోబర్ 22 రోజున ఆదిలాబాద్ జిల్లా(ప్రస్తుత కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా) లోని సంకెపల్లి గ్రామం లో గోండు తెగకు చెందిన వాడని తండ్రి కొమరం చిన్నూ, తల్లి సోంబాయి దంపతులకి కొమరం భీమ్ జన్మించాడు. అతని బాల్యం పేదరికం, సామాజిక అన్యాయంతో నిండింది. తన కుటుంబం, ఇతర గిరిజనులు నిరంతర అణిచివేతకు గురవుతుండగా, భీమ్ ఈ అసహ్యమైన పరిస్థితుల్ని ఎదుర్కొనసాగాడు. నిజాం పాలనలో అడవి అధికారులు, జమీందార్లు గిరిజనులపై తీవ్ర పీడన కొనసాగించారు. అధికారుల వలన తండ్రి మరణం భీమ్ మనసులో తిరుగుబాటు ఆవేశాన్ని రగిలించింది. అక్కడి నుంచే ఆయన ప్రజా పోరాటం ప్రారంభమైంది. కొమరం భీమ్ ఉద్యమం 1928%–%1940 మధ్య జోడేఘాట్ అడవుల్లో కేంద్రంగా ఏర్పడింది. భీమ్ తన సహచరులతో కలిసి, నిజాం ప్రభుత్వానికి సవాలు విసిరి, ఈ ప్రాంతం నుండి పోరాటం నడిపించాడు. రజాకార్ల దుర్మార్గాలు, నిజాం సైన్యం తమ కార్యకలాపాలను నిరోధించడానికి ప్రయత్నించాయి. కానీ భీమ్ తిరిగి, తన మనుగడతో గెరిల్లా పోరాటం చేసాడు. అతని పోరాటం భక్తి, చైతన్యం ఆధారంగా కొనసాగింది. ఎప్పటికప్పుడు ఈ పోరాటం



స్వతంత్రతకే పరిమితం కాకుండా, గిరిజనుల జీవనహక్కుల పరిరక్షణకు, భూమి, అడవి వంటి జీవనాధారాలకు సంబంధించినది. 1940లో, అక్టోబర్ 27న, నిజాం సైన్యం జోడేఘాట్ వద్ద భీమ్ స్థావరాన్ని ముట్టడించింది. తుపాకులు తక్కువగా ఉండి, కానీ అతని ధైర్యం మరియు శక్తి ప్రాచుర్యం పొందింది. చివరగా, నిజాం సైన్యం చేతిలో వీరమరణం పొందిన భీమ్, గిరిజన చరిత్రలో శాశ్వత స్థానాన్ని పొందాడు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షుడు పూనెం రమేష్ మాట్లాడుతూ. ఆయన పోరాటంలో మృతిచెందినా, "జల్, జంగిల్, జమీన్" అనే తత్వం ప్రతిఫలిస్తుంది. భీమ్ జీవితం, 21వ శతాబ్దంలో ప్రతి యువతకు మార్గదర్శకం కావాలి. మనం పర్యావరణ మార్పులతో, మౌలిక హక్కుల లేమితో బాధపడుతున్న ఈ కాలంలో, కొమరం భీమ్ నినాదం మరింత ప్రాసంగికంగా మారింది. ఆయన పోరాటం కేవలం గిరిజనుల హక్కుల కోసం మాత్రమే కాదు, మన అందరి భవిష్యత్తు కోసం. "జల్, జంగిల్, జమీన్" అనే నినాదం నేటి యువతకు మార్గదర్శకం కావాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు సోడే రవికుమార్ దొర, ఉపాధ్యక్షుడు పూనెం రమేష్, జోగ సురేందర్ దొర, గనిబోయిన ముత్తయ్య, ఇర్ప రవి కుమార్ దొర, కొమరం అనిల్, వజ్జ జ్యోతి బసు, కుంజ రామకృష్ణ, గనిబోయిన నాగేశ్వరరావు, బండారి శ్రీను, కారం నర్సింహారావు, వర్స విజయ్, సోడే గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## "ఆస్క్ యువర్ నీడ్స్" యాప్ ప్రారంభం

పాల్వంచ(రూరల్)అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):
తెలంగాణలో డిజిటల్ సేవల విస్తరణకు మరో అడుగుమీదుగా,ప్రజల అవసరాలను ఒకే మొబైల్ యాప్‌లో అందించేలా రూపొందించిన "అస్క్ యువర్ నీడ్స్ "అనే ఆవిష్కృతికి ఈ రోజు ప్రారంభోత్సవం జరిగింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా ఈ యాప్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు,యువత పెద్ద ఎత్తున పాల్గొని,డిజిటల్ భారత్‌కు అంగీకరిస్తూ మర్యాదలు చెల్లించారు. ప్రజలకు అవసరమైన అన్ని సేవలు %–% వైద్యం,విద్య,షాపింగ్,ప్రభుత్వ స్కీములు మొదలైనవి %–% ఒకే వేదికలో అందించే లక్ష్యంతో ఈ యాప్‌ను రూపొందించారు.డిజిటల్ యుగంలో ప్రజల అవసరాలు ఒక్క క్లిక్ దూరంలో అందుబాటులోకి రావడం అభినందనీయమని,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పేర్కొన్నారు. "ఈ యాప్ ప్రజల సమయాన్ని ఆదా చేస్తూ,స్థానిక సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలు అందిస్తుంది.యువత సాంకేతికతను వినియోగించి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలి. ఇలాంటి సృజనాత్మక ఆలోచనలు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచడమే కాకుండా,ప్రజల జీవితాన్ని మరింత సులభతరం చేస్తాయి"అని ఆయన పిలుపునిచ్చారు. యాప్ వ్యవస్థాపకులు ఉప్పుశెట్టి రాకేష్,పోటు నితిశ్ ఈ అవకాశాన్ని సృష్టించినందుకు ప్రశంసలు అధికారం.వారు ఎమ్మెల్యే సాంబశివరావును



శాలువాతో సత్కరించి,యాప్ యొక్క ప్రత్యేకతలు,భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి మురళి, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు,యువత పాల్గొన్నారు.యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్,యాప్ స్టోర్‌లలో త్వరలో అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు వ్యవస్థాపకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డిజిటల్ సాక్షరతను పెంచడానికి,స్థానిక యువతకు స్ఫూర్తినిచ్చే అవకాశంగా మారింది.ప్రభుత్వం ప్రోత్సాహాలతో కలిసి,ఇలాంటి స్టార్టప్‌లు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ఎమ్మెల్యే సూచించారు.మరిన్ని వివరాలకు యాప్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

హైదరాబాద్,అక్టోబర్22(ప్రజాజ్యోతి):
నైరుతి బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడింది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ గురువారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారుతుందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత పశ్చిమ–వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ రాబోయే 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ పేర్కొంది. గురువారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఈ మేరకు వాతావరణశాఖ ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం : డిఎస్పి

ప్రశాంత్ నగర్ లో పోలీసుల కార్డెన్ సెర్చ్

కొత్తగూడెం, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):
ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో చైతన్యం కార్యక్రమంలో



భాగంగా బుధవారం ఉదయం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రశాంతి నగర్ ప్రాంతంలో డీఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో, సబ్ డివిజనల్ పోలీస్ బలగాలతో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఈ తనిఖీలో 37 బైకులు, 2 ఆటోలు, 1 కారు, 750 మిల్లీలీటర్ల 20 కింగ్‌ఫిషర్ బీర్ బాటిళ్లు, 223 క్వార్టర్ మద్యం బాటిళ్లు (మొత్తం విలువ రూ. 46,190/-) స్వాధీనం చేసుకున్నారు.ఈ చర్యలో 4 గురిని అరెస్ట్ చేసి, 4 కేసులు నమోదు చేశారు. అదనంగా 30 ఈ–చలాన్లు బుక్ చేశారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గంజాయి రహిత సమాజాన్ని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ



భాగస్వామ్యం కావాలి అన్నారు. ఈ చైతన్యం కార్యక్రమం అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15 వరకు కొనసాగుతుందన్నారు. గంజాయి సంబంధించిన విషయంలో పై యువకులకు కౌన్సిలింగ్ కూడా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ ప్రతాప్, వన్ టౌన్ సిఐ కరుణాకర్, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రమణారెడ్డి, రమాదేవి, శివ, చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం

టేకులపల్లి,అక్టోబర్22,ప్రజాజ్యోతి:
కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని ఇల్లందు నియోజకవర్గ



శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. బుధవారం టేకులపల్లి మండలంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పర్యటించి సీసీ రోడ్డు శంకుస్థాపన, నూతన అంగన్వాడీ భవనం ప్రారంభోత్సవం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై హరతులతో ఆడపడుచులు ఘన స్వాగతం పలికారు.వారు ఎమ్మెల్యే ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం (పదమూడు లక్షల యాభై మూడు వేల రూపాయలు) 13,53,000 /-వ్యయంగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు,అలాగే 6,06,000/- (ఆరు లక్షల ఆరు వేల రూపాయల) వ్యయంగల కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.టేకులపల్లి మండలం మద్రాస్ తండా,బిల్లుడు తండా,




పానుగోతుతండా,కొప్పురాయి (ప) కొత్తూరు–దారపాడు సీసీ రోడ్డు,మొక్కంపాడు అంగన్వాడీ భవనం ప్రారంభించారు.సులానగర్ గ్రామంలో పూర్తి అయిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభంచి పేదల సొంతింటి కల నెరవేరిందంటూ ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. పర్యటనలో భాగంగా గ్రామాల్లోని ఇందిరమ్మ ఇండ్లను,ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసి,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు,లబ్దిదారులకు బిల్లుల చెల్లింపులుపై ఆరా,సాంకేతిక సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చురుకుగా పనిచేయాలంటూ ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.విధి నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తె కఠిన చర్యలు తప్పవు అని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో మల్లీశ్వరి, ఎమ్మార్వో వీరభద్రం,సీఐ బత్తుల సత్యనారాయణ,బోడు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి,పిఆర్.ఏఈ నవీన్, హౌసింగ్ ఏఈ గణేష్ ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , మండల అధ్యక్షులు దేవా నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా,మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.